ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
చిత్తూరు
మంగళవారం, 29 ఆగస్టు 2017 | 16





- మొక్కుబడిగా భాషా దినోత్సవాలు
- అమలుకు నోచుకోని ప్రపంచ తెలుగు మహాసభల తీర్మానాలు
- నాయకుల వాగ్దానాలూ గాలికే
- ముఖ్యమంత్రి హామీలదీ అదే దారి

తెలుగు తెలుగుతేతో?

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది తెలుగువారు వర్ధిల్లుతున్నా, అత్యధికులు మాట్లాడే భాషగా తెలుగుకు సంఖ్యాపరంగా గుర్తింపు వున్నా ఆచరణలో మాత్రం భాష అంతరించిపోయే దుర్దినం శరవేగంగా సమీపిస్తోంది.తిరుపతిలో జరుపుకున్న 4వ ప్రపంచ తెలుగు మహాసభల స్ఫూర్తి నాలుగన్నరేళ్ళలోనే మటుమాయమైపోయింది. తెలుగు భాషా సంస్కృతుల అభివృద్ధిని ప్రభుత్వాలు పట్టించుకోకపో వడం భాషాభిమానులకు తీవ్ర నిరాశానిస్పృహలను, తీరని వేదననూ మిగులుస్తోంది.

వివరాలు 2లో

నలుగురు జిల్లా ప్రముఖులకు తెలుగు భాషా సేవా పురస్కారాలు

నేడు విజయవాడలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రదానం



తిరుపతిలో జరిగిన సంబరాల్లో ఎమ్మెల్యే సుగుణ

వాడవాడలా టీడీపీ విజయోత్సవాలు

- నంద్యాల విజయంపై నాయకుల సంబరాలు
- మంత్రి అమర్ సహా హాజరైన పార్టీ ప్రముఖులు

లోపలి పేజీల్లో

ఆన్‌లైన్ మట్కా గుట్టు రట్టు

మదనపల్లెలో 49మంది అరెస్ట్

14

అర్ధగిరి ఆలయానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు

అధ్యక్షుడిగా జెట్టిపల్లె శ్రీనివాసులు

6

మూషిక వాహనంపై మహాగణపతి

- సిద్ధిబుద్ధి సమేతుడై పురవిహారం
- వరసిద్ధుడికి ముక్కంటి ఆలయం తరపున పట్టువస్త్రాల సమర్పణ

16






ఇల్లు కావాలా నాయనా..!

తిరుపతి ప్రజల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేయనుంది. పదివేలకు పైగా గృహాలను నిర్మించడమే లక్ష్యంగా నిర్దేశించుకున్న సర్కార్.. సంక్రాంతికి అందులో సగమైనా కానుకగా ఇచ్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేసింది. దామినేడు, అవిలాల ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న ఆరువేల గృహాలను డిసెంబర్ నాటికి పూర్తి చేయనుంది. తాజాగా అందరికీ ఇళ్లు పథకం కింద మరో ఆరువేల గృహాలను నిర్మించడానికి తిరుచానూరు సమీపంలోని కొత్తూరు వద్ద 20 ఎకరాలను కేటాయించింది. ఇక దరఖాస్తు చేయడమే ఆలస్యమంటోంది యంత్రాంగం.

- సంక్రాంతికి చంద్రన్న కానుక
- కొత్తూరులో మరో 20 ఎకరాల కేటాయింపు

15



ఏవీ తెలుగు వెలుగులు?

ప్రపంచ తెలుగు మహాసభల తీర్మానాలు, నేతల వాగ్దానాలు గాలికి ● ముఖ్యమంత్రి హామీలదీ అదే దారి

ఆంధ్రజ్యోతి, చిత్తూరు/ తిరుపతి (టీటీడీ): శ్రీకృష్ణదేవరాయలు మొదలుకుని సీపీ బ్రౌన్ వరకూ ఎందరో మహామహులను సైతం మెప్పించి వారితో విశిష్ట సేవలందుకున్న తెలుగు భాషామతల్లికి ఈ ఆధునిక యుగాన దుర్దశ ప్రాప్తిస్తోంది. పరభాషా వ్యామోహంలో పడి తెలుగు భాషను చాలాకాలంగా ప్రభుత్వాలే తెరమరుగు చేస్తున్నాయి.తెలుగు భాషా దినోత్సవాలను అధికారికంగా జరపడమే కానీ ఆ సందర్భంగా చేస్తున్న వాగ్దానాలు ఒకటి కూడా అమలు చేయడం లేదు. నేడు తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మన భాషా సంస్కృతుల దశనూ, దిశనూ సమీక్షించుకోవాల్సిన అవసరమెంతైనా వుంది.

తిరుపతి తెలుగు మహాసభల తీర్మానాలేమయ్యాయి?

తిరుపతిలో 2012 డిసెంబరు 27 నుంచీ మూడు రోజుల పాటు జరిగిన నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభలు జిల్లా చరిత్రలోనే ముఖ్య ఘట్టంగా నిలిచిపోయాయి. ప్రపంచ నలుమూలల నుంచీ తరలివచ్చిన తెలుగు భాషా ప్రేమికుల సాక్షిగా ఆ మహాసభలు పలు కీలక తీర్మానాలు చేశాయి. వాటిలో ముఖ్యమైనవి....

1. తెలుగు భాషా, సంస్కృతుల అభివృద్ధికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.
2. సంగీత, సాహిత్య, లలిత కళలు, నాటక అకాడమీలను పునరుద్ధరించాలి.
3. ఇతర రాష్ట్రాల భాషా, సంస్కృతుల అంశాలు, తెలుగు విశ్వ విద్యాలయం, అకాడమీలు, అధికార భాషా సంఘం తదితర విభాగాలన్నింటినీ ప్రత్యేక మంత్రిత్వ శాఖ పరిధిలోకి తేవాలి.
4. గ్రామస్థాయి నుంచీ అన్ని ప్రభుత్వ శాఖల్లో అధికార భాషగా తెలుగు అమలు కావాలి. దానికోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి.
5. జానపద కళలు, ఇతర కళారూపాలు, సాహిత్యం, చరిత్ర తదితర పరిశోధన, ప్రదర్శన, పరిరక్షణ లక్ష్యాలతో ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలి.
6. విదేశాలలో, ఇతర రాష్ట్రాలలోని తెలుగు వారి పిల్లలు తెలుగు నేర్చుకునేందుకు అవసరమైన పాఠ్య పుస్తకాలను ప్రభుత్వమే ఉచితంగా అందించాలి. అలాగే బోధనకు అవసరమైన ఉపాధ్యాయులను ప్రభుత్వమే సమకూర్చాలి.
7. రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల్లో ఒకటవ తరగతి నుంచీ ఇంటర్మీడియెట్ వరకూ సాంస్కృతిక విద్యను ప్రత్యేక అంశంగా ప్రవేశపెట్టాలి. ప్రతి విద్యార్థికీ ఇష్టమైన ఏదోఒక లలిత కళను అభ్యసించేలా చూడాలి. సంబంధిత మార్కులను విధిగా అన్ని సందర్భాలలోనూ పరిగణనలోకి తీసుకోవాలి.
8. ప్రతి ఐదేళ్ళకూ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహించాలి.

అయితే మహాసభలు జరిగి నాలుగున్నరేళ్ళు అవుతున్నా ఈ అంశాలలో ఒకటి మినహా మరేదీ అమలుకు నోచుకోలేదు. గత ప్రభుత్వం మహాసభల స్ఫూర్తితో 2013ను తెలుగు భాషా సంస్కృతుల వికాస నామ సంవత్సరంగా ప్రకటించింది. అయితే దాన్ని పురస్కరించుకుని తీసుకున్న చర్యలు మాత్రం శూన్యమనే చెప్పాలి. ఇక ప్రస్తుత ప్రభుత్వం తెలుగు భాషా, సంస్కృతులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటైతే చేసింది గానీ ఇతరత్రా చర్యలు మాత్రం తీసుకోలేదు.

జిల్లాలో కనిపించని తెలుగు

జిల్లాలో తెలుగు కనిపించడం క్రమేపీ తగ్గిపోతోంది. ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరై తెలుగులో బోర్డులు కనిపిస్తున్నా ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలకు మాత్రం ఎక్కడ చూసినా ఆంగ్లంలోనే బోర్డులుంటున్నాయి. ఇక ప్రభుత్వ పాలనలో కూడా తెలుగులో రాతకోతలు బాగా తగ్గిపోయాయి. ఫైళ్ళన్నీ ఆంగ్లంలోనే వుంటున్నాయి. ఎక్కడో ఒకచోట కాస్తంత ఆసక్తి, శ్రద్ధ కలిగిన అధికారులు మాత్రమే కొంతమేరకు తెలుగులో ఫైళ్ళు రాసి పంపుతున్నారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో సింహభాగం ఆంగ్ల మీడియంలోనే నడుస్తున్నాయి. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే తెలుగు మీడియం అందుబాటులో వుండేది. ఇపుడు ప్రభుత్వ నిర్ణయాలతో క్రమంగా ప్రభుత్వ పాఠశాలలు కూడా ఆంగ్ల మీడియంలోకి మారిపోతున్నాయి. దీంతో తెలుగు కనిపించకపోవడమే కాదు చివరికి వినిపించకుండాపోయే ప్రమాదం ఎదురవుతోంది. దీన్ని ఉపాధ్యాయ సంఘాలు కూడా వ్యతిరేకించకపోవడం గమనార్హం. చిత్తశుద్ధితో ప్రభుత్వం చర్యలు తీసుకోని పక్షంలో తెలుగు భాషా దినోత్సవాలు, ఆ సందర్భంగా జరిపే వేడుకలు, అందించే ప్రశంసా పత్రాలకు విలువ వుండదని చెప్పక తప్పదు.

ప్రభుత్వ చర్యలతో ఆంగ్లప్రదేశ్‌గా రాష్ట్రం

గతేడాది తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పలు వాగ్దానాలు చేశారు. అయితే ఒకటి కూడా అమలు కాలేదు. భాషా సంస్కృతుల అభివృద్ధి కోసం ప్రాధికార సంస్థను ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ఆయన దానికోసం మండలి బుద్ధ ప్రసాద్, పరకాల ప్రభాకర్ తదితర ఏడుగురు సభ్యులతో కమిటీ కూడా నియమించారు. ఈ కమిటీ రాష్ట్రంలోనూ, ఇరుగుపొరుగు రాష్ట్రాల్లోనూ పర్యటించి భాషా సంస్కృతుల పరిరక్షణకు అవసరమైన సిఫారసులు చేస్తూ ఈ ఏడాది మే నెలలో ప్రభుత్వానికి నివేదిక కూడా సమర్పించింది. దాన్ని ఆమోదించకుండా ముఖ్యమంత్రి పక్కన పడేశారు. మంత్రిత్వ శాఖ కూడా అలంకార ప్రాయంగా మారింది. ప్రభుత్వ చర్యలతో ఆంధ్రప్రదేశ్ కాస్తా ఆంగ్ల ప్రదేశ్‌గా మారుతోంది. ఇప్పటికైనా పరిపాలన ప్రజల భాషలో సాగేలా గట్టి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ, ప్రైవేటు బడుల్లో ప్రాథమిక విద్య తెలుగు మీడియంలో నడిచేలా చూడాలి. అప్పుడే తెలుగు భాష మరింత కాలం మనగలుగుతుంది.

-సాకం నాగరాజ,
జిల్లా రచయితల సమాఖ్య కన్వీనరు.

ఉగాది ప్రతిభా పురస్కారాలు, సంక్రాంతి సంబరాలు, మాతృభాషా దినోత్సవాలు, ఇతర పర్వదినాల సందర్భంగా రాష్ట్రప్రభుత్వం భాషాభిమానం వ్యక్తం చేస్తుందే తప్ప తెలుగు భాషాభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి కార్పొరేట్ విద్యాసంస్థలకు పరోక్షంగా సహకారం అందివ్వడమే కాకుండా, తెలుగును క్రమేణా తెరమరుగు చేయడం దుర్మార్గం. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన సంస్థలకు గుర్తింపునిస్తామన్న ప్రభుత్వం ఇంతవరకు ఒక సంస్థనూ ప్రకటించకపోవడం దురదృష్టకరం.

-జి. శ్రీదేవి,
తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షురాలు

పరభాషా వ్యామోహంలో పడి తెలుగు భాషను ప్రభుత్వ యంత్రాంగాలు తెరమరుగు చేస్తున్నాయి. ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సాహితీవేత్తలు,రచయితలు ప్రభుత్వం మొక్కుబడిగా నిర్వహించే భాషా ఉత్సవాలలో చేసే చిరు సంబరాలతో సంతృప్తి చెంది ఊరుకుంటుండడం శోచనీయం.తెలంగాణా ప్రభుత్వం తెలుగు భాషాభివృద్ధికి చేపడుతున్న చర్యలను ఆదర్శంగా తీసుకోవాలి.

- శ్రీమన్నారాయణ,
తెలుగు భాషోద్యమ సమితి గౌరవాధ్యక్షుడు

నంద్యాల తీర్పు జగన్‌కు చెంపపెట్టు

టీడీపీ విజయోత్సవాల్లో మంత్రి అమరనాథరెడ్డి

చిత్తూరు అర్బన్: నంద్యాల ఉపఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పు వైసీపీ అధినేత జగన్‌కు చెంప పెట్టని పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథరెడ్డి అన్నారు. సోమవారం చిత్తూరులో టీడీపీ విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అమరనాథరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ గీర్వాణి చంద్రప్రకాష్, ఎమ్మెల్యే డీఏ సత్యప్రభ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు పులివర్తి నాని తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి నంద్యాల ఓటర్లు టీడీపీకి అఖండవిజయం చేకూర్చారన్నారు. సీఎం చంద్రబాబుపై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను చూసి ప్రజలు భయపడ్డారన్నారు.జగన్ 13 రోజుల పాటు నంద్యాలలోనే తిష్ట వేసి ప్రజలను మభ్యపెట్టాలని చూశాడని దుయ్యబట్టారు. కాకినాడ నగర పాలకసంస్థ ఎన్నికల్లో కూడా నంద్యాల సీన్ రిపీట్ అవుతుందన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ విజయం సాధిస్తుందనడానికి నంద్యాల ఉపఎన్నికలో ప్రజలు ఇచ్చిన తీర్పే నాంది అన్నారు. 167 అసెంబ్లీ సీట్లను టీడీపీ కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. గీర్వాణి చంద్రప్రకాష్, పులివర్తి నాని, డీఏ సత్యప్రభ మాట్లాడుతూ నంద్యాల ప్రజలు అభివృద్ధిని ఆకాంక్షించి టీడీపీకి ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించారన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. వైసీపీ అధినేత జగన్, ఎమ్మెల్యే రోజా వ్యక్తిగత, చౌకబారు విమర్శలతో ప్రజలు విసిగిపోయారన్నారు. అధికారులను వైసీపీ ఎమ్మెల్యేలు బెదిరించడం మానుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వుంటుందని హెచ్చరించారు. మేయర్ కటారి హేమలత, డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యం, జిల్లా టీడీపీ సమన్వయ కార్యదర్శి సురేంద్రకుమార్, తెలుగు మహిళ అధ్యక్షురాలు ఇందిరమ్మ, ఏఎంసీ చైర్మన్ మాపాక్షి మోహన్, టీడీపీ నేతలు చంద్రప్రకాష్, బద్రీనారాయణ, హరికృష్ణ పాల్గొన్నారు.



స్వీట్లు పంచుకుంటున్న టీడీపీ నాయకులు

అభివృద్ధికే నంద్యాల ప్రజలు పట్టం కట్టారు :అమర్

పలమనేరు: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకే మద్దతిస్తూ నంద్యాల ప్రజలు టీడీపీ అభ్యర్థి బ్రహ్మానంద రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించారని మంత్రి అమరనాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పలమనేరులో మంత్రి మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించడం ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఉన్న సానుకూలతకు నిదర్శనమన్నారు.గతంలో నంద్యాల స్థానాన్ని వైసీపీ గెలుచుకున్నప్పటికీ ఈ ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి పట్టం కట్టారంటే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తప్ప ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నట్లు అధికార దుర్వినియోగంతో, డబ్బు పంపిణీతో ఈ గెలుపు సాధించలేదన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలు మరోసారి టీడీపీని అధికారంలోకి తీసుకొస్తారనడంలో సందేహం లేదన్నారు.పలమనేరు రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు జగదీష్ నాయుడు, సత్యప్రకాష్,కుట్టి, అమరనాథరెడ్డి, కుట్టి, కోటేశ్వర్లు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నలుగురికి తెలుగు భాషా సేవా పురస్కారాలు

నేడు ముఖ్యమంత్రిచే ప్రదానం






రాసాని - మస్తానమ్మ - దామోదర నాయుడు - పలమనేరు బాలాజీ

తిరుపతి (విశ్వవిద్యాలయాలు/ టీటీడీ)/ పలమనేరు: తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేసిన నలుగురు ప్రముఖులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. వ్యావహారిక భాషోద్యమ కారుడు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా మంగళవారం సాయంత్రం 6గంటలకు విజయవాడలోని తుమ్మలపల్లె కళాక్షేత్రంలో నిర్వహిం చే సభలో సీఎం చంద్రబాబు చేతుల మీదు గా వీరు పురస్కారాలను అందుకోనున్నారు. వీరిలో ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ విశ్రాంత తెలుగు అధ్యాపకుడు, ప్రముఖ రచయిత వీఆర్ రాసాని-శంకరంబాడి సుందరాచారి సాహిత్య పీఠం అధ్యక్షురాలు డాక్టర్ డి.మస్తానమ్మ-ఎస్వీయూ తెలుగు విభాగ విశ్రాంతాచార్యుడు, ప్రస్తుత టీటీడీ సనాతన ధార్మిక విజ్ఞాన విభాగం సమన్వయకర్త ఆచార్య గార్లపాటి దామోదరనాయుడు- వి.కోట ఎంపీడీవో, ప్రముఖ రచయిత పలమనేరు బాలాజి పురస్కారాలకు ఎంపికైన వారిలో వున్నారు.

పేరూరు బాలసుబ్రమణ్యానికి నేడు గిడుగు పురస్కారం



తిరుపతి పర్యాటకం:తిరుపతికి చెందిన రచయిత పేరూరు బాలసుబ్రమణ్యాన్ని రాయలసీమ రంగస్థలి సంస్థ గిడుగు భాషా పురస్కారం వరించింది.గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా మంగళవారం సాయంత్రం 6గంటలకు తిరుపతి లోని శ్రీనివాసం ఎదురుగా వున్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద గల సాయి ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ మిద్దె మీద జరిగే సభలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేయనున్నట్లు రాయలసీమ రంగస్థలి వ్యవస్థాపక అధ్యక్ష, కార్యదర్శులు కె.కృష్ణమూర్తి రెడ్డి, కె.జయచంద్ర , చైర్మన్ గుండాల గోపీనాథ రెడ్డి, నటుడు, దర్శకుడు, పాత్రికేయుడు కేఎన్ రాజా ఓ ప్రకటనలో తెలిపారు. పేరూరు బాలసుబ్రమణ్యం 30కథలతో పాటు చిన్నిచిన్న పదాలతో బాలీలను రూపొందించారు.తన మిత్రులు జిల్లేళ్ల బాలాజి, రాచపూడి రమేష్‌లతో కలిసి మైత్రీవనం కథల సంపుటిని విడుదల చేశారు.44మంది ప్రముఖుల కథలతో 2014లో చిత్తూరు కథ పేరిట కథాసంపుటిని ప్రచురించారు. తెలుగు భాషోద్యమ సమితి ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్నారు.

లాడ్జి గదిలో యువకుడి దారుణ హత్య

నిందితులకోసం గాలింపు

తిరుపతి(నేరవిభాగం): తిరుపతి పెద్దకాపు లేఔట్‌లోని ఓ లాడ్జిలో ఆదివారం రాత్రి ఓ గుర్తు తెలియన వ్యక్తి హత్యకు గురయ్యాడు. ఈ ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. సమాచారం అందగానే ఈస్ట్ డీఎస్పీ మునిరామయ్య, సీఐ రామకిషోర్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను పిలిపించి వేలిముద్రలు తదితరాలను సేకరించారు. రూమలులో అద్దం, మద్యం బాటిళ్లు పగిలిపోయి ఉన్నాయి. ఆహర పదార్థాలు చిందరవందరగా పడిఉన్నాయి. హత్యకు గురైన వ్యక్తి 25 -27 సంవత్సరాల వయసు ఉంటుంది. వాసన పసిగట్టిన స్నిపర్ డాగ్ స్థానిక రైల్వేస్టేషన్‌కు వెళ్లి అక్కడ ఆగిపోయింది. పోలీసులు లాడ్జిలోని సీసీ కెమెరా ఫుటేజీని పరిశీలించారు. ఈస్ట్ డీఎస్పీ మునిరామయ్య వెల్లడించిన వివరాల మేరకు శ్రీనివాసం ఎదురుగాఉన్న ఓ లాడ్జిలో ఆదివారం సాయంత్రం సుమారు 4.30 గంటల ప్రాంతంలో నలుగురు వ్యక్తులు తమ ఆధారాలు ఏవీ ఇవ్వకుండానే ఓ గదిని అద్దెకు తీసుకున్నారు. తరువాత వీరందరూ కలిసి రూంలోనే మద్యం సేవించారు. భోజనాలు కూడా తెప్పించుకుని తిన్నారు. ఆ తర్వాత వీరిమధ్య ఘర్షణ జరిగినట్లు అక్కడి పరిస్థితులనుబట్టి తెలుస్తోందని డీఎస్పీ వివరించారు. వీరిలోని ఒక వ్యక్తిని మిగతా గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులే హతమార్చి ఉంటారని ఆయన పేర్కొన్నారు. మృతుని తలపై బలమైన గాయం ఉందని, ఐతే ఆ గాయంవల్ల కాకుండా దాడి తరువాత మృతునికి ఊపిరాడకుండా చేయడం వల్లనే మరణం సంభవించి ఉంటుందని భావిస్తున్నట్లు డీఎస్పీ చెప్పారు. నిందితులు తమిళనాడుకు చెందిన వారిగా గుర్తించామన్నారు.



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

మృతునివద్ద తెలుగులో ఉన్న ఆధార్ కార్డ్ లభించిందని చెప్తూ అందులోని వివరాలను వెల్లడించేందుకు నిరాకరించారు. ఆ వివరాలు బయటపెడితే అసలు నిందితులు మరింత జాగ్రత్తపడి పారిపోయే ప్రమాదముందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని చెప్పారు.

కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని రుయా వైద్యశాలకు తరలించారు.

విజలాపురం గురుకుల పాఠశాలలో కలకలం

అల్పాహారంలో బల్లి : పలువురు విద్యార్థులకు అస్వస్థత

రామకుప్పం : విజలాపురంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో సోమవారం ఉదయం అల్పాహారంలో బల్లి పడింది. విద్యార్థులు అల్పాహారం తింటుండగా ఓ విద్యార్థి కంచంలో ఉన్న అల్పాహారంలో బల్లి ఉండడాన్ని గుర్తించాడు. అప్పటికే 20 మంది అల్పాహారాన్ని తీసుకున్నారు. వారిలో చాలా మంది కొద్ది సేపటికే వాంతులు చేసుకున్నారు. ప్రిన్సిపాల్ దామోదర సమాచారం మేరకు విజలాపురం, రామకుప్పం వైద్యాధికారులు హరినాథరెడ్డి, అల్తాఫ్ తమ సిబ్బందితో పాఠశాలకు చేరుకుని విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. దీంతో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి కుదుట పడింది. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు పునారావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది, (ఇన్‌సెట్‌లో) అల్పాహారంలో కనిపించిన బల్లి

తిరుపతిలో వ్యభిచార ముఠా పట్టివేత

ఓ లాడ్జి యజమానిసహా తొమ్మిది మంది అరెస్టు ● మరో ముగ్గురు యజమనుల పరారీ

తిరుపతి (నేరవిభాగం): తిరుపతి నగరంలోని నాలుగు లాడ్జీలను వాటి యజమానులు ముఠాగా ఏర్పడి వ్యభిచార కేంద్రాలు మార్చేశారు. వీరిపై నిఘా పెట్టిన ఈస్ట్ పోలీసులు సోమవారం ఓ లాడ్జి యజమానిసహా తొమ్మిది మంది నిందితులను అరెస్టు చేశారు. ఈస్ట్ డీఎస్పీ మునిరామయ్య కథనం మేరకు.. తిరుపతి ఆర్టీసీ బస్టాండు సమీపంలోని నాలుగు లాడ్జీల నిర్వాహకులు ఒక ముఠాగా ఏర్పడ్డారు. తమ లాడ్జీల్లో కొంతకాలంగా వ్యభిచారం నిర్వహిస్తున్నారు. ఆటో డ్రైవర్ల సహకారంతో.. రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండుకు వచ్చే భక్తులను టార్గెట్ చేశారు. అలాగే ఇతర ప్రాంతాలకు చెందిన మహిళలకు డబ్బు ఆశ చూపించి వారిని కూడా వ్యభిచార కూపంలోకి దించేవారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు నిఘా వేసి లాడ్జీలపై దాడులు చేశారు.ఓ లాడ్జి యజమాని శ్రీనివాసులుతోపాటు ఎనిమిది మంది పట్టుబడ్డారని డీఎస్పీ తెలిపారు. ఎనిమిది మందిలో వ్యభిచారానికి సహకరిస్తున్న లాడ్జి మేనేజర్లు, రూంబాయ్ ఉన్నారన్నారు. ముగ్గురు లాడ్జీల యజమానులు పరారయ్యారన్నారు. దాడుల్లో పట్టుబడ్డ మహిళలకు కౌన్సెలింగ్ ఇచ్చి, వారి స్వస్థలాలకు పంపామన్నారు. ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతిలో ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు తెరలేపితే సహించేది లేదన్నారు. త్వరలోనే మరికొన్ని లాడ్జీలపై దాడులు చేస్తామన్నారు. నిందితులపై శాశ్వతంగా ఉండే బ్రోకరేజ్ షీట్లను ఓపెన్ చేస్తామన్నారు. ఈ ముఠాను పట్టుకోవడానికి కృషిచేసిన ఈస్ట్ సీఐ రామకిషోర్‌ను డీఎస్పీ అభినందించారు.



నిందితుల వివరాలను తెలియజేస్తున్న పోలీసులు

పింఛను కోసం వచ్చి వృద్ధుడి మృతి

చిత్తూరు రూరల్: పింఛను మంజూరు చేయాలని కోరుతూ కలెక్టరేట్ వచ్చి గంగవరం మండలానికి చెందిన ఓ వృద్ధుడు మృతిచెందాడు. వివరాలివీ.. గంగవరం మండలం గండ్రాజుపల్లె పంచాయతీ ఉల్లికుంటకు చెందిన వెంకటప్ప(68) సోమవారం అల్లుడితో కలసి కలెక్టరేట్ వచ్చాడు. పింఛను మంజూరు కోసం 'మీకోసం'లో అధికారులకు అర్జీ సమర్పించాలని ఎదురుచూపులు చూశాడు. అయితే గ్రీవెన్స్‌సెల్ రద్దు విషయం ఆయనకు తెలియక పోవడంతో అర్జీలు తీసుకునే వారు లేక అక్కడే కూర్చుండి పోయాడు. మధ్యాహ్న సమయంలో భోజనం తెచ్చేందుకు వెళ్లిన ఆయన అల్లుడు బయటికి వెళ్లాడు.ఈ నేపథ్యంలో ఆకలితో వెంకటప్ప సొమ్మసిల్లి పక్కనే ఉన్న బండపై పడిపోవడంతో తలకు బలమైన గాయమైంది. కాసేపటికి అక్కడికి వచ్చిన వెంకటప్ప అల్లుడు మామ చనిపోయిన విషయం గుర్తించి భోరుమన్నాడు. సమాచారం అందుకున్న అధికారులు, పోలీసులు మృతదేహాన్ని ఉల్లికుంటకు తరలించారు.



వెంకటప్ప మృతదేహం

విద్యుదాఘాతంతో చిన్నారి మృతి

కలకడ: విద్యుదాఘాతంతో చిన్నారి మృతిచెందిన సంఘటన సోమవారం ఉదయం కలకడలో చోటుచేసుకుంది. గుర్రంకొండ రోడ్డు సందువీధిలో నివశిస్తున్న సాదిక్ కుమారుడు మహ్మద్‌సిద్దిక్(2) ఇంటివద్ద ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌వైర్లు పట్టుకుని షాక్‌కు గురై మృతిచెందాడు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు బోరున విలపించారు.

నకిలీ సర్టిఫికెట్ల కేసులో రెండేళ్ల జైలు

మదనపల్లె అర్బన్: నకిలీ సర్టిఫికెట్ల కేసులో ఓ వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్షను విధిస్తూ మదనపల్లె జూనియర్ సివిల్‌జడ్జి జియావుద్దీన్ సోమవారం తీర్పునిచ్చారు. ఏపీపీ రామకృష్ణ కథనం మేరకు..మదనపల్లె మండలం పొన్నూటిపాళ్యం పంచాయతీ ఎగువ కురవంకకు చెందిన కె.ఎస్.చక్రవర్తి గతంలో పట్టణంలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో పీఈటీగా పనిచేస్తుండేవాడు. బలిజ కులస్థుడైన ఇతడు 2010లో యానాది కులం పేరుతో నకిలీ సర్టిఫికెట్లు సంపాదించి తన ఇద్దరు కుమార్తెలకు ఉద్యోగాలు సంపాదించాడు. ఈక్రమంలో స్థానికుల ఫిర్యాదు మేరకు అప్పటి తహసీల్దార్ అమరేంద్రబాబు విచారణ చేయగా అసలు నిజం బయటపడింది. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు నిందితునిపై మూడు సెక్షన్ల కింద కేసునమోదు చేసి రిమాండుకు తరలించారు. కాగా పై పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడిపై నేరం రుజువుకావడంతో రెండేళ్ల జైలు, రూ.6వేలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ఈ క్రమంలో జరిమానా చెల్లించకుంటే అదనంగా మూడునెలలు జైలుశిక్ష అనుభవించాల్సి ఉంటుందని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

చివరి దశకు సీకేబాబు హత్యాయత్నం కేసు విచారణ

● నేడు కోర్టుకు హాజరు కానున్న డీఎస్పీలు

చిత్తూరు లీగల్: మాజీ ఎమ్మెల్యే సీకేబాబుపై జరిగిన హత్యాయత్నం కేసు చివరి దశకు చేరుకుంది. ఇప్పటి వరకు కోర్టు 44 మంది సాక్షులను విచారించగా, ఇక ఇద్దరు డీఎస్పీలను విచారించనుంది. 2007, డిసెంబర్ 31న మాజీ ఎమ్మెల్యే సీకేబాబు స్థానిక సాయిబాబా ఆలయానికి వెళ్ళేందుకు కారులో బయలుదేరారు. కణ్ణన్ కల్యాణ మండపం వద్ద ఉన్న కల్వర్టు దాటుతుండగా మందుపాతర పేలింది. ఈ ఘటనలో సీకేబాబు గన్‌మ్యాన్ సురేంద్ర మృతిచెందగా,మిగిలిన వారందరూ తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనపై వన్‌టౌన్ పోలీసులు కటారి మోహన్, చింటూ, కటారి ప్రవీణ్‌తో పాటు మరో 14 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో 68 మందిని సాక్షులుగా చూపిస్తూ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. గతనెల ఐదో తేదీ నుంచి 9వకోర్టు జడ్జి సాక్షుల విచారణకు షెడ్యూల్ ఖరారు చేశారు. సీకేబాబు, నారాయణ రెడ్డితో పాటు మరో ఇద్దరిని రెండోమారు కోర్టు విచారించింది. కాగా, సాక్షుల్లో కొందరిని గివెనప్ చేయగా, 44 మందిని జడ్జి విచారించారు. ఇక డీఎస్పీలు అల్లాబక్ష్,సుధాకర్‌రెడ్డిని మంగళవారం కోర్టు విచారించనుంది. నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి తరపు న్యాయవాదుల వాదనలు పూర్తి కాగానే తుది తీర్పు వెలువడనుంది.

ఇద్దరు వర్క్ ఇన్‌స్పెక్టర్ల సస్పెన్షన్

చిత్తూరు కలెక్టరేట్: విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన ఇద్దరు హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ప్రద్యుమ్న సోమవారం రాత్రి ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా గృహ నిర్మాణ పథకం కింద ఇళ్ల నిర్మాణాలు చేపట్టిన విషయం విదితమే. వీటిని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయకుండా,నిర్లక్ష్యం వహించిన వర్క్‌ఇన్‌స్పెక్టర్ల జాబితాను హౌసింగ్ పీడీ కలెక్టర్‌కు అందజేశారు. ఈ మేరకు బి.కొత్తకోట వర్క్‌ఇన్‌స్పెక్టర్ అనూష,గుడిపల్లె వర్క్‌ఇన్‌స్పెక్టర్ సి.కిషోర్‌కుమార్ సస్పెండ్ అయ్యారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank | నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007. కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

ICICI బ్యాంక్ లిమిటెడ్

బంగారం వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి తమచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై ఋణసదుపాయం ("సదుపాయం")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగిచెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. ఋణసదుపాయం క్రింద తమ బకాయిలను తిరిగి చెల్లింపుటలో ఋణ గ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో సెప్టెంబర్ 08, 2017న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము వేలము నిర్వహించుచున్నాము. ఒక వేళ ఈ వేలములో అత్యధిక మొత్తము పొందినచో సదరు మొత్తం సంబంధిత ఋణగ్రహీతకు వాపస్ చేయబడును మరియు వేలం తరువాత మొత్తము తక్కువైనచో తగిన చట్టబద్ధ ప్రొసీడింగ్స్ ద్వారా ఋణగ్రహీత నుండి మిగులు మొత్తము వసూలు చేయబడును. ముందస్తు సమాచారం లేకుండా వేలము నుండి దిగువ ఖాతాలలో దేనినైనా తొలగించు అధికారం ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది. తదుపరి ఎట్టి ముందస్తు నోటీసు ఇవ్వకనే వేలము తేదీని మార్చు హక్కును ఐసిఐసిఐ బ్యాంక్ కలిగియున్నది.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: చిత్తూరు	
116605005871	T K జయ కుమార్
116605005312	రాజా
116605005908	కె బాలానాగరత్నం పిళ్లై
116605005888	GR శంకర్
శాఖ పేరు: మదనపల్లె	
067305014815	సూర్య ప్రకాశ్ పల్లె పాటి
067305025222	రవీంద్ర N
067305011659	నిజాముద్దీన్ S
067305022615	A రామ చంద్ర
067305013876	బోగారి రాజబాబు
067305026598	S జయమ్మ
067305015615	శ్రీనివాసులు M
067305020925	షేక్ ఫరుఖానుల్లా
067305026643, 067305026654	S మొహమ్మద్ హాస్సేన్
067305024146, 067305024473	Y రవి
067305026548	షేక్ అరిఫ షేక్
067305026569	బుక్య రేఖా నాయక్
067305026582	మరక గారి వెంకట చలపతి
067305026697	అలివేలు మర్దిపల్లి A
067305026708	B మహేశ్వరి
067305026718	S షఫు అలీ
067305026725	లోకానాథ అరెడ్డి
శాఖ పేరు: పార్వతీపురం	
070105010837	సూర్య అజయ్ కుమార్
070105007153	పద్మ నిలబోను
070105010737	S ప్రసాద్ రావు
070105010859, 070105010903	పోతబట్టుల వెంకటరమణ
070105010845	జవ్వాడి శ్రీ రాములు
070105010806	అల్లు పోలినాయుడు
070105010812	చప్పిడి సుశీల దేవి
070105010844	గన్ను గోపాలరావు
శాఖ పేరు: పుత్తూర్-ఆంధ్రప్రదేశ్	
200405003118	G గోపి నాథ్
200405003061	వనీతి దశరథ
200405001863	కొణిదల వెంకటరత్నం
200405003179	V ప్రశాంత్
200405003784	K తులసి
శాఖ పేరు: శ్రీకాళహస్తి	
375805000080	తిరుపతి V
శాఖ పేరు: తిరుపతి	
630905024350	వల్లెపు రవీంద్ర
630905030826	SK అజాద్
630905026678	M R ప్రభాకర్
630905031673	M సాయిరామ్ సింగ్
630905031784	కుప్పస్వామి ఈశ్వరి
630905033094	N వినయ్ రిషి కుమార్
630905033060	K రెడ్డమ్మ
630905033092	L లక్ష్మి నారాయణ
శాఖ పేరు: తిరుపతి-బై పాస్ రోడ్	
253705000591, 253705000642	శ్రీధర్ C
253705001092, 253705001106	B రాజశేఖర్ రెడ్డి
253705001101	సురేంద్ర గుండ్లూరు
253705001095	నంబూర్ శివ కుమార్
253705000137	చామర్తి సరదమ్మ
253705000577	R క్షీర్రాజా
253705000453	K సురేష్
253705000654	M చంద్రశేఖర్ రెడ్డి

సెప్టెంబర్ 08, 2017న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం. మధ్య http://gold.samil.in ద్వారా వేలం ఆన్‌లైన్‌లో నిర్వహించబడును. తదుపరి సమాచారం, నియమ నిబంధనలు, వేలంలో పాల్గొనుటకు నమోదుపొందుట కొరకు ఆసక్తిగల కొనుగోలుదార్లు వెబ్‌సైట్‌ను లాగాన్ చేయవచ్చును లేదా వేలం పోర్టల్‌ను లేదా బ్యాంకును సంప్రదించవచ్చును. కాలపరిమితి కారణంగా వేలం అదే రోజున పూర్తికాకపోతే అవే నియమ నిబంధనలపై తరువాతి రోజులలో కొనసాగుతుంది అని గమనించగలరు. ఒకవేళ ఖాతాదారు మరణించిన పక్షములో వేలమునకు సంబంధించిన అన్ని నిబంధనలూ వారి చట్టబద్ధ వారసులకు వర్తించును.

తేది: 29.08.2017
ప్రదేశం : చిత్తూరు, విజయనగరం

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

ఉపాధ్యాయులు బాధ్యతల స్వీకరణ

దామలచెరువు: దామలచెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం పలువురు ఉపాధ్యాయులు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా హెచ్X ఎం శివశంకర్ మాట్లాడుతూ పాఠశాలకు మంచి పేరు తీసుకురావడలో అందరూ సమష్టిగా కృషిచేయాలన్నారు. అనంతరం ఈ.పాలగుట్టపల్లె పంచాయతీ వరదప్పనాయుడుపేట ప్రాథమిక పాఠశాలలో పని చేస్తూ బదిలీ అయిన టీచర్‌ను గణేష్‌ను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం యువరాజు, ఎస్‌ఎంసీ చైర్మన్ మోహన్‌బాబు పాల్గొన్నారు.


టీచర్ గణేష్‌కు సన్మానం

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి: పీడీ

గంగాధరనెల్లూరు: ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ పీడీ ధనంజయుడు ఆదేశించారు. సోమవారం మండలంలోని కోటాగరం, ఎట్టేరిలో జరుగుతున్న ఇళ్ల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ జిల్లాలో ఇంకా ఇంటి పనులను ప్రారంభించని లబ్ధిదారులు ఈ నెలాఖరులోపు మొదలు పెట్టాలనీ, లేదంటే రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో హౌసింగ్‌శాఖ డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

పాకాల హైస్కూల్‌కు రూ.లక్ష విరాళం

పాకాల: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల శతాబ్ది ఉత్సవాల నిర్వహణకు పంటపల్లెకు చెందిన పాఠశాల పూర్వ విద్యార్థి నారాయణరెడ్డి రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. సోమవారం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన కుటుంబసభ్యులు ఎన్.పట్టాభిరెడ్డి, ఎన్.రాజరత్నంరెడ్డి, ఎన్.పూర్ణచంద్రరెడ్డి, ఎన్.వంశీకృష్ణరెడ్డి, ఎన్ఆర్.మోహన్, ఎన్.జ్యోతీశ్వరరెడ్డి, ఎన్.ప్రసాద్‌రెడ్డి, ఎన్.హరి ప్రసాద్‌రెడ్డి విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో హెచ్X ఎం కె.చంద్రశేఖర్ నాయుడు, శతాబ్ది ఉత్సవ కమిటీ అధ్యక్షుడు డి.మునస్వామి, కార్యదర్శి పి.రాజేంద్రనాయుడు, ట్రెజరర్ దరియాచంద్ తదితరులు పాల్గొన్నారు.


నారాయణరెడ్డికి సన్మానం

అధికారులూ నిర్లక్ష్యం తగదు!
మండల మీట్‌కు గైర్హాజరీపై సభ్యుల మండిపాటు

పాలసముద్రం: ప్రజా సమస్యలకు వేదికైన సర్వసభ్య సమావేశాలకు గైర్హాజరవడం, ఆలస్యంగా రావడం అధికారులకు తగదని పలువురు సభ్యులు మండిపడ్డారు. సోమవారం స్థానిక మండల పరిషత్X కార్యాలయంలో ఎంపీపీ మీన అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జడ్పీటీసీ చిట్టిబాబు మాట్లాడుతూ సమావేశానికి విద్యాశాఖ, పట్టుపరిశ్రమ, అటవీశాఖ అధికారులు గైర్హాజరవడం సబబుకాదన్నారు. ఏవో సునీల్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతు రథం పథకం కింద మండలంలో ఏడుగురికి కొత్త ట్రాక్టర్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ఉపాధి ఏపీవో కళ్యాణి మాట్లాడుతూ మండలానికి పది చెక్‌డ్యాంలు మంజూరు కాగా, రెండు పూర్తయినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీవో రుక్మిణమ్మ, తహసీల్దార్ సువర్ణమ్మ, పీఆర్ ఏఈ మునిరాజు, మండల కో-ఆప్షన్ మెంబర్ సాంబశివన్, ఎంపీటీసీలు బాబు నాయుడు, షణ్ముగం, రోస్లిన్ తదితరులు పాల్గొన్నారు.

2019లో కాంగ్రెస్‌దే అధికారం: చింతా


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ చింతామోహన్

పూతలపట్టు: 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మాజీ ఎంపీ చింతామోహన్ జోస్యం పలికారు. సోమవారం కాంగ్రెస్ ఎస్సీసెల్ కన్వీనర్ ప్రభాకర్ అధ్యక్షతన మండలకేంద్రంలో పార్టీ నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చింతా మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి చేయడం లేదని ఆరోపించారు. విజయా డెయిరీ, చక్కెర ఫ్యాక్టరీలను మూసి ప్రభుత్వం జిల్లా రైతుల కడుపుకొడుతోందని విమర్శించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక మాతాశిశు, గర్భవతుల మరణాలు అధికమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాలలో తమ అభ్యర్థి గెలుపు కోసం టీడీపీ ఓటుకు రూ.రెండు వేలు పంపిణీ చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రసాద్, విక్టోరియా, రవి, మునిరత్నం, శివరాం, మహేష్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళాకారుల ప్రదర్శనలు




కాణిపాకంలో కళాకారుల నాట్య ప్రదర్శన - సత్యహరిశ్చంద్ర నాటకంలో ఓ సన్నివేశం

ఐరాల(కాణిపాకం): వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలలో మంగళవారం నిర్వహించే శేష వాహనసేవకు ప్రత్యేకత ఉంది. ఇందులో భాగంగా ఉదయం కలశ ఊరేగింపు, కలశాభిషేకం నిర్వహిస్తారు. అనంతరం ఆలయ అలంకార మండపంలో వినాయకస్వామి ఉత్సవమూర్తికి అభిషేకం నిర్వహించి, పుష్పార్చన జరుపుతారు. ఉదయం వరసిద్ధుడి చిన్న శేష వాహసేవ, రాత్రి పెద్ద శేష వాహనసేవ నిర్వహిస్తారు. వాహనసేవకు తిరుమల, తిరుపతికి చెందిన వందలాది కోలాటం కళాకారులు తరలి రావడం ప్రత్యేకత. విభిన్న దేవతామూర్తుల వేషధారణలో కళాకారులు అలరిస్తారు.

నేటి సాంస్కృతిక కార్యక్రమాలివీ..

మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గిరింపేటకు చెందిన మునస్వామి ధార్మికోపన్యాసం, 12 నుంచి 2 గంటల వరకు పెద్దతయ్యూరుకు చెందిన భాగవతారిణి గీత హరికథ, 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు చిత్తూరుకు చెందిన ఆకాశ్‌కృష్ణ, తిరుపతికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డి భక్తిగీతాలాపన, 4 నుంచి 6 గంటల వరకు విజయవాడకు చెందిన రామచంద్రమూర్తి భరతనాట్యం, 6 నుంచి రాత్రి 8 గంటల వరకు గిరింపేటకు చెందిన శ్రీలక్ష్మి కూచిపూడి నృత్య ప్రదర్శన, 8 నుంచి రాత్రి 11 గంటల వరకు రేణిగుంటకు చెందిన శ్రీవినాయక నాట్య కళామండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాంజనేయ యుద్ధం, 11 నుంచి 2 గంటల వరకు వెంకటగిరికి చెందిన శ్రీసిద్ధి వినాయక కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామాంజనేయ యుద్ధం పౌరాణిక నాటక ప్రదర్శన జరగనుంది.

వరసిద్ధుడి ఇరుముడుల సమర్పణ

వరసిద్ధుడి మాలధారణ చేసిన భక్తులు సోమవారం స్వామికి ఇరుముడులను సమర్పించారు. ఇందుకు ఆలయం వద్ద అధికారులు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసిన విషయం విదితమే. ఇరుముడులు సమర్పించడానికి వచ్చిన భక్తులకు ఆలయాధికారులు స్వామి దర్శనం కల్పించారు. నిత్యం తరలి వచ్చే వందలాది భక్తులకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారు.

వరసిద్ధుడి సేవలో విశ్రాంత జడ్జి..

హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి రోహిణి సోమవారం వరసిద్ధుడి దర్శనార్థం కుటుంబ సమేతంగా కాణిపాకం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమెను ఆలయ ఈవో పూర్ణచంద్రరావు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం వారిని ఆలయ మూషిక మండపంలో న్యాయమూర్తిని వేదపండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, జ్ఞాపికను అందించారు.

నంద్యాల విజయంపై టీడీపీ సంబరాలు


జీడీనెల్లూరులో టీడీపీ నేతల సంబరాలు

ఐరాల: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయంపై సోమవారం మండలకేంద్రంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లత, వైస్ ఎంపీపీ ధనంజయ నాయుడు, సర్పంచ్ మధుసూదన్‌రావు, నాయకులు కిరణ్‌రాయల్, మాధవ నాయుడు, రామచంద్ర నాయుడు, శంకర్ నాయుడు, రుష్యేంద్ర నాయుడు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరులో: టీడీపీ అభ్యర్థి గెలుపుపై మండలకేంద్రంలో జరిగిన సంబరాల్లో నాయకులు యర్రగుంట్ల కృష్ణమ నాయుడు, వెంకటేష్, దేవసుందరం, శ్రీధర్ యాదవ్, ధనంజయ నాయుడు, స్వామిదాస్, ఆంజినేయులుశెట్టి, కోదండరెడ్డి, సంపత్, జగన్నాథరెడ్డి, జాన్ పాల్గొన్నారు.

యాదమరిలో: చంద్రబాబు అభివృద్ధికి నంద్యాల ఓటర్లు పట్టం కట్టారని టీడీపీ నాయకులు కొనియాడారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వినాయకం గౌండర్, ప్రధాన కార్యదర్శి పూర్ణ, నాయకులు అమరనాథ నాయడు, హేమాద్రి, రాజేంద్ర నాయుడు పాల్గొన్నారు.

పూతలపట్టులో: నంద్యాల విజయంపై టీడీపీ మండల కన్వీనర్ దొరబాబు చౌదరి ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో నాయకులు మురళీమోహన్ నాయుడు, చంద్రమౌళి, మురళి, గణపతినాయుడు, యువరాజులు పాల్గొన్నారు.

గుడిపాలలో: వైసీపీ ప్రలోభాలకు నంద్యాల ఓటర్లు లొంగకుండా టీడీపీకి పట్టం కట్టారని నాయకులు కమలేష్‌బాబు, చంద్రమోహన్, చంద్రశేఖర్ నాయుడు, సాంబశివ నాయుడు, రామమూర్తినాయుడు పేర్కొన్నారు.

పాకాలలో: నంద్యాల విజయంపై పాకాలలో టీడీపీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో ప్రజలు బ్రహ్మానందరెడ్డిని గెలిపించారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చాముండేశ్వరి, జడ్పీటీసీ సురేష్ చౌదరి, నాయకులు వెంకటేష్‌బాబు, నాగరాజ నాయుడు, నంగా నరేష్‌రెడ్డి, .లింగయ్య నాయుడు, ఈశ్వర చౌదరి, ఆనందచౌదరి, మోహన్‌నాయుడు, కోటి, బాలశంకర్, గౌతమి, చిన్నబ్బనాయుడు, ఎం.కిశోర్‌నాయుడు, కనకరాజ్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పెనుమూరులో: మండలకేంద్రంలో జరిగి ర్యాలీలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి హరికృష్ణ, ఎంపీపీ హరిబాబునాయుడు, జడ్పీటీసీ రుద్రయ్యానాయుడు, నాయకులు కృష్ణమూర్తి, కృష్ణారెడ్డి, తలారిరెడ్డప్ప, హేమాద్రినాయుడు, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దామలచెరువులో: మ్యాంగోనగర్ కూడలి వద్ద జరిగిన సంబరాల్లో టీడీపీఈ నాయకులు చిన్నబ్బనాయుడు, కోటి, అబ్దుల్‌గని, నారాబాబు, యాసానుల్లా, లక్ష్మీపతి, కోదండనాయుడు, సలీం, ఆటో మస్తాన్, నటరాజ, నరేష్ పాల్గొన్నారు.

పాలసముద్రంలో: నంద్యాలలో టీడీపీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం పట్ల జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఇందిరమ్మ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు చేస్తున్న అభివృద్ధి పనులు చూసే నంద్యాల ప్రజలు టీడీపీ అభ్యర్థిని గెలిపించారన్నారు. జగన్, రోజా ముఖ్యమంత్రిని విమర్శించినందుకు ఓటర్లు తగిన బుద్ధిచెప్పారని పేర్కొన్నారు.

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	అర్జునX రెడ్డి
దేవి	వివేగం(త)
గురునాథ	వివేకం
ఎంఎస్ఆర్	జయ జానకి నాయక
విజయలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
చాణక్య	ఆనందోబ్రహ్మ
వెంకటేశ్వర	వేలై ఇల్లాద పట్టదారి-2(త)
ఆనంద్	ఫిదా

నాగలాపురం ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

యాదమరి: తహసీల్దార్ రేణుకపై కేసు నమోదు చేసిన నాగలాపురం ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన ధర్నాలో పలువురు మాట్లాడుతూ.. తహసీల్దార్‌పై కేసు ఉపసంహరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రెడ్డెప్ప, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టులో: తహసీల్దార్ రేణుకపై కేసు నమోదు చేసిన ఎస్ఐ మునస్వామిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సుధాకరయ్య తెలిపారు. రెవిన్యూ తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో డీటీలు కృష్ణకుమారి, లక్ష్మీపతి, ఆర్ఐలు మహేశ్వరి, రూపాదేవి, ఏఎస్‌వో నాగరాజు, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.


పూతలపట్టులో సుధాకరయ్య తదితరుల ధర్నా

గంగాధరనెల్లూరులో: నాగలాపురం తహసీల్దార్ రేణుకపై అక్రమ కేసు నమోదు చేసిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులు, సిబ్బంది నిరసన తెలిపారు. కార్యక్రమంలో రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ చిత్తూరు డివిజన్ అధ్యక్షుడు చంద్రబాబు, డీటీ కోమల, ఏఎస్‌వోలు నాగశాంతి, ఆర్ఐలు బాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పాలసముద్రంలో: నాగలాపురం ఎస్ఐపై చర్యలు తీసుకోవాలంటూ తహసీల్దార్ సువర్ణమ్మ డిమాండ్ చేశారు. రెవిన్యూ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఆర్ఐలు ప్రభు, దేవి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చోరీ కేసులో ఐదుగురికి జైలు

చిత్తూరు లీగల్: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చోరీకి పాల్పడిన ఐదుగురికి మూడవ కోర్టు జడ్జి ఎస్.శైలజ 6 నెలల జైలుశిక్ష విధిస్తూ సోమవారం తీర్పుచెప్పారు. ఎస్ఐ నెట్టికంటయ్య వివరాల మేరకు.. 2010, మే 20న బంగారుపాళ్యం ఉన్నత పాఠశాలలో రూ.1.50 లక్షల విలువైన కంప్యూటర్లు చోరీకి గురయ్యాయి. అదే రోజు వైఎస్ఆర్ కడప జిల్లా రాజంపేట పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా రాజంపేటకు చెందిన సుబ్బరాయుడు, సురేంద్ర, శ్రీనివాసాచారి, హరికృష్ణ, సీహెచ్ మనోహర్‌ను అదుపులోకి తీసుకున్నారు. బంగారుపాళ్యంలో కంప్యూటర్లు చోరీ చేసినట్లు గుర్తించి పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు సోమవారం కోర్టు ఒక్కొక్కరికి ఆరునెలల జైలుశిక్ష విధించింది.

పైసలిస్తేనే రుణాల మంజూరు

12 శాతం కమీషన్ డిమాండ్ ● మెప్మా సిబ్బంది తీరుపై విమర్శలు

చిత్తూరు రూరల్: పేద కుటుంబాలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం సబ్సిడీ రుణాలను అందజేస్తోంది. ఇందుకు అనుగుణంగా పలు కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేస్తోంది. ఇందుకు రూ.2 లక్షల వరకు రుణాలిస్తోంది. అయితే పైసలిస్తే తమకేమి లాభమంటూ నగరపాలక సంస్థ పరిధిలోని మెప్మా సిబ్బంది లెక్కలు వేస్తున్నారు. దీంతో యూనిట్ విలువ మేరకు పర్సంటేజీని నిర్ణయించి వసూళ్లకు దిగడంపై విమర్శలు వస్తున్నాయి.

2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్లకు ప్రభుత్వం 1500 యూనిట్లను కేటాయించింది. ఇందుకు అనుగుణంగా గత ఏడాది దరఖాస్తులతో కలసి మొత్తం 2400 మంది ముందుకొచ్చారు. లబ్ధిదారులకు ఈనెల 23, 24న స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే కమిషనర్ బాలసుబ్రహ్మణ్యం ప్రకటించారు.

యూనిట్ మంజూరుకో రేటు..

రుణాల మంజూరును పర్యవేక్షిస్తున్న మెప్మా విభాగంలోని పలువురు సిబ్బంది యూనిట్‌కు ఓ రేటు నిర్ణయించారు. ఈ మేరకు రూ.లక్ష యూనిట్‌కు 12 శాతం, రూ.రెండు లక్షలకు 24 శాతం కమీషనX ను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధులు రుణాలిప్పిస్తామంటూ ముందస్తు అడ్వాన్సులు తీసుకున్నారన్న ప్రచారం జరుగుతోంది. లబ్ధిదారుల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, బ్యాంకర్లతో కలసి లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో పాల్గొనడమే మెప్మా యంత్రాంగం పని. అయితే ఇప్పటి వరకు సంబంధిత అధికారులు బ్యాంకర్లను ఒప్పించి ఒక్కరికీ రుణం మంజూరు చేయించిన దాఖలాలు లేవు. అవకాశం వచ్చిందన్న ఆశతో ఆర్థికంగా ఎదగాలన్న పేదల నుంచి మెప్మా సిబ్బంది ముక్కుపిండి వసూళ్లు చేస్తున్నారు. దీనిపై ఇటీవల ఓ మహిళ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. చీరల వ్యాపారం చేసుకోవాలని రూ.లక్ష రుణం కోసం ఆమె దరఖాస్తు చేసుకుంది. సిండికేట్ బ్యాంకు రుణ మంజూరుకు హామీ ఇచ్చింది. దరఖాస్తు కాపీని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలంటూ ఈనెల 17న ఆమె మెప్మా కార్యాలయానికి వెళ్ళింది. ఇక్కడ పనిచేసే ఓ ఉద్యోగి 12 శాతం లంచం ఇస్తేనే నమోదు చేస్తామని స్పష్టం చేశారు. దీంతో ఆమె డిప్యూటీ మేయర్ సుబ్రహ్మణ్యంను కలసి ఫిర్యాదు చేసింది. కమిషనర్‌తో మాట్లాడి న్యాయం చేస్తామని ఆయన హామీ ఇవ్వడంతో వెనుదిరిగింది. ఇకనైనా ముడుపుల మత్తులో మునిగిన మెప్మా సిబ్బందిపై నగరపాలక ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



నంద్యాల ఓటర్లు జగన్‌ను ఓట్లతో కాల్చారు

చిత్తూరు అర్బన్: సీఎం చంద్రబాబుపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన జగన్‌ను నంద్యాల ప్రజలు ఓట్లతో కాల్చిచంపారని రాష్ట్ర మహిళా సహకారశాఖ డైరెక్టర్ వైవీ రాజేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో అధికశాతం మహిళలు ఓటుహక్కు వినియోగించుకుని టీడీపీకి పట్టం కట్టారని కొనియాడారు. వైసీపీ అధినేత జగన్, ఎమ్మెల్యే రోజా చేసిన విమర్శలను దృష్టిలో ఉంచుకున్న నంద్యాల ఓటర్లు టీడీపీకి ఓట్లు వేసి వైసీపీ నేతలపై కసి తీర్చుకున్నారని తెలిపారు. ఇకనైనా వైసీపీ నేతలు తమ తీరు మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

నంద్యాల విజయం జగన్‌కు చెంపపెట్టు


సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేత శశికర్‌బాబు

చిత్తూరు కల్చరల్: నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ విజయం జగన్‌కు ఓ చెంపపెట్టని చిత్తూరు రూరల్ మండల టీడీపీ అధ్యక్షుడు శశికర్‌బాబు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి విజయం కోసం జగన్ 14 రోజుల పాటు ప్రచారం నిర్వహించారన్నారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆయనకు అక్కడి ప్రజలు బాగా బుద్ధిచెప్పారని ఎద్దేవా చేశారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా టీడీపీ విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. సమావేశంలో సర్పంచులు మోహన్‌రాజ్, నీలకంఠంనాయుడు, జనార్దన్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కుమార్, నాయకులు సుబ్రహ్మణ్యం, లోకనాథం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సినేషనX పై విస్తృత ప్రచారం చేయండి: విజయగౌరి



చిత్తూరు టౌన్: ఎంఆర్ వ్యాక్సినేషనX పై గ్రామీణ ప్రాంతాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని డీఎంఅండ్‌హెచ్‌వో విజయగౌరి కోరారు. సోమవారం జిల్లా వైద్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె పీహెచ్‌సీల సీహెచ్‌వోలు, ఎంపీహెచ్‌ఈవోలు, సూపర్‌వైజర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా విజయగౌరి మాట్లాడుతూ.. ఈనెల 1వ తేదీ నుంచి జిల్లావ్యాప్తంగా అర్హులైన పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ అందిస్తున్నట్లు గుర్తుచేశారు. లక్ష్యాల సాధనలో పలు మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాలు వెనుకబడ్డాయన్నారు. మురికివాడలు, శివారుప్రాంతాల ప్రజలకు వ్యాక్సిన్ గురించి తెలియడం లేదన్నారు. ఆయా ప్రాంతాలలో సిబ్బంది పర్యటించి చైతన్యం తీసుకురావాలన్నారు. మాతాశిశు మరణాలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలన్నారు. హైరిస్క్ గర్భవతులకు పెద్దాస్పత్రులలో ప్రసవం చేయించాలని సూచించారు. గ్రామీణప్రాంత మహిళలు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్ళకుండా పీహెచ్‌సీల్లో ప్రసవించేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు ఆపరేషన్ల తదితర వివరాలను అప్‌లోడ్ చేయాలన్నారు. సమావేశంలో ఎస్వో రమేష్‌రెడ్డి, డెమోలు ప్రమీల, శాంతమ్మ, సీహెచ్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ టీకాలు....

9 నెలల నుంచి 15 ఏళ్లలోపున్న పిల్లలందరికీ మీజిల్స్ రూబెల్లా(ఎంఆర్) టీకా వేయించాలని నగర ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ జానకిరావు కోరారు. సోమవారం స్థానిక వినాయకపురంలోని భవిత కేంద్ర వికలాంగులకు టీకా పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీజిల్స్, రూబెల్లా వ్యాధుల నివారణకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా వ్యాక్సినేషనX చేపట్టాయని చెప్పారు. సెప్టెంబర్ 8వతేదీ వరకు జరిగే వ్యాక్సిన్ కార్యక్రమాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సహితవిద్య టీచర్ హేమలత, కో-ఆర్డినేటర్ సౌందర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

నాగలాపురం ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి


రెవిన్యూ ఉద్యోగుల నిరసన

చిత్తూరు కల్చరల్: తహసీల్దార్ రేణుకపై అక్రమంగా కేసు బనాయించిన నాగలాపురం ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ నేతలు, ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం అర్బనX తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మండల మేజిస్ట్రేట్‌పై విచారణ లేకుండా ఎస్ఐ కేసు నమోదు చేయడం దారుణమన్నారు. ప్రాథమిక విచారణ లేకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సబబు కాదన్నారు. కార్యక్రమంలో ఈడీటీ అరుణ, ఆర్ఐ ప్రసన్న, సర్వేయర్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరిమితికి మించి లగేజీ తరలిస్తే చర్యలు: డీఎస్పీ



చిత్తూరు టౌన్: పరిమితికి మించి లగేజీ తరలిస్తే చర్యలు తప్పని డీఎస్పీ కేశప్ప అన్నారు. సోమవారం స్థానిక బీఎస్‌కణ్ణన్ కళాశాల మైదానంలో లగేజీ, ఆటో, టాటా ఏసీ, ఐచర్ వాహన యజమానులు, డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశిత సమయంలోనే వాహనాలు రాకపోకలు సాగించాలని సూచించారు. రాత్రి 8 నుంచి ఉదయం 8 గంటలలోపు మాత్రమే రాకపోకలు జరగాలని ఆదేశించారు. మిగిలిన సమయాలలో ఎక్కడైనా అన్‌లోడింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పరిమితికి మించి సరుకులను తరలించడంతో ప్రమాదాలు అధికంగా జరుగు తున్నట్లు చెప్పారు. డ్రైవర్లు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలనీ, లేదంటే వాహనాల యజమానులపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. మద్యం మత్తులో వాహనాలు నడపరాదని, నగరంలో నియమిత వేగాన్ని పాటించాలని కోరారు. సమావేశంలో ట్రాఫిక్ సీఐ వేణుగోపాల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మ హుండీ ఆదాయం రూ.3.60 లక్షలు

చిత్తూరు కల్చరల్: నగర గిరింపేట దుర్గమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.3,60,250 వచ్చినట్లు ఆలయ చైర్మన్ వీకే విశ్వనాథ్ తెలిపారు. సోమవారం ఆలయంలో భక్తుల కానుకల లెక్కింపు జరిగింది. ఇందులో భాగంగా 55 రోజులకుగాను ఈ ఆదాయం వచ్చినట్లు చైర్మనX తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో, పాలకమండలి సభ్యులు వరలక్ష్మి, విజయకుమార్, డేగల రమేష్, వాసు, తదితరులు పాల్గొన్నారు.

అగస్తీశ్వరాలయంలో హుండీ లెక్కింపు..

నగర ఈశ్వర గుడివీధిలోని కామాక్షి అంబికా సమేత అగస్తీశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు సోమవారం జరిగింది. ఇందులో భాగంగా మూడు నెలలకు గాను భక్తుల నుంచి కానుకల రూపంలో రూ.59,797 ఆదాయం వచ్చిందని ఈవో రామచంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ భాస్కర్, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ముద్రగడ అరెస్టు అప్రజాస్వామికం

బలిజ, కాపు జేఏసీ నేతల విమర్శ


సమావేశంలో మాట్లాడుతున్న బలిజ, కాపు జేఏసీ నాయకులు

చిత్తూరు క్రైం: శాంతియుతంగా పాదయాత్ర చేపట్టిన ముద్రగడను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని జిల్లా బలిజ, కాపు జేఏసీ నాయకులు పేర్కొన్నారు. సోమవారం నగర ప్రెస్‌క్లబ్‌లో పలువురు మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోలో బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలను బీసీ జాబితాలో చేర్చుతామని చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లవుతున్నా ఆ హామీని నెరవేర్చలేదన్నారు. దీనిపై పాదయాత్ర చేపట్టిన ముద్రగడను అరెస్టు చేయడం, కాపు నాయకులపై లాఠీ దాడులు జరగడం అమానుషమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు టిక్కీ రాయల్, రామమూర్తి, మధు రాయల్, అనిల్ కుమార్, కిషోర్, హరీష్, లోకేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శ్రీకృష్ణదేవరాయల వైభవంపై సదస్సు

చిత్తూరు కల్చరల్: నగర పలమనేరు రోడ్డులోని రేణుక కల్యాణ మండపంలో శ్రీకృష్ణదేవరాయల వైభవంపై మంగళవారం జాతీయ సదస్సు జరుగుతుందని లలిత కళాసాగర్ సంస్థ వ్యవస్థాపకుడు మద్రిపూడి దేవేంద్రరావు తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సదస్సులో ఐదురాష్ట్రాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటారని పేర్కొన్నారు.

టెన్నిస్ వాలీబాల్ పోటీల్లో క్యాంఫర్డ్ హవా


ప్రతిభ చూపిన విద్యార్థులతో క్యాంఫర్డ్ యాజమాన్యం, టీచర్లు

చిత్తూరు సిటీ: జాతీయస్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీల్లో నగర క్యాంఫర్డ్ పాఠశాల విద్యార్థులు ఐదుగురు ప్రతిభ చూపినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ సీఆర్ మహేష్ తెలిపారు. ఇటీవల ప్రకాశం జిల్లా ఉప్పుగుండూరులో స్టేట్ టెన్నిస్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారన్నారు. ఇందులో పూజిత, లిఖిత, భవానీ ప్రతిభ చూపి ప్రథమస్థానం పొందారని పేర్కొన్నారు. వీరితో పాటు ఎంపికైన కృష్ణకాంత్, నితిన్ సెప్టెంబర్‌లో ఒరిస్సాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు వెళ్తారని వివరించారు. విద్యార్థులను సోమవారం పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

WANTED
Sales Promoters - 20 No's
(Freshers/Experienced)
Team Leaders
Salary + Lunch + Incentives + Bonus
Call @ 9701065544
HSB
Internet Service Provider
#17-399, Subedhar Street, CHITTOOR

అర్ధగిరి ఆలయానికి
ట్రస్టు బోర్డు ఏర్పాటు

పాలకవర్గ అధ్యక్షుడిగా జెట్టిపల్లె శ్రీనివాసులు



వెలగపూడి సచివాలయంలో
ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన దూసెట్టి శ్రీనివాసులు

ఆంధ్రజ్యోతి,చిత్తూరు: సుప్రసిద్ధ అర్ధగిరి వీరాంజనేయస్వామి దేవాలయ ట్రస్టు బోర్డు నియామకానికి ఎట్టకేలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది.తవణంపల్లె మండల టీడీపీ నేత జెట్టిపల్లె శ్రీనివాసులు అలియాస్ దూసెట్టి శ్రీనివాసులును అధ్యక్షుడిగానూ, మరో తొమ్మిది మందిని సభ్యులుగానూ నియమించింది. తవణంపల్లె మండలం అరగొండ సమీపంలో వెలసిన శ్రీ అర్ధగిరి వీరాంజనేయస్వామి దేవాలయం ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలతో పాటు తమిళనాడు,కర్ణాటక రాష్ట్రాల్లో కూడా ప్రాచుర్యం పొందింది. దేవాదాయ శాఖకు సంబంధించి 6-ఏ కేటగిరీ పరిధిలోని ఆలయాల్లో ఒకటైన అర్ధగిరి ఆంజనేయస్వామి ఆలయానికి ఏటా రూ. 5 కోట్ల మేరకు ఆదాయం లభిస్తోంది. దీనికి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర దేవాదాయ శాఖ 2014 అక్టోబరు 17వ తేదీన నోటిఫికేషన్ జారీ చేసింది. అప్పటి నుంచీ పెండింగులో వున్న ట్రస్టుబోర్డు నియామకం సుమారు మూడేళ్ళ తర్వాత సోమవారం ఖరారైంది. తవణంపల్లె మండలం పల్లెచెరువు పంచాయతీ జెట్టిపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నేత దూసెట్టి శ్రీనివాసులు ఛైర్మన్‌గా, ఎన్.మునస్వామి, బి.అశోక్ రెడ్డి, కె.చంద్రశేఖర్, సి.గాంధీ, పి.రాజేశ్వరి, కె.వినాయక, పి.సుగుణాకర్‌రెడ్డి, జి.శ్రీనివాసులు సభ్యులుగా, ఆలయ అర్చకులు కె.వేణుగోపాలాచార్యులు ఎక్స్ అఫీషియో సభ్యులుగానూ నియమితులయ్యారు. నూతన పాలకవర్గం రెండేళ్ళ పాటు కొనసాగనుంది. బలిజ సామాజికవర్గానికి చెందిన దూసెట్టి శ్రీనివాసులు 1989 నుంచీ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. తవణంపల్లె మండలంలో ముఖ్యనేతగా వుంటూ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తున్నారు. దీనికి గుర్తింపుగా నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి లలితకుమారి శ్రీనివాసులుకు ఈ అవకాశం కల్పించారు. సోమవారం వెలగపూడిలోని సచివాలయంలో నియామకపు ఉత్తర్వులను అందుకున్న దూసెట్టి శ్రీనివాసులు అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాభివృద్ధికి నిబద్ధతతో కృషి చేయాలని, అలాగే పూతలపట్టు నియోజకవర్గంలో పార్టీ పటిష్టతకు పాటుపడాలని చంద్రబాబు సూచించారని తెలిపారు.అర్ధగిరి ఆలయానికి మరింత ప్రాచుర్యం కల్పించేందుకు కృషి చేస్తానని ఆలయ ట్రస్టుబోర్డు నూతన ఛైర్మన్ దూసెట్టి శ్రీనివాసులు చెప్పారు. టీడీపీకి తాను ముప్ఫై ఏళ్ళ పాటు అందించిన సేవలను అధిష్ఠానం గుర్తించి ఆలయ ట్రస్టు బోర్డు అధ్యక్ష పదవిని అప్పగించడం సంతోషంగా వుందన్నారు.తనకీ అవకాశం కల్పించిన మండల టీడీపీ అధ్యక్షుడు వల్లేరు వేణుగోపాల్ నాయుడికి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి లలితకుమారికి, జిల్లా పార్టీ నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.

బైక్ అదుపుతప్పి
ఇద్దరు టీటీడీ ఉద్యోగులకు గాయాలు

ఆంధ్రజ్యోతి, తిరుమల: శ్రీవారి వాహనాలు మోసే ఇద్దరు వాహన బేరర్లు తిరుమల ఘాట్‌లో ప్రమాదానికి గురయ్యాడు. తిరుపతికి చెందిన గోవిందరెడ్డి(45) తిరుమల శ్రీవారి ఆలయంలో వాహనబేరర్‌గా పనిచేస్తున్నారు. విధులకు హాజరు కావడానికి మరో వాహనబేరర్‌తో కలిసి సోమవారం ఉదయం తిరుపతి నుంచి ద్విచక్రవాహనంలో బయల్దేరారు. రెండో ఘాట్‌లో ప్రయాణిస్తూ మూడవ కిలోమీటర్ వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో ఇద్దరు బేరర్లకు గాయాలు తగిలాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ సిబ్బంది తిరుపతి స్విమ్స్ అస్పత్రికి తరలించారు.



రెండో ఘాట్‌లో ప్రమాదానికి గురైన వాహనబేరర్ గోవిందరెడ్డి

మీకోసం రద్దయినా..!

● కలెక్టరేట్‌కు తరలి వచ్చిన బాధితులు





అర్జీలను తీసుకుంటున్న కలెక్టరేట్ ఏవో- వేతన బకాయిలు విడుదల చేయాలంటూ కాంట్రాక్టు కార్మికుల నిరసన

చిత్తూరు రూరల్: రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లు తదితర కారణాలతో సోమవారం జరిగే కాల్‌యువర్ కలెక్టర్, మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ముందస్తుగా కలెక్టర్ ప్రద్యుమ్న ప్రకటించారు. అయితే విషయం తెలియని అనేక మంది బాధితులు కలెక్టరేట్ తరలివచ్చారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు ఒక్క అధికారీ అర్జీలు తీసుకోలేదు. చివరికి కలెక్టరేట్ ఏవో గ్రీవెన్స్‌హాలులోని కౌంటర్ వద్దే వినతిపత్రాలను స్వీకరించారు. ఆయనకు అందిన అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి.

● వి.కోట మండలం పట్రపల్లె దళితులకు పట్టాలివ్వాలని దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ఈ సందర్భంగా సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగరాజన్ మాట్లాడుతూ పట్రపల్లె సర్వే నెం.365-3లో పలువురు దళితులకు ప్రభుత్వం 33 సెంట్ల భూమిని కేటాయించిందన్నారు. కళాశాల కోసం ఈ భూములనిస్తే రెండెకరాలు ఇస్తామంటూ కొందరు దళితులను మోసం చేశారన్నారు. ఇక్కడ మిగిలిన స్థలంలో గుడిసెలు వేసుకున్న దళితులకు పట్టాలివ్వాలని నాయకులు మునిరత్నం, అమరావతి, గజేంద్రబాబు, బాలాజీరావు, ఉమాపతి డిమాండ్ చేశారు.

● చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందికి వేతన బకాయిలు మంజూరు చేసి ఆదుకోవాలంటూ ఏఐటీయూసీ నాయకులు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. సంఘ జిల్లా గౌరవాధ్యక్షుడు నాగరాజన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో 20 ఏళ్లుగా శానిటేషన్, సెక్యూరిటీ గార్డులుగా పలువురు విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. వీరందరికీ ఆరు నెలలుగా జీతాలు అందక పోవడంపై అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వీసీ గోపీనాథ్, హెచ్.బాలాజీరావు, గజేంద్రబాబు, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

● మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సత్తార్ విన్నవించారు. కేంద్రీకృత వంటశాలల ఏర్పాటుపై ప్రభుత్వ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వర్కర్లకు పీఎఫ్, బీమా, ఈఎస్ఐ సౌకర్యాలను కల్పించాలని కోరారు.

● ప్రభుత్వం పట్టా మంజూరు చేసిన స్థలంలో ఇంటి నిర్మాణం జరగకుండా స్థానికులు అడ్డుకుంటున్నారని వి.కోట మండలం బెల్లకుంటకు చెందిన కొండమ్మ ఫిర్యాదు చేసింది. ప్రస్తుతం గ్రామ వ్యవసాయ పొలాల వద్ద గుడిసెలో ఉంటున్నట్లు పేర్కొంది. వర్షాలొస్తే వంకను దాటేందుకు పిల్లలు, పెద్దలు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది.

● కోడలు ధనలక్ష్మి వేధింపుల నుంచి రక్షించాలని శ్రీకాళహస్తి కుమ్మరివీధికి చెందిన రాజమ్మ, వెంకటయ్య విన్నవించారు. పదిరోజుల కిందట చిన్న విషయమై తన భార్య రాజమ్మపై కోడలు కర్రతో దాడి చేసి చెయ్యి విరగ్గొట్టిందని వెంకటయ్య ఆరోపించాడు. తాముున్న ఇంటిని ఆమె ఖాళీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులకు చుక్కల భూమిపై హక్కు

● జిల్లాలో 1.69 లక్షల ఎకరాల గుర్తింపు
● ధ్రువీకరణపత్రాలతో దరఖాస్తులకు అనుమతి

చిత్తూరు కలెక్టరేట్: ఇక చుక్కల భూములు అర్హులైన రైతుల ఖాతాలకు చేరనున్నాయి. తమ అధీనంలోని భూమికి సంబంధించి సరైన ధ్రువపత్రాలు చూపితే చాలు రెవిన్యూ అధికారులు హక్కుపత్రం మంజూరు చేస్తారు. ఈ మేరకు జిల్లాలో 1.69 లక్షల ఎకరాల భూములను ప్రభుత్వం గుర్తించింది.

జిల్లాలో అధికశాతం ప్రాంతాల రైతుల చేతుల్లో చుక్కల భూములున్నాయి. వీటిని అనధికారికంగా అనుభవిస్తూ పంటలు సాగు చేస్తూ వస్తున్నారు. అయితే వీటిపై హక్కు కోసం ఏళ్లుగా పోరాడుతున్నా, ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు లేకపోవడం సమస్యగా మారింది. దీంతో పలుప్రాంతాల్లో వివాదాలు రేగి సంబంధిత కేసులు కోర్టుల వరకూ వెళ్లాయి. ఈ నేపథ్యంలో చుక్కల భూమిని వాస్తవ రైతులకు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సరైన ధ్రువీకరణపత్రాలున్న వాళ్లు తహసీల్దార్ల పేరిట దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. రెవిన్యూ అధికారి విచారణ జరిపి ఆ నివేదికను జిల్లా కమిటీకి సమర్పిస్తారు. ఈ మేరకు సంబంధిత రైతు అర్హుడని తేలితే ఆయనకే చుక్కల భూమిని అప్పగిస్తారు. కాగా, ఈ ప్రక్రియను ఆరునెలలల్లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం జీవో నెం.210ను విడుదల చేసింది. దీంతో చుక్కల భూములపై హక్కు పొందిన రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు, టైటిల్ డీడ్ పొందుతున్నారు. అప్పటి నుంచి అధికారికంగా భూములను విక్రయించుకోవచ్చు. ప్రజా ప్రయోజనాలకు ప్రభుత్వం ఆయా భూములను సేకరించినా నష్టపరిహారం పొందే వీలుంది. కాగా, జిల్లాలో 1.69 లక్షల ఎకరాల చుక్కల భూములుండగా, అధికంగా మదనపల్లె, తిరుపతి, చిత్తూరు డివిజన్లలో ఉన్నాయి.

భూమిపై హక్కు ఇలా పొందవచ్చు..

● రైతు తన అనుభవంలో ఉన్న భూమి పక్కనే ఉన్న చుక్కల భూమిపై హక్కు పొందవచ్చు. ఇందుకు మండలస్థాయి కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

● విచారణ సమయంలో సందేహాలుంటే సంబంధిత రైతులకు అధికారులు నోటీసులు జారీ చేస్తారు. ఈ మేరకు వారంలోగా నిర్దేశిత రికార్డులను అర్హులు సమర్పించాల్సి ఉంది.

● అనంతరం దరఖాస్తుదారుల గ్రామాల్లో అధికారులు దండోరా వేయిస్తారు. అభ్యంతరాలను స్వీకరించి విచారణ జరుపుతారు. సమస్యలు లేకుంటే అనుభవదారుల దరఖాస్తులను జిల్లాస్థాయి కమిటీకి పంపుతారు.

● ఆయా దరఖాస్తులను జిల్లాస్థాయి కమిటీ పరిశీలించి ఆరునెలల్లోపు రైతులకు పూర్తిస్థాయి హక్కుల కల్పనకు చర్యలు చేపడుతుంది.

● విచారణలో అన్యాయం జరిగిందని రైతులు భావిస్తే కోర్టుకు కూడా వెళ్లవచ్చు.

● చుక్కల భూముల హక్కులకు సంబంధించి రాష్ట్రస్థాయిలో చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్(సీసీఎల్‌ఏ) అప్పిలేట్ అథారిటీగా వ్యవహరిస్తారు.

నకిలీ పట్టాదారు పాసుపుస్తకాల
సృష్టికర్తలపై విచారణ ప్రారంభం

శ్రీరంగరాజపురం: అధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ పట్టాదారు పాసుపుస్తకాలు సృష్టించిన వారిపై ఎస్ఐ వాసంతి ఆధ్వర్యంలో విచారణ ప్రారంభమైంది. నకిలీ పాసుపుస్తకాలను సృష్టించిన తయ్యూరు ఎంపీటీసీ సభ్యురాలు సుగుణమ్మ కుమారుడు తిరుమల, వీఆర్‌వో భాస్కర్‌రెడ్డి, వీఆర్‌ఏ మహేష్, కంప్యూటర్ ఆపరేటర్ రవి, దేవరాజులురెడ్డిపై ఈనెల 27న కేసు నమోదైన విషయం విదితమే. ఇందులో భాగంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయానికి ఎస్ఐ వాసంతి చేరుకుని నకిలీ పాసుపుస్తకాలు, ఫోర్జరీ సంతకాలు చేసిన రికార్డులను ఆమె పరిశీలించారు. అనంతరం డీటీ మధుబాబు, రెవెన్యూ సిబ్బందిని విచారించారు. అలాగే గతంలో పనిచేసిన డీటీలను దీనికి సహకరించిన అధికారులను విచారించాల్సి ఉందని ఎస్ఐ చెప్పారు. ప్రతి రికార్డును క్షుణ్ణంగా పరిశీలించి నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటలక్ష్మి కూడా పాల్గొన్నారు.



తహసిల్దార్ కార్యాలయంలో
రికార్డులను పరిశీలిస్తున్న ఎస్ఐ వాసంతి



కలెక్టరేట్‌లో ధర్నా నిర్వహిస్తున్న రెవిన్యూ ఉద్యోగులు

నాగలాపురం ఎస్‌ఐపై చర్యలు తీసుకోండి

జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం డిమాండ్

చిత్తూరు కలెక్టరేట్: భూ వ్యవహారంలో తహసీల్దార్ రేణుకపై అక్రమంగా కేసు నమోదు చేసిన నాగలాపురం ఎస్‌ఐ మునస్వామిపై చర్యలు తీసుకోవాలనీ, లేదంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపడతామని జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం నేతలు హెచ్చరించారు. ఈ విషయమై కలెక్టరేట్‌లో సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సంఘ నాయకులు ధర్నా చేశారు. ఎస్‌ఐ తీరును నిరసిస్తూ ఉద్యోగులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు విజయసింహారెడ్డి, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు పార్థసారథి మాట్లాడుతూ.. విధి నిర్వహణలో నిక్కచ్చిగా వ్యవహరించే రేణుకపై ఆర్‌ఓఆర్ ఫిర్యాదు ఆధారంగా ఎస్‌ఐ కేసు నమోదు చేయడం సబబుకాదన్నారు. భూ వ్యవహారంలో అక్రమాలు జరిగిందనుకుంటే ఆర్డీవోకు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ఇందులో పోలీసుల జోక్యం అవసరం లేదనీ, దీనిపై పోలీసు శాఖ స్పందించాలంటూ ఆదివారం వరకు గడువు ఇచ్చామన్నారు. ఫలితం లేకపోవడంతో సోమవారం జిల్లావ్యాప్తంగా తహసీల్దార్, ఆర్డీవో, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్, జీఎన్‌ఎస్‌ఎస్, సబ్‌కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాకు దిగినట్లు చెప్పారు. ఇందుకు బాధ్యుడైన ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలనీ, లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు అమరనాథ్, హేమాద్రిరాజు, రమేష్‌రెడ్డి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల మంజూరుకు బ్రేక్!

- ఖజానాశాఖలో అనధికార ఆంక్షలు
- ఆగిన రూ.55 కోట్ల బిల్లుల చెల్లింపు

చిత్తూరు కలెక్టరేట్: ఖజానాశాఖలో మళ్లీ బిల్లుల చెల్లింపులకు బ్రేక్‌పడింది. ప్రభుత్వ ఆదేశాలతో హాస్టళ్ల డైట్ ఛార్జీలు, గ్రామ పంచాయతీల బిల్లులు, ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ, నిర్మాణ పనుల బిల్లులు తదితర వాటిని మంజూరు చేయడం లేదు. అధికారికంగా ఆంక్షలు లేకున్నా సబ్‌ట్రెజరీలు, ఖజానాధికారుల వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యాక.... వేతన బిల్లులకు సంబంధించిన ఆప్షన్ మినహా మిగిలిన ఆప్షన్లు ఓపెన్ కావడం లేదు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ఖజానా శాఖపై సర్కారు విధించిన అనధికార ఆంక్షలే ఇందుకు కారణం. దీంతో ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు మినహా ఇతరత్రా బిల్లుల మంజూరు జాడ లేదు. జీఎస్టీ అమలుతో పన్ను వసూలులో భారీ వ్యత్యాసం ఉండడంతో, ఖజానాకు అవసరమైన ఆదాయం రాలేదన్నది అధికార వర్గాల వాదన. మరోవైపు నెలాఖరు కావడంతో ఉద్యోగుల జీతాల బిల్లులకు భారీ నిధులు అవసరం ఏర్పడింది. దీంతో ఇతర బిల్లుల చెల్లింపులు ఆగిపోయినట్లు తెలిసింది. ఈ మేరకు జిల్లాలో రూ.55 కోట్ల విలువైన బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం.

ఆంక్షలు లేకున్నా సర్వర్ బిజీ...

పలురకాల బిల్లుల చెల్లింపులకు సంబంధించి అధికారికంగా ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు విధించలేదు. అయితే కిటుకంతా వెబ్‌సైట్‌లో ఉండడంతో సమస్య వస్తోంది. ఈ మేరకు ఖజానా శాఖకు సంబంధించి జీతాల బిల్లుల ఆప్షన్ తప్ప మిగిలిన ఆప్షన్లపై క్లిక్‌చేస్తే ఆయా వెబ్‌పేజీలు ఓపెన్ కావడం లేదు. గంటల తరబడి బ్రౌజింగ్ చేస్తున్నా ఎర్రర్ అంటూ స్క్రీన్‌పై ప్రత్యక్షమవుతోంది. అంటే సాంకేతిక సమస్యల పేరిట ప్రభుత్వం అనధికారికంగా జీతాలు మినహా ఇతర బిల్లుల చెల్లింపులపై అనధికార ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది. నెలాఖరు కావడంతో ఖజానా కార్యాలయాల్లో ఉద్యోగుల వేతన బిల్లుల హడావుడి నెలకొంది. సాంకేతిక సమస్యలతో సర్వర్‌లో నెలకొన్న సమస్యలతో వారం రోజులుగా రూ.కోట్ల విలువైన బిల్లుల చెల్లింపు ఆగిపోయింది. తాజాగా వసతిగృహాల డైట్ ఛార్జీలు, గ్రామ పంచాయతీ బిల్లులు, ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ, నిర్మాణ పనుల బిల్లుల చెల్లింపునకు బ్రేక్‌పడింది. దీంతో వేతన బిల్లుల మంజూరు బిజీలో ఖజానా శాఖ యంత్రాంగం మునిగి పోయింది.

కలెక్టరేట్‌కు మొబైల్ మరుగుదొడ్లు



చిత్తూరు కలెక్టరేట్: కలెక్టరేట్‌కు సోమవారం నాలుగు మొబైల్ మరుగుదొడ్లు చేరాయి. మీకోసం కార్యక్రమానికి ప్రతి సోమవారం పలుప్రాంతాల నుంచి ఎంతోమంది అర్జీదారులు వస్తుంటారు. మల, మూత్ర విసర్జనకు జనం పడుతున్న ఇబ్బందులపై కలెక్టర్ ప్రద్యుమ్న స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు డ్వామా అధికారులు వీటిని వివేకానంద భవన్ వెనుకవైపు ఏర్పాటు చేయిస్తున్నారు. కాగా, మొత్తం నాలుగు మొబైల్ మరుగుదొడ్లు రాగా, రెండు వంతున స్త్రీలు, పురుషుల కోసం వినియోగించనున్నారు.

డయల్ యువర్ ఎస్పీకి 16 ఫిర్యాదులు

చిత్తూరు టౌన్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి 16 ఫిర్యాదులందాయి. ఎస్పీ రాజశేఖర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో.. భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ట్రాఫిక్ తదితర సమస్యలపై బాధితులు ఫిర్యాదు చేశారు. అనంతరం జరిగిన గ్రీవెన్స్‌సెల్‌కు 15 అర్జీలు రాగా, ఇందులో ప్రేమ వివాహం, ఆస్తి తగాదాలు, బెల్టుషాపుల తొలగింపు, గృహహింస తదితర కేసులున్నాయి. డయల్ యువర్ ఆఫీసర్ కార్యక్రమంలో ఐదు అర్జీలందగా.. మెడికల్ రీయింబర్స్‌మెంట్ అందడంలో జాప్యం, సీనియారిటీ జాబితా, డీఏ, టీఏ బకాయిల మంజూరు తదితర సమస్యలున్నాయి.

హెచ్‌ఆర్‌ఏ పెంపు ఉత్తర్వులను అమలు చేయండి

ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి

పలమనేరు: రెండేళ్ల క్రితం మున్సిపాలిటీల పరిధిలో 12 శాతం నుంచి 14.5 శాతానికి హెచ్‌ఆర్‌ఏ పెంచుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే అమలు చేయించాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు సోమవారం మంత్రి అమరనాథరెడ్డిని కలసి విజ్ఞప్తి చేశారు. పలమనేరు, పుంగనూరు, పుత్తూరు, నగరి మున్సిపాలిటీలకు పెంచిన ఇంటి అద్దె అలవెన్సు అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు. 2015 పీఆర్‌సీ కమిటీ సిఫార్సుల మేరకు మున్సిపాలిటీల్లో హెచ్‌ఆర్‌ఏను పెంచుతూ ప్రభుత్వం 2015లోనే జీవో జారీ చేసిందని అయితే ఇందుకు సంబంధించి కలెక్టరు గెజిట్ జారీ చేయాల్సి ఉందన్నారు. ఆ నాలుగు మున్సిపాలిటీల్లో 8 కిలోమీటర్ల పరిధిలోకి వచ్చే గ్రామాలను గుర్తించి ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు గత ఏడాది ఫిబ్రవరిలో కలెక్టర్‌కు నివేదికలు కూడా ఇచ్చారన్నారు.పాఠశాలల్లో వంట కొరకు గ్యాస్ కనెక్షన్లకు ప్రధానోపాధ్యాయులు నగదు చెల్లించాలని, వారి ఆధార్‌కార్డులు లింక్ చేయాలని అధికారులు చెబుతున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇది భవిష్యత్తులో ఇబ్బందులకు దారి తీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు సోమచంద్రారెడ్డి, సుధాకర రెడ్డి, ప్రకాష్, గురుమూర్తి, టీఎన్‌ఎస్ యూఎస్ నాయకులు రామయ్య, నాగరాజు, రజాక్, విజయకుమార్, వేమచంద్రారెడ్డి, తాతయ్య, నాగభూషణం, గురుప్రసాద్, అస్లాం, అమానుల్లా, ఎన్జీవో సంఘ అధ్యక్షుడు ఆనంద్, నాయకులు బాలాజీ, నటరాజ్, పీసీ బాబు, సుబ్రహ్మణ్యం, సోమసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మంత్రి అమరనాథరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘ నేతలు

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్ CLASSIFIEDS

తిరుపతి - 9160195583, 9703618708, 9703618705, 9703618710, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
కుప్పం - 9985403120, పలమనేరు - 9985403032
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596
మదనపల్లి - 9985411597, 9966446764
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045

పాఠకులకు సూచన :

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

-మేనేజర్

PLOT FOR SALE

తిరుపతి శ్రీ అప్పలాయి గుంట గుడి దగ్గర చెన్నై హైవేకి 2 కి.మీ. దూరంలో తుడా ఫైనల్ అప్రూవల్ కలిగిన స్థలములు సరసమైన ధరకు అమ్మబడును. సెల్ : 95730 66127.

AJT - CL-129

PLOT FOR SALE

తిరుపతి IIT, IISER హైవేకు ఆనుకొని పూర్తిగా అభివృద్ధిపరిచిన, తక్షణమే ఇల్లు కట్టుకొనుటకు అనువైన అప్రూవ్డ్ ప్లాట్లు తక్కువ ధరకే. సెల్ : 98480 24768

AJT - 2680

MM HOMES & DEVELOPERS

MM Homes & Developers వారి తిరుపతి ఆర్.సి.రోడ్డు, రామాపురం నందు తుడా అప్రూవల్ కల్గిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో ప్లాట్స్ సేల్స్‌కు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోను కలదు. 98851 88510, 90328 75777.

AJT - 5147

WANTED ACCOUNTANT

ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు Account foucs software చేసిన వారు (5 to 10 years) experience ఉండాలి. Male (or) Female. Cell : 97012 26356.

AJT - 393231

WANTED

Wanted M.Sc & B.Sc Nursing faculty. Attractive Salary, Food & Accommodation free, Tpt. Cell : 97018 93939, 72072 73333.

AJT - CL-125

LOANS

శ్రీ నరసింహ Financial Ltd. ఆస్తి పై, విద్యార్థులకు, రైతులకు, కొత్త వ్యాపారులకు, ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులకు, అపరిమిత రుణాలు, సంప్ర: 9581576302.

AJC-397100

పుట్టగొడుగుల పెంపకం

☞ పుట్టగొడుగుల పెంపకం ద్వారా నెలకు రూ. 5000-50,000 వరకు మీ ఇంటి వద్దనే సంపాదించండి. 1 రోజు శిక్షణ మెటీరియల్ ఇచ్చి మీరు పెంచన పుట్టగొడుగులు మీ ఇంటి వద్దకొచ్చి మేమే కొంటాము. ప్రభు మష్రూమ్స్ ప్రొడక్ట్స్. సెల్ : 93923 71493

AJB-392234

వెంటనే కావలయును

రేణిగుంట ఆర్.టి.ఓ. చెక్‌పోస్టు సర్కిల్ హోటల్ శ్రీ వేంటేశ్వర నందు పనిచేయుటకు పరోట, చపాతి, చైనీస్ మాస్టర్స్, సప్లయర్స్, క్లీనర్స్ మరియు వెయిటర్స్ అర్జంటుగా కావలెను. ఉచిత భోజనం, రూం ఫ్రీ సౌకర్యం కలదు. అనుభవం గల వారికి ఆకర్షణీయమైన జీతం. ఆధార్ కార్డ్, ఫోటోతో సంప్ర : 98668 08441, 94407 37512.

AJT - 5198

WANTED

ఆడ వంట పనిమనిషి కావలెను. తిరుపతిలో ఇంటి వద్దనే ఉండి పనిచేయుటకు 45 సం॥లోపు ఆడ పనిమనిషి వెంటనే కావలెను. కుల, మత, ప్రసక్తే లేదు. సెల్ : 94408 67899, 0877-2248104

AJT - CL-123

WANTED

Wanted Teachers for Primary, Maths, Hindi, Social & Higher English, వాచెమెన్, ఆడ వంట మనిషి కావలెను. తిరుపతి. సెల్ : 82474 57565.

AJT - 393429

WANTED

ప్రభుత్వ సంస్థలందు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేయుటకు అటెండర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, వార్డ్‌బాయ్స్, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, బ్యాంక్ టెల్లర్స్ కావలెను. సంప్ర : 88971 89845, 91824 97779, 91213 71129.

AJT - 5199

WANTED

Wanted Service Assistance 6 No's, Q : 10th, ITI, DIP candidates, Sal. : 6 to 10K, Electricians 2 No's, Sal : 10 to 15K for Sree Security Systems, Tirupati. Cell : 93931 31146.

AJT - 5201

సర్వీసెస్

పశువుల దానా

➻ **అత్యధిక పాల దిగుబడి** కోసం, చేపలు త్వరగా పెరుగుదల కోసం, హై ప్రోటీన్, హై ఫ్యాట్ కలిగిన రాఘవేంద్ర ఆయిల్ & అగ్రో ప్రొడక్ట్స్, చేబ్రోలు, గుంటూరు జిల్లా వారి ప్రత్తిగింజల చెక్కనే వాడండి. ఫోన్ : 9246524659

AJG-400672

నవ్య

బంగారు కొనబడును

బ్యాంకు, ఫైనాన్స్ కంపెనీలలో కుదువ పెట్టిన బంగారం విడిపించి కొనబడును. గ్రా॥ ధర రూ. 2,900/- వివరాలకు సంప్రదించండి : 97003 12403.

AJT - 5107

CHANGE OF NAME

I Thanneeru Subba Rao, S/o Thanneeru Musalaiah, D.No. 3-26, Srinivasapuram, Tiruchanoor Road, Tirupati, Chittoor Dt., A.P India. Here by declare that my name was changed as THANNEERU VENKATA SUBBA RAO.

CHANGE OF NAME

I Shaik Shabana, # 11/253, Venkataramapuram, Railway Koduru, YSR Dist., A.P. I have changed my name as KONDAREDDY BHANU, W/o. Konda Reddy Vinod Kumar.

కార్తీక పౌర్ణమి యాత్ర

ప్రయాణం తే:31-10-17ది. దర్శించు క్షేత్రములు: నైమిశారణ్యం, అయోధ్య, అలహాబాద్, త్రివేణిసంగం, ఆనందభవన్, యాదదేశ్వరి, కాశి. కాశి నందు 9రాత్రులు నిద్ర చేయుటకు సౌకర్యం కలదు. **సం.ప్ర.: S.T.ట్రావెల్స్ సెల్ : 9885853240.**

AJR-399755

ద్వారకా యాత్ర


ప్రయాణం తే:2-10-17ది. దర్శించు క్షేత్రములు: స్వామనాథ్(జ్యోతిర్లింగం), పోరుబందర్, మూల్‌ద్వారక, భేటీద్వారక, నాగేశ్వర్, ఉజ్జయని, ఓంకారేశ్వర్, మహంకాళి. 10రోజులు టూర్ అన్ని వసతులతో కలిపి టి.1కి. రూ.10,999/-. **సం.ప్ర.: S.T.ట్రావెల్స్ సెల్ : 9885853240.**

AJR-399756

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు.

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపాపాడి ▶ ....
4. చపందార ▶ ....

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..



నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూతX ఎవ్లిన్ ప్రాంకే.



ఆమె పేరు రూతX ఎవ్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూతX సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూతX కుటుంబం ఉంటుంది.

రూతX సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూతX తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూతX ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూతX ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూతX కల ఫలించే సమయం రానే వచ్చింది. రూతX కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూతX , జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూతX ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూతX ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూతX ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:
1. అనుబంధం 2. నిరంతరం
3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:
1. BILL 2. SIDE
3. WALL 4. RIDE

చుక్కలు కలపండి



బెండ సాగుతో
తీరిన బెంగ

పిచ్చాటూరు: కూరగాయల సాగువల్ల తక్కువ కాలంలో అధిక ఆదాయం వస్తుండటంతో రైతులు కూరగాయల సాగుపై ఆసక్తి చూపిస్తున్నారు. గతంలో చెరకు, వరి, వేరుశనగ వంటి పంటలు సాగు చేసి నష్టపోయేవారు. అయితే రైతులు కూరగాయలు సాగు చేసి వారపు సంతలకు తీసుకెళ్ళి విక్రయిస్తున్నారు. పిచ్చాటూరు మండల పరిధిలోని ముడియూరులో రైతులు బెండ సాగు చేస్తున్నారు. బాగా దిగుబడి వస్తోంది. వ్యాపారులకు వి క్రయించకుండా వారే విక్రయిస్తుండటంతో ఎకరా సాగు చేస్తే ఖర్చులు పోను రూ.20 నుంచి 25 వేల వరకు ఆదాయం వస్తోందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


కొత్త గొల్లకండ్రిగ రవి పొలంలో బెండకాయలు కోస్తున్న కూలీలు

రైతు బడి

వర్మీ కంపోస్టు తయారీ ఇలా



యూనిట్‌కు రూ.18,763 రాయితీ
మహిళా గ్రామ సమాఖ్య ద్వారా లబ్ధిదారుల ఎంపిక

ప్రభుత్వం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా వర్మీ కంపోస్టు ఎరువుల తయారీకి శ్రీకారం చుట్టింది. తొట్టెల నిర్మాణాన్ని ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేసింది. వర్మీ కంపోస్టు తొట్టెల నిర్మాణాలకు ఒక్కో యూనిట్‌కు రూ.18,763 రాయితీ ఇస్తోంది.

వర్మీ కంపోస్టు షెడ్డు నిర్మాణానికి నేలపై రెండు మీటర్ల వెడల్పు, నాలుగు మీటర్ల పొడవు ,మూడు అడుగుల తొట్టె నిర్మించాలి. అడుగున గట్టిగా ఉండే విధంగా బెడ్ ఏర్పాటు చేసుకోవాలి. అవసరమైతే ఇటుకలు పొడిగా వేసి గట్టిపరచాలి. తొట్టెలకు ఎండ తగలకుండా తాటి ఆకులతో పాకలు వేయాలి. అనంతరం 40 నుంచి 45 సెంటీమీటర్ల ఎత్తు వరకు కుళ్లుతున్న పదార్థాలను వేయాలి. దానిపై పది సెంటీమీటర్ల ఎత్తు వరకు ఎండబెట్టిన పేడను వేయాలి. పేడను వేసేటప్పుడు వ్యర్థాలను తడపాలి. యాభై శాతం తేమ ఉండేటట్టు జాగ్రత్తలు తీసుకోవాలి. వారానికి ఒక సారి నీరు చల్లుతూ ఉండాలి. పేడ వేసిన తరువాత చదరపు మీటరుకు వెయ్యి వానపాములను వదలాలి. తొట్టెలో వానపాములను వదిలిన తరువాత పాతగోతం కానీ, వరిగడ్డిని కానీ వేయాలి. దీని వల్ల వానపాములను కాకులు ఎత్తుకెళ్లే అవకాశం ఉండదు. టన్ను కుళ్లే స్వభావం ఉన్న పదార్థాలను, పేడను తొట్టెలో వేస్తే 60 రోజుల్లో 700 కిలోల వర్మీ కంపోస్టు తయారవుతుంది.

● లబ్ధిదారుల ఎంపిక

వర్మీ కంపోస్టు యూనిట్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వారికి ఒకటి లేదా రెండు గేదెలు ఉండాలి. రేషన్ కార్డు, బ్యాంకు ఖాతా నెంబరు, ఆధార్ కార్డు, ఉపాధిహామీ జాబ్‌కార్డు కలిగి ఉండాలి. ఐదు ఎకరాల లోపు పొలముండి జాబ్‌కార్డు లేని వారికి ఒక రోజులో అధికారులు జాబ్‌కార్డును జారీ చేస్తారు. ఈ బాధ్యతలను వెలుగు ఆధ్వర్యంలోని మహిళా గ్రామ సమాఖ్య సంఘాలకు అప్పగించారు.

- పిచ్చాటూరు

వెటర్నరీ వర్శిటీలో ఐసీఏఆర్ బృందం

తిరుపతి రూరల్: శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయాన్ని ఐసీఏఆర్ రివ్యూ బృందం సోమవారం సందర్శించింది. రాజస్థాన్ వెటర్నరీ వర్శిటీ మాజీ వీసీ డాక్టర్ గాలెట్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఈ బృందంలో ఐసీఏఆర్ బ్యాక్టీరియాలజీ విభాగం మాజీ జేడీ డాక్టర్ రిషేంద్రవర్మ, ఉత్తరాఖండ్ ఫిషరీస్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ ఏకేసింగ్, ఐసీఏఆర్ ఏడీజీ డాక్టర్ జి.వెంకటేశ్వర్‌లతో కూడిన నలుగురు సభ్యులుగా ఉన్నారు. వచ్చే నెల 3 వరకు 7 రోజుల పాటు ఈ బృందం వర్శిటీ పరిధిలోని వివిధ వెటర్నరీ కాలేజీలను సందర్శిస్తుంది. తొలిరోజు వర్శిటీ వీసీ డాక్టర్ వై.హరిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశానికి బృందం సభ్యులు హాజరయ్యారు. వర్శిటీలోని సిబ్బంది విద్యార్థుల వివరాలు, అకడమిక్ కరిక్యులమ్, పరీక్షా విధానాలు, పరిశోధనా కేంద్రాలు, రీసెర్చ్ ప్రాజెక్టులు, బడ్జెట్, విస్తరణ కార్యక్రమాలు తదితర అంశాలపై వీసీ సాంకేతిక అధికారి డాక్టర్ ఏ.రవి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా బృందానికి వివరించారు. అలాగే వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఈశ్వరప్రసాద్, డెయిరీ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ కోటిలింగారెడ్డి తమ కళాశాలల వివరాలను కమిటీకి విశదీకరించారు. కాగా అక్రిడిటేషన్ రెన్యూవల్ ప్రక్రియలో భాగంగా వెటర్నరీ కళాశాల గ్రంథాలయం, వసతి గృహాలు, క్రీడా సముదాయాలు తదితర వసతులను బృందం సభ్యులు పర్యవేక్షించారు. వర్శిటీ వీసీ డాక్టర్ వై.హరిబాబు, డీన్ డాక్టర్ చంద్రశేఖరరావు, విస్తరణ విభాగం డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు, పరిశోధనా విభాగం డైరెక్టర్ డాక్టర్ రాఘవరావు, డీఎస్‌ఐ డాక్టర్ సర్జన్‌రావు, డెయిరీ డీన్ డాక్టర్ పద్మనాభరెడ్డి, ఫిషరీస్ డీన్ డాక్టర్ టీవీ రమణ, కంప్ట్రోలర్ డాక్టర్ వసంతకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ రామాంజనేయులు, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ గంగరాజు, పీఆర్వో డాక్టర్ త్రివేణి తదితరులు పాల్గొన్నారు.


పశువైద్య విశ్వవిద్యాలయంలో ఐసీఏఆర్ బృందం సమీక్ష సమావేశం

వచ్చే నెల 3 వరకు
కళాశాలల సందర్శన

వెటర్నరీ వర్సిటీలో 30,31న రైతులు, యువతకు శిక్షణ

తిరుపతి రూరల్: శ్రీవేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయాలంలో ఈనెల 30, 31 తేదీలలో రైతులు, నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణా తరగతులు జరుపతలపెట్టినట్లు వర్శిటీ పీఆర్వో డాక్టర్ త్రివేణి ప్రకటించారు. వర్శిటీ నిరంతర పశువైద్య విజ్ఞాన సమాచార కేంద్రం ఆధ్వర్యంలో 30న గొర్రెలు, మేకల పెంపకంపై, 31న విలువ ఆధారిత పాలు - మాంసం ఉత్పత్తుల తయారీపై ఒక్కరోజు అవగాహన శిక్షణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణకు హాజరయ్యే వారికిఉచిత భోజనం, బస్సు చార్జీలు చెల్లించనున్నట్లు చెప్పారు. కాగా ఒక్కో అవగాహన సదస్సుకు 30 మంది అభ్యర్థులకు మాత్రమే ప్రవేశం ఉందని తెలిపారు. ఇతర వివరాల కోసం 7995008907 సెల్‌ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.

చిత్తూరులో రూ.30లక్షలతో
రెండు సింథటిక్ టెన్నిస్ కోర్టులు

డీఎస్పీ రామ్‌కుమార్ సన్మాన సభలో మంత్రి అమరనాథరెడ్డి

చిత్తూరు టౌన్: అంతర్జాతీయ పోలీస్ అండ్ ఫైర్ టెన్నిస్ పోటీల్లో స్పెషల్‌బ్రాంచ్ డీఎస్పీ రామ్‌కుమార్ బంగారు పతకం సాధించి దేశకీర్తిని ఇనుమడింపచేశారని మంత్రి అమరనాథరెడ్డి తదితరులు కొనియాడారు. సోమవారం రాత్రి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ రామ్‌కుమార్‌కు ఘనంగా సన్మానించారు. నగర ఆర్‌ఎల్ కల్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి మాట్లాడుతూ... దేశం తరపున ప్రాతినిధ్యం వహించి ఫైనల్స్ విజేతగా నిలిచిన రామ్‌కుమార్‌కు తగిన గుర్తింపు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా పోలీసులు 24 గంటలూ విధుల నిర్వహణలో ఉంటారని చెప్పారు. ఒకవైపు చిత్తశుద్ధితో పనిచేస్తూనే ఆయన క్రీడల్లో రాణించి పసిడి పతకం సాధించడం జిల్లాకే గర్వకారణమన్నారు. పోలీసులు, సీపీవోలు రామ్‌కుమార్‌ను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లోనూ రాణించాలని ఆకాక్షించారు. నగరంలో టెన్నిస్‌కు ఆదరణ ఉందనీ, త్వరలో రూ.30 లక్షలతో రెండు సింథటిక్ టెన్నిస్ కోర్టులను నిర్మించనున్నట్లు హామీ ఇచ్చారు. క్రీడల్లో రాణించిన వారికి ప్రోత్సాహం ఇవ్వడంలో సీఎం ముందుంటారన్నారు. కలెక్టర్ ప్రద్యుమ్న మాట్లాడుతూ.. అంతర్జాతీయ పోటీల్లో రాణించిన రామ్‌కుమార్‌కు సోషల్ మీడియా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాకపోవడంతో బాధాకరమని పేర్కొన్నారు. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణించే వారికిచ్చే ప్రాధాన్యతను కూడా డీఎస్పీకి మీడియా ఇవ్వడం లేదన్నారు. వింబుల్డన్ తదితర అంతర్జాతీయ టోర్నీల్లో రామ్‌కుమార్ పాల్గొనడానికి సిద్ధం కావాలని కోరారు.

ఎస్పీ రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ రామ్‌కుమార్ సాధించిన విజయం జిల్లా పోలీసు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని కొనియాడారు. ఎమ్మెల్యే సత్యప్రభ, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గీర్వాణి మాట్లాడుతూ... అంతర్జాతీయస్థాయిలో డీఎస్పీ రామ్‌కుమార్ బంగారుపతకం సాధించడం జిల్లా ప్రజలు గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం డీఎస్పీతోపాటు ఆయన తండ్రి శ్రీరాములు నాయుడును మంత్రి, కలెక్టర్, ప్రజాప్రతినిధులు శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కీర్తి, ఏఎస్పీ రాధిక, డీసీసీబీ ఛైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి, ఆర్డీవో కోదండరామిరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, నాయకులు చంద్రప్రకాష్, కటారి ప్రవీన్, డీఎస్పీలు, సీఐలు, ప్రముఖులు పాల్గొన్నారు.



డీఎస్పీ రామ్‌కుమార్‌ను సన్మానిస్తున్న మంత్రి అమరనాథరెడ్డి, కలెక్టర్, ఎస్పీ, జడ్పీ ఛైర్‌పర్సన్ తదితరులు

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. **Who is the new Chairman and Managing Director of Air India?**
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. **The 8th World Renewable Energy Technology Congress summit was held in..**
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. **Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..**
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. **The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?**
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. **Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?**
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

1) 4	7) 3	13) 4	19) 4	27) 5	35) 1
2) 5	8) 2	14) 1	20) 2	28) 1	36) 2
3) 1	9) 3	15) 5	21) 5	29) 5	37) 1
4) 1	10) 5	16) 1	22) 1	30) 2	38) 3
5) 5	11) 5	17) 5	23) 1	31) 1	39) 3
6) 3	12) 2	18) 4	24) 1	32) 2	40) 1
			25) 5	33) 2	
			26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్ డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) మన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు

2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు

3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$

4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్

5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధ్రువాన్ని తరవాతి దాని దక్షిణ ధ్రువంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $/\bar{3}$ M సి) 3 M డి) $/\bar{2}$ M

6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400

7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధ్రువాన్ని ఉంచాల్సిన భూమి ధ్రువం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి

9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత

10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం-------
ఎ) M/π బి) M/ 2π సి) 4M/π డి) 2M/π

11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ

12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధ్రువాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధ్రువాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధ్రువాలు ఉండవు
డి) పైవేవీకావు

13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ

14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0 /4\pi)(2M/ d^3)$
బి) $B = (\mu_0 /2\pi)(M/ d^3)$
సి) $B = (\mu_0 /2\pi)(2M/ d^3)$
డి) $B = (\mu_0 /4\pi)(M/ d^3)$

15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు

16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) ఫాస్ఫర్ బ్రాంజ్

17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు

18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్

19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}

20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం

21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$
సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$


శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత

23. ఒక అయస్కాంత ధ్రువం, మరో అయస్కాంత ధ్రువాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధ్రువసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత

24. ఒక ధ్రువం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధ్రువం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధ్రువం ధ్రువసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/ 10^4$ ఆంపియర్ - మీటర్

25. శూన్యంలో విలోమ వర్గ నియమం-------
ఎ) $F = (\mu/4\pi)\ (m_1\ m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)\ (m_1\ m_2/r^2)$
సి) $(4\pi/\mu)\ (m_1\ m_2/r^2)$
డి) $F = m_1\ m_2/r^2$

26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు

27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధ్రువం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర

28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధ్రువాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ

29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}

30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా

31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు

32. ధ్రువసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l

33. భౌగోళిక ఉత్తర ధ్రువాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధ్రువం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4

34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}

35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర

36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^{7} బి) 10^{-7} సి) 10^{4} డి) 10^{-4}

37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి

38. అయస్కాంత ధ్రువాల ధ్రువసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు

39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు

40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు

41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత

42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.

43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్

44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్

45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియోమేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై

46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

Jobs ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్
ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్
ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్:
www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178

సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832

ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090
అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

ప్రజా సాధికారిత సర్వేలో వివరాలు నమోదు చేసుకోండి

పెద్దపంజాణి: ప్రజా సాధికారిత సర్వేలో వివరాలు నమోదు చేసుకోని వారు సెప్టెంబర్ 28వ తేదిలోపు రెవెన్యూ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సురేంద్రబాబు కోరారు. 2016 జూన్ లో మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజా సాధికారిత సర్వే ప్రారంభమైందని అయితే కొందరు సర్వే జరిగిన సమయంలో గ్రామాల్లో లేని కారణంగా వారి వివరాలు నమోదు కాలేదని, వారు తక్షణమే పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

నంద్యాల ఉపఎన్నికలో విజయంపై టీడీపీ శ్రేణుల వేడుకలు

బంగారుపాళ్యం/బైరెడ్డిపల్లె/వి.కోట: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందడంతో టీడీపీ శ్రేణులు సోమవారం సంబరాలు జరుపుకున్నాయి. బంగారుపాళ్యం మండలంలో పూతలపట్టు నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి లలితకుమారి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వేడుకలు నిర్వహించాయి. పార్టీ కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. అనంతరం జాతీయ రహదారిపై బాణసంచా పేల్చి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లలితకుమారి మాట్లాడుతూ నంద్యాలలో ధర్మమే గెలిచిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులపై వైసీపీ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యాలే భారీ మెజారిటీకి తోడ్పడ్డాయన్నారు. నగరి ఎమ్మెల్యే రోజా మాటమీద నిలబడి గుండు గీయించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ జయచంద్రనాయుడు, టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు సురేంద్రనాయుడు, జడ్పీటీసీ కళావతి, నాయకులు థామస్, మహేంద్ర, జనార్దనగౌడ్, సింగిల్‌విండో అధ్యక్షుడు హేమచంద్ర నాయుడు, కమలనాథరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, లోకనాథ నాయుడు, రవీంద్ర నాయుడు, చరణ్‌చౌదరి, రాధాకృష్ణమ నాయుడు, అరవిందబాబు, మైనారిటీ నాయకులు జాకీర్‌హుస్సేన్ , ఆరీఫ్ బాషాతో పాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ● బైరెడ్డిపల్లెలో టీడీపీ మండలాధ్యక్షుడు కిషోర్‌గౌడు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కిషోర్‌గౌడు, సుబ్రహ్మణ్యం శెట్టి, పయణి, నాగరాజు, తీర్థం కృష్ణమూర్తి, హరికుమార్, గౌరప్పగౌడు, జలంధర్, జయరామిరెడ్డి, సాదత్ తదితరులు పాల్గొన్నారు. ● వి.కోటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి సంబరాలు చేసుకున్నారు. అంబేడ్కర్ సర్కిల్ నుంచి లాంగ్‌బజార్ మీదుగా వైఎస్ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, రామచంద్రనాయుడు, రాంబాబు, రామకృష్ణప్ప, నాగరాజు, చక్రపాణి నాయుడు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




బంగారుపాళ్యం, బైరెడ్డిపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు

2019ఎన్నికల్లో టీడీపీ విజయం కోసం తిరుమలకు పాదయాత్ర

బంగారుపాళ్యం: 2019 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చి నాల్గవ పర్యాయం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు కోకా ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. బంగారుపాళ్యం మండలం 170 గొల్లపల్లె పంచాయతీకి చెందిన ప్రజలు ఎర్రాండ్లపల్లె గ్రామదేవతకు పూజలు నిర్వహించిన అనంతరం పూతలపట్టు నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి లలితకుమారి జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోకా ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా ప్రతి ఏడాదీ ఒక కోర్కెను కోరుకొని స్వామి వారి దర్శనానికి పాదయాత్ర చేస్తున్నామని అన్నారు. ప్రతి సంవత్సరం తమ కోరుతున్న కోర్కెలు తీరుతున్నాయని, ఇదే విశ్వాసంతో పంచాయతీలోని అందరూ పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. వెంకటేశ్వరుడి కృపతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో సర్పంచు కోకా పల్ల, ఉప సర్పంచు గాలి సూరిబాబు, సింగిల్‌విండో అధ్యక్షుడు హేమచంద్రనాయుడు, డైరెక్టర్ చిన్న, లోకనాథ నాయుడు, జనార్దనగౌడు, సుబోద్, అశోక్, ఎంపీటీసీ అరవిందబాబు, చెన్నకేశవులతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



పాదయాత్రను ప్రారంభిస్తున్న లలితకుమారి

పెళ్లి కాలేదన్న నిరాశతో యువకుడి ఆత్మహత్య

బంగారుపాళ్యం: తమిళనాడుకు చెందిన ఓ యువకుడు పెళ్లి కాలేదన్న నిరాశతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ నెట్టికంఠయ్య కథనం మేరకు వివరాలు... తమిళనాడు రాష్ట్రం సేలంకు చెందిన శంకర్(40) పదిహేను సంవత్సరాల క్రితం ఉపాధి కోసం బంగారుపాళ్యం చేరుకున్నాడు. దినసరి కూలీగా జీవనం సాగిస్తున్నాడు. మండల కేంద్రంలోని మేదర వీధిలో అద్దె గృహంలో ఉంటున్నాడు. కొన్ని సంవత్సరాలుగా కుటుంబ సభ్యులు ఇతనికి వివాహ ప్రయత్నాలు చేస్తున్నా సఫలం కాకపోవడంతో నిరాశ చెందాడు. సోమవారం ఉదయం కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి క్షేమ సమాచారాలు తెలుసుకున్నాడు. అనంతరం స్నేహితులు ఫోన్ చేయగా స్పందనలేకపోవడంతో అతడు నివాసమున్న ఇంటివద్దకు చేరుకున్నారు. పిలిచినా లోపలి నుంచి సమాధానం రాకపోవడంతో కిటికీ ద్వారా చూడగా ఉరివేసుకుని కనిపించాడు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని గదిలో ఉన్న ఫోన్ ద్వారా కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించి ఆత్మహత్య చేసుకున్నట్లు నిర్ధారించుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.



మృతి చెందిన శంకర్

ఈ పాస్ యంత్రాలపై ఎరువుల డీలర్లకు అవగాహన



ఈ - పాస్ యంత్రాలపై ఎరువుల డీలర్లకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ శివకుమార్

గంగవరం: మండలంలోని ఎరువుల డీలర్లకు ఈ - పాస్ యంత్రాలపై సోమవారం పుంగనూరు ఏడీఏ శివకుమార్ అవగాహన కల్పించారు. వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇకపై రైతులు ఎరువులు కొనుగోలు చేసేందుకు ఆధార్‌కార్డుతో దుకాణాలకు వెళ్లాలని, బయోమెట్రిక్ యంత్రంతో వేలిముద్రలు వేసిన వెంటనే రైతుల వివరాలు కనిపిస్తాయన్నారు. అప్పుడు రైతులు తమకు అవసరమైన ఎరువులను డీలర్లకు తెలిపితే డీలర్లు ఎరువులు అందించి రసీదు ఇస్తారన్నారు. రసీదు తీసుకోకుండా ఎరువులు కొనుగోలు చేయరాదన్నారు. సింగిల్ విండో కార్యాలయంలో ఈ- పాస్ యంత్రం ద్వారా ఎరువులను ఇప్పించారు. కార్యక్రమంలో ఏవో గీతాకుమారి, సింగిల్ విండో కార్యదర్శి జయప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

డీబీటీ విధానంలో ఎరువుల పంపిణీ

పెద్దపంజాణి: మండల కేంద్రం పెద్దపంజాణిలో సోమవారం డీబీటీ విధానం ద్వారా ఎరువుల నిల్వ నమోదు, రైతులకు ఆధార్ ఆధారిత ద్వారా ఎరువుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వ్యవసాయ శాఖ ఏడీఏ శివకుమార్ మాట్లాడుతూ రైతులు తమ ఆధార్ వేలిముద్ర ద్వారా ఎరువులు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎంఏవో పరమేశ్వరి, ఎరువుల డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురం ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి

పలమనేరు/బంగారుపాళ్యం/పెద్ద పంజాణి: నాగలాపురం తహసీల్దార్‌పై కేసు నమోదు చేసిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పలమనేరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ అధికారులు, సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. సోమవారం భోజన విరామ సమయంలో రెవెన్యూ ఉద్యోగులు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులుతో పాటు రెవెన్యూ అధికారులు, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు, సిబ్బంది పాల్గొన్నారు. ● నాగళాపురం తహసీల్దార్‌పై కేసు నమోదు చేసిన ఎస్ఐ మునస్వామిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బంగారుపాళ్యం తహసీల్దార్ మురళీ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. వీఆర్‌వోల సంఘ అధ్యక్షుడు దయానంద్, వీఆర్‌వోలు ఉమాశంకర్, సిద్దేశ్వర్, వెంకటేష్, ఆర్ఐలు మధుసూదన్ నాయుడు, శివకుమార్, సర్వేయర్ భానుమతి, సిబ్బంది పాల్గొన్నారు. ● పెద్దపంజాణి రెవెన్యూ కారాలయం ఎదుట తహసీల్దార్ సురేంద్రబాబు, రెవెన్యూ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు. నాగళాపురం ఎస్ఐ అక్కడి మండల మేజిస్ట్రేట్‌పై ఎఫ్ఐఆర్ నమోదును నిరసిస్తూ, ఎస్ఐపై చర్య తీసుకోవాలని కోరుతూ భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఎస్ఐపై చర్యలు తీసుకోని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.



పలమనేరు రెవెన్యూ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న తహసీల్దార్, సిబ్బంది

విద్యార్థులకు కంటి, దంత పరీక్షలు

గంగవరం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ప్రైవేటు వైద్యులు ఉచితంగా కంటి, దంత పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో శాంతకుమారి, డాక్టర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల వైద్యం కోసం రూ.3వేల వితరణ

బైరెడ్డిపల్లె: అనారోగ్యంతో బాధపడుతున్న బైరెడ్డిపల్లెలోని టైలర్ ఆనంద్ కుమారులు సాయిహేమంత్ (7), దినేష్‌కుమార్ (2), వైద్యం కోసం బైరెడ్డిపల్లె విశ్వబ్రాహ్మణ సేవా సంఘం తరపున అధ్యక్షుడు చెంగాచారి సోమవారం రూ.3వేలు చిన్నారుల తండ్రి ఆనంద్‌కు వితరణగా అందజేశారు. విశ్వ బ్రాహ్మణ సంఘ సభ్యులకు ఆనంద్ కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా సినీ నటుడు సుమన్ జన్మదిన వేడుకలు



కేక్‌ను కట్ చేస్తున్న గౌడ సంఘ నాయకులు

బంగారుపాళ్యం: సినీ నటుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గీత కార్మికుల సంఘ గౌరవాధ్యక్షుడు సుమన్ జన్మదిన వేడుకలను వజ్రాలపురం బోయకొండ గంగమ్మ ఆలయంలో రాష్ట్ర గౌడ సంఘ కార్యదర్శి బూసా నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భారీ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ గీత కార్పొరేషన్ డైరెక్టర్ మహేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన గౌడ్, మాజీ ఎంపీటీసీ లోకనాథం గౌడ్, జిల్లా గౌడ యువత కార్యదర్శి లేబాకుల మురళీగౌడ్, చిత్తూరు నగర గౌడ సంఘ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు దీనదయాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పశువులు తరలిస్తున్న లారీల పట్టివేత



పశువులను తరలిస్తూ పట్టుబడిన లారీలు

పలమనేరు: అనంతపురం నుంచి తమిళనాడుకు అక్రమంగా పశువులను తరలిస్తున్న రెండు లారీలను గోగా ఫౌండేషన్ సభ్యురాలు చంద్రాణి పట్టుకొని పలమనేరు పోలీసులకు అప్పగించారు. పట్టుబడిన రెండు లారీల్లో 20 పశువులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి పశువులను తిరుపతి గోశాలకు పంపినట్లు ఏఎస్ఐ జేపీరావు తెలిపారు.

సినిమా గైడ్

పద్మశ్రీ ఎ/సి	అర్జున్‌రెడ్డి
వి.వి.మహల్	వివేకం
మంజునాథ	జయ జానకి నాయక
రంగమహల్	విఐపి 2

కరీముల్లాకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

గుడుపల్లె : ద్రావిడ వర్సిటీ వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ కరీముల్లా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు.వ్యాయామ విద్యాలో పరిశోధనాత్మక సేవలు అందించినందుకు ఫిజికల్ ఎడ్యూకేషనX ఫౌండేషనX ఆఫ్ ఇండియా ఈ నెల 23న ఢిల్లీలో ఈ అవార్డును ప్రదానం చేసినట్లు ఆయన తెలిపారు.ఆయనను వీసీ సత్యనారాయణ, రెక్టార్ బాలసుబ్ర మణియనX , రిజిస్ట్రార్ తిరుపతిరావు, అకడమిక్ డీనX పెంచలయ్య అభినందించారు.


అవార్డు అందుకుంటున్న కరీముల్లా

టీడీపీ పాలనలోనే గ్రామాభివృద్ధి


కార్యక్రమంలో పాల్గొన్న మహాదేవి తదితరులు

రామకుప్పం : ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ పాలనలోనే రాష్ట్రంలో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని మండల సర్పంచX ల సంఘం అధ్యక్షురాలు మహాదేవి, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా నేత జయశంఖర్ పేర్కొన్నారు. సోమవారం వారు ఉన్సిగానిపల్లె పంచాయతీ పెద్దగానూరులో సిమెంటు రోడ్ల నిర్మాణ పనుల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్సిగానిపల్లె పంచాయతీలోని గోవిందపల్లె, జంపూరు, పెద్దగానూరు గ్రామాల్లో రూ.43 లక్షలతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచX ఆండాలమ్మ, టీడీపీ నేతలు సులోచనమ్మ, జయప్రకాశX , మణేష్, మహేంద్రనాయుడు, ఆనందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో విజయంతో టీడీపీ నేతల విజయోత్సవాలు





మల్లానూరు, డీకెపల్లె, బెగ్గిలపల్లె, రామకుప్పంలలో విజయోత్సవాలు నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు

కుప్పం రూరల్ / గుడుపల్లె / రామకుప్పం / శాంతిపురం : నంద్యాలలో జరిగిన ఉప ఉన్నికల్లో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందారెడ్డి అఖండ మెజారిటీతో గెలుపొందడంతో సోమవారం అన్ని మండలాల్లో టీడీపీ నేతలు విజయోత్సవాలు జరుపుకున్నారు. స్వీట్లు పంచి, ర్యాలీలు నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో కూడా టీడీపీ విజయం సాధిస్తుందనడానికి ఇదే నిదర్శనమని పలువురు నేతలు పేర్కొన్నారు. ● కుప్పం మండలం మల్లానూరులో జరిగిన వేడుకల్లో ఎంపీపీ సాంబశివం, సర్పంచX రామచంద్ర, దళవాయి కొత్తపల్లెలో సర్పంచX మణి, ఎంపీటీసీ కస్తూరీవేలు ఆధ్వర్యంలో ఆలయాల్లో పూజలు చేశారు. టీఎనX ఎస్ఎఫ్ నాయకులు మునెప్ప, ముఖేష్, సతీష్ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి ర్యాలీ చేపట్టారు. టీడీపీ నేత ప్రేమ్‌కుమార్, ఎంపీటీసీ విభూషణ్, తదితరులు పాల్గొన్నారు. ● గుడుపల్లె మండలంలో టీడీపీ నేతలు భారీ ఎత్తున బాణాసంచా పేల్చి హోరెత్తించారు. 2019లో జరిగే ఎన్నికల్లో టీడీపీ విజయ ఢంకా మోగించి చంద్రబాబు మళ్ళీ సీఎంగా అధికారం చేపడతారని వారు పేర్కొన్నారు. పార్టీ సీనియర్ నాయకులు పీఏసీఎస్ చైర్మనX చిన్నప్ప, జడ్పీటీసీ బేటప్ప, హేమాంబర్‌గౌడు, రెస్కో డైరెక్టర్ గోవిందస్వామి, సర్పంచX లు సుబ్రహ్మణ్యం, కృష్ణయ్య, వరదప్ప, తదితరులు పాల్గొన్నారు. ● రామకుప్పంలో టీడీపీ మండలాధ్యక్షుడు ఆంజినేయరెడ్డి, పత్ర నారాయణచారి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఉబేదుల్లా, జయశంఖర్, మహ్మద్‌రఫి, విజయ్‌రెడ్డి, శంకర, నాగభూషణం, ఆనందరెడ్డి, సలాం, రమేష్, రామకృష్ణప్ప, ఆనందగౌడు, రాజారాం, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.● శాంతిపురం మండలంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు మండల సచివాలయం నుంచి కెజీఎఫ్ బస్టాండు సర్కిల్ వరకు బాణా సంచా పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మనX చలపతిస్వామి, ఎంపీపీ పుష్ప, వైస్ ఎంపీపీ ఉదయకుమార్, ఏఎంసీ వైస్ చైర్మనX నాగరాజు, టీడీపీ నేతలు జయరాంరెడ్డి, విశ్వనాథ్ నాయుడు, విజయ్‌కుమార్, లోకేశX , దాము, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉలవల కోసం ఎండలో రైతుల పడిగాపులు

కుప్పం రూరల్ : కుప్పం మండలంలోని రైతులు ప్రభుత్వం ఇస్తున్న ఉచిత ఉలవల కోసం సోమవారం ఉదయం నుంచి సాయంత్రం దాకా ఎండలోనే నిరీక్షించారు. మండలంలోని రైతులకు ప్రభుత్వం 1,700 క్వింటాళ్ళ ఉలవలను వంద శాతం సబ్సిడీతో అందిస్తోంది. వాటిని స్థానిక వ్యవసాయ కార్యాలయంలోని వ్యవసాయ బహుళ విస్తరణాధికారి మురుగేష్ ఒకే ఒక్క ట్యాబ్ ద్వారా రైతుల వద్ద వేలిముద్రలను సేకరించి ఉలవలను పంపిణీ చేస్తున్నారు. దీంతో ఉదయం 6 నుంచి సాయంత్రం 5:45 గంటల వరకు క్యూలోనే నిలబడాల్సి వచ్చిందని వృద్ధ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యాలంలో బహుళ విస్తరణాధికారులు ఐదుగురు ఉన్నారని, వారికి కూడా ట్యాబ్‌ల ఏర్పాటు చేసి, వేలిముద్రలు సేకరించి ఉలవలు పంపిణీ చేస్తే రైతులకు సులువుగా అందుతాయని మండల సర్పంచX లు, ఎంపీటీసీలు పేర్కొంటున్నారు. ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.


ఉలవల కోసం క్యూకట్టిన రైతన్నలు

ద్రావిడ వర్సిటీ బోధనేతర సిబ్బంది నిరసన


నిరసనలో పాల్గొన్న బోధనేతర సిబ్బంది

గుడుపల్లె : తమ సమస్యలను పరిష్కరించాలంటూ ద్రావిడ విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బంది నిరసన తెలిపారు.సోమవారం ఉదయం మెయినX గేట్ వద్ద గుమికూడిన బోధనేతర సిబ్బంది సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న 290మంది బోధనేతర సిబ్బందికి టైంస్కేల్ ఇచ్చి, ఎనX ఎంఆర్‌లుగా గుర్తించాలన్నారు. ద్రావిడ వర్సిటీ అధికారులు తమ న్యాయమైన కోరికలు తీర్చకపోతే నిరసన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, హెచX పీ నారాయణ, త్యాగరాజులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' వీధి భాగోతం..!

పనిదగ్గరుండాల్సిన బోర్డులు రోడ్డుపాలు

కుప్పం: అసలు ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయో లేదో కానీ.. జరిగినట్లుగా రాయించిన బోర్డులు మాత్రం కనిపిస్తున్నాయి. అదీ పని దగ్గర కాదు.. రోడ్డుపక్కన, పంచాయతీ కార్యాలయాల బయట మురుగుకాలువల చెంత. అవి కూడా తాజా పనులకు సంబంధించివని కాదు సుమా... మూడేళ్ల క్రితం జరిగిన పనులకు తాజాగా రాయించనవి కావడం విశేషం. కుప్పంలో సాక్షాత్కరిస్తున్న ఈ బోర్డుల వివరాల్లోకి వెళితే... జాతీయ ఉపాధి హామీ పథకం పనుల అభివృద్ధిలో కుప్పం జిల్లాలోనే అగ్రస్థానాల్లో ఉంటూ వస్తోంది. ఒకటో, రెండో పంచాయతీలకు 'ఉత్తమ' అవార్డులు కూడా వచ్చాయి. క్షేత్రస్థాయి వాస్తవాలు చూస్తే ఇందుకు విరుద్ధంగా కనిపిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏం పనులు జరుగుతున్నాయో, అసలు జరుగుతున్నాయో లేదో, జరిగితే నిబంధనల ప్రకారం ఉంటున్నాయో లేదో చూసే దిక్కే లేకుండా పోయారు. అదేమంటే.. బిల్లులు వచ్చి మూడునాలుగు నెలలు గడిచిపోయాయని సమర్థించుకుంటున్నారు. సాంకేతిక పద్ధతుల ప్రకారం పనులు జరగకపోవడంతో ఉపాధి పనులకు బిల్లులు చేసుకునే అర్హత కూడా ఉండడంలేదని తెలుస్తోంది. కాగా, ఉపాధి పనులు జరిగిన చోట సంబంధిత వివరాలతో కూడిన బోర్డులు రాయించి ఉంచుతున్నారా లేదా అన్నది ప్రధాన అంశం. ఎక్కడో ఒకటి రెండుచోట్ల తప్ప దాదాపు 99.9 శాతం పనులవద్ద వివరాలను తెలిపే బోర్డులు ఉండడమేలేదు. అసలు అది వాటర్‌షెడ్డా, ఉపాధి పనా, హార్టికల్చర్ పనా, వ్యవసాయ శాఖ పరిధిలోదా అని చూసేవారికి ఏమాత్రం తెలియడంలేదు. ఆయా పనుల రూపురేఖలు కూడా మారిపోయాయని ప్రజలు పేర్కొంటున్నారు. మండలంలో జరిగిన దాదాపు ఏ ఉపాధి పని వద్దా సంబంధిత వివరాలతో కూడిన బోర్డులు ఉంచడం లేదు. కుప్పానికి కూతవేటు దూరంలో ఉన్న చెక్కుతనత్తం పంచాయతీ కార్యాలయ భవనం రోడ్డువారనే ఉంది.ఈ భవనం దాదాపు ఎప్పుడూ మూతపడే దర్శనమిస్తుంది. ఈ భవనం ప్రహరీకి ఆనుకుని,రోడ్డు వారగా వివిధ ఉపాధి హామీ పనులకు సంబంధించిన వివరాలతో కూడిన బోర్డులు నిలబెట్టారు. ఈ బోర్డుల్లోని పనులు 2017లో జరుగుతున్న పనుల వివరాలు కాదు. అవి మూడేళ్ల క్రితం అంటే 2014లో జరిగిన పనులకు సంబంధించిన వివరాలతో కూడిన బోర్డులు. అవీ ఒకటీ రెండూ కాదు.. కనీసం 15 నుంచి 20 బోర్డులు వరకూ ఆ ప్రహరీ గేటుకు ఆనుకుని దర్శనమిస్తున్నాయి. అన్ని బోర్డుల అగ్రభాగాన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనే రాసుంది. పనులు మాత్రం ఉద్యాన, వ్యవసాయ, పంచాయతీరాజ్ తదితర శాఖలకు సంబంధించి ఉపాధి భాగస్వామ్యంతో జరిగినవే. ఈ అభివృద్ధి పనుల్లో కనిష్ఠంగా రూ.40 వేల నుంచి గరిష్ఠంగా రూ.2 లక్షల దాకా చేసినవీ ఉన్నాయి. ఇంకో విశేషమేమిటంటే.. ఈబోర్డుల్లో పేర్కొన్న సంవత్సరమైతే 2014 కానీ, రాసిన రాతలు మాత్రం తాజావే. అంటే మూడేళ్లక్రితం చేసిన అభివృద్ధి పనుల వివరాలు ఇప్పుడు అధికారులు జన సామాన్యానికి వెల్లడి చేస్తున్నారన్నమాట. కనీసం రాసిన బోర్డులను ఆయా పనులవద్దకు చేర్చారా అంటే, అదీ లేదు. ఒకవేళ ఆయా పనులు నాసిరకం కావడంవల్ల కనిపించకుండా పోయాయో, లేక రికార్డుల్లో మాత్రం ఉండి క్షేత్ర స్థాయిలో వీరికి ఆనవాళ్లు చిక్కలేదో ఏమో కానీ రాయించిన బోర్డులు మాత్రం పంచాయతీ భవనం వద్దే దిష్టిబొమ్మల్లా నిలిచి ఉపాధి పనుల్లో నెలకొన్న నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తున్నాయి.


చెక్కునత్తం పంచాయతీ భవనం వద్ద ఉన్న 'ఉపాధి' వివరాల బోర్డులు

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

గుడుపల్లె : ప్రభుత్వ సంస్థల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, దినసరి కూలీలుగా పనిచేస్తున్న వారందరికీ సమాన వేతనం కల్పించాలని అఖిల విశ్వవిద్యాలయాల ఎంప్లాయీస్ యూనియనX (ఏయుఈడబ్ల్యూయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏవీ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం బోధనేతర సిబ్బంది సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన బోధనేతర సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుప్రీంకోర్టు గత నవంబర్‌లో ఉద్యోగుల పనికి సమానంగా వేతనం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించిందని గుర్తు చేశారు. దీనిని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వ సంస్థల్లో ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలో అక్రమ మార్గంలో ఉద్యోగాలు పొందిన 34 మంది క్రమబద్ధీకరణకు ముందే మిగిలిన 291 మంది బోధనేతర సిబ్బందికి న్యాయం చేయాలన్నారు.

సీఎం చంద్రబాబు చొరవ తీసుకుని సమస్యలను పరిష్కరించా లని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

రామకుప్పం పంచాయతీ భవననిర్మాణ పనులు ప్రారంభం

రామకుప్పం : మండల కేంద్రంలోని పంచాయతీ బస్టాండు స్థలంలో రూ.15 లక్షల నిధులతో పంచాయతీ నూతన భవన నిర్మాణం చేపడుతున్నట్టు సర్పంచX షకీలాబీ ఉబేదుల్లా తెలిపారు. ఆమేరకు సోమవారం సర్పంచX స్థానిక నేతలతో కలిసి ఆ స్థలాన్ని చదును చేసే పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచX మాట్లాడుతూ పంచాయతీ స్థలంలో ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించాలన్నారు. జన్మభూమి కమిటీ సభ్యుడు ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

కుప్పంలో సినిమాలు...

శ్రీమహాలక్ష్మి	:	దండుపాళ్యం-2
లక్ష్మీ మూవీలాండ్	:	ఫిదా
ఎస్ఆర్‌ఎం	:	నిన్నుకోరి
మురుగన్	:	మాయామాల్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.

మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.81 కోట్లు

తిరుమల: తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ.2.81 కోట్ల ఆదాయం లభించింది. ఆదివారం వచ్చిన కానుకలను సోమవారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని టీటీడీ అధికారులు ప్రకటించారు. కాగా, టీటీడీ అమలు చేస్తున్న వివిధ పథకాలకు సోమవారం పలువురు దాతలు రూ.12 లక్షలు వితరణ చేశారు. నిత్యాన్న ప్రసాదానికి రూ.11 లక్షలు, ప్రాణదానానికి రూ.లక్ష చొప్పున అందజేశారు.

నేడు జడ్పీలో తెలుగుభాషా దినోత్సవ సభ

చిత్తూరు సిటీ: జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో మంగళవారం ఉదయం 9.30 గంటలకు నిర్వహించనున్న తెలుగుభాషా దినోత్సవ సభను విజయవంతం చేయాలని ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో కలెక్టర్ ప్రద్యుమ్న ముఖ్యఅతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. తమ పరిధిలోని తెలుగుభాషా పండితులు సమావేశానికి హాజరయ్యేలా డీవైఈవోలు, ఎంఈవోలు సమాచారం అందించాలని ఆయన కోరారు.

1న ఇసుజు పరిశ్రమలో ఇంటర్వ్యూలు

శ్రీసిటీ (వరదయ్యపాళెం): శ్రీసిటీలోని ఇసుజు పరిశ్రమలో ట్రైనీ ఉద్యోగాలకు సెప్టంబర్ 1న శ్రీసిటీ బిజినెస్ స్కూల్ ఆవరణలో ఇంటర్వ్యూలను నిర్వహించనున్నట్టు శ్రీసిటీ హెచ్‌ఆర్ మేనేజర్ శివకుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇటీవల కాలంలో మెకానికల్, ఆటోమొబైల్, ఈఈఈ, కెమికల్, మెకానికల్ డిప్లమా పొంది, 18-22 మధ్య వయస్సు కల్గిన వారు అర్హులన్నారు. ఎంపికైన వారికి నెలకు రూ.10 వేల జీతం, సబ్సిడీతో భోజన, బస వసతులను కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు.

మార్కెట్ ధరలు

తిరుపతి బులియన్

24 క్యారెట్ల అపరంజి	**బంగారు**
10గ్రాముల ధర	రూ.30,200
22 క్యారెట్ల ఆర్నమెంటు	**బంగారు**
గ్రాము ధర	రూ.2,795
రిటైల్ వెండి గ్రాము ధర	రూ.42.20

మదనపల్లెలో

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	350.00
గరిష్ఠం	422.10
సగటు	398.59

టమోటా ధరలు

మొదటి రకం	
కనిష్ఠం	22.00
గరిష్ఠం	34.00
రెండో రకం	
కనిష్ఠం	10.00
గరిష్ఠం	20.00



కోడిగుడ్లు (నెక్)

రైతు గేటు ధర-చిత్తూరు (వందగుడ్లు)	365.00
చెన్నై	: 372.00

గిరిజనులకు ఆర్థిక చేయూత

ఎన్ఎస్‌టీఎఫ్‌డీసీ ద్వారా 150 యూనిట్ల మంజూరు - రేపటితో దరఖాస్తులకు ఆఖరి గడువు

చిత్తూరు రూరల్: గిరిజనులు ఆర్థికంగా, సామాజికం గా ఎదిగేలా చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. నిన్నటి వరకు చిరు వ్యాపారాలు, పాడిఆవులు, గొర్రెల పెంపకానికి ఎస్టీలకు రుణాలను మంజూరు చేసింది. ప్రస్తుతం ఎన్ ఎస్‌టీఎఫ్‌డీసీ(నేషనల్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) ద్వారా రూ.20 లక్షల విలువైన యూనిట్లను మంజూరు చేస్తోంది. ఈ ఏడాది జిల్లాలో 150 మంది ఎస్టీలకు ఈ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయనున్నారు. అర్హులు బుధవారం లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

2017-18 ఆర్థిక సంవత్సరంలో గిరిజనుల స్వయం ఉపాధి లక్ష్యంగా ఎన్ ఎస్‌టీఎఫ్‌డీసీ సాయం అందజేస్తోంది. యానాదులు, ఎస్టీలైన దివ్యాంగులు, వితంతువులు, వెట్టిచాకిరీ, హెచ్‌ఐవీ బాధితులు(కలెక్టర్ ధ్రువీకరణ పత్రం కలిగిన), నిరక్ష్యరాసులైన మహిళలకు రుణాల మంజూరులో ప్రాధాన్యత ఉంటుంది. కాగా, 90 శాతం లేదా లక్షకు మించకుండా సబ్సిడీ ఉంటుంది. యూనిట్ విలువలో సబ్సిడీ పోను మిగిలిన మొత్తాన్ని వాయిదాల పద్ధతిన ప్రభుత్వం విడుదల చేస్తుంది. అనంతరం ఆదాయానికి అనుగుణంగా లబ్ధిదారులు నిర్దేశిత వాయిదాలను చెల్లించాల్సి ఉంటుంది. కాగా, బ్యాంకులతో సంబంధం లేకుండా గిరిజన సంక్షేమశాఖ నేరుగా రుణాలను మంజూరు చేయడం విశేషం.

యూనిట్ల వివరాలివీ..

ఎన్ ఎస్‌టీఎఫ్‌డీసీ ద్వారా జిల్లాకు ప్రభుత్వం 150 యూనిట్లను కేటాయించింది. 20 ఇన్నోవాలు, డ్రైవర్ కం కార్ల పథకం కింద 10, ప్యాసింజర్ ఆటోలు 9, లగేజీ ఆటోలు 9, సెవెన్ సీటర్ ఆటోలు 7, డీటీపీ, జిరాక్స్, స్క్రీన్‌ప్రింటింగ్ 11, ఇంటర్నెట్, మీసేవ కేంద్రం 11, ఇటుకల తయారీ యూనిట్ 10, కాంక్రీట్ మిక్చర్ యూనిట్ 6, సెల్‌పాయింట్ 12, టెంట్ హౌస్ 8, వీడియో అండ్ ఫొటోగ్రఫీ 6, పవర్‌టిల్లర్స్ 6, ట్రాక్టర్, టిల్లర్స్ 6, డెయిరీ 19 యూనిట్లు మంజూరయ్యాయి.

వీరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి..

సబ్సిడీ రుణ యూనిట్లకు దరఖాస్తులు చేసుకునే గ్రామీణప్రాంత ఎస్టీల సంవత్సరాదాయం రూ.81వేలు, పట్టణ, నగరప్రాంతవాసులకు రూ.1.04 లక్షలు ఉండాలి. 18-45 ఏళ్లుండి గతంలో రుణాల పొంది ఉండరాదు. 10వతరగతి పాస్ లేదా ఫెయిల్ అయిన వారు అర్హులు. పదోతరగతి పాసై సాంకేతిక విద్యార్హత కలిగిన ఉన్న, రవాణా రంగంలో బ్యాడ్జితో కూడిన లైసెన్స్ కలిగిన వారికి ప్రాధాన్యం ఉంటుంది. రవాణారంగ యూనిట్లకు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. లబ్ధిదారులు ఆధార్, పాన్‌కార్డు, తెల్లరేషన్‌కార్డు జిరాక్స్, కుల, ఆదాయం, విద్యార్హతల ధృవీకరణ పత్రాలను దరఖాస్తులకు జతచేయాలి. వీటిని బుధవారంలోగా కలెక్టరేట్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయానికి పంపాల్సి ఉంది. ఎంపీడీవో, మెప్మా, మున్సిపాలిటీ, డీఆర్‌డీఏ ఏపీవోల వద్ద దరఖాస్తులను పొందవచ్చు.

నంద్యాల గెలుపుతో టీడీపీ సంబరాలు

కేవీబీపురం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం సాధించడంతో కేవీబీపురంలో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసే ప్రజలు టీడీపీని గెలిపించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అలుపెరగకుండా రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే 2019 ఎన్నికల్లో కూడా టీడీపీయే విజయం సాధిస్తుందన్నారు.మండల టీడీపీ అధ్యక్షుడు మునస్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కేవీబీపురంలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

ఆన్ లైన్ మట్కా జూదరుల గుట్టు రట్టు

49మంది అరెస్ట్ -నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం

మదనపల్లె అర్బన్: ఆన్ లైన్ మట్కా పేరుతో జనాలను మోసం చేస్తూ..జేబులు నింపుకుంటున్న ఓ ముఠా గుట్టును మదనపల్లె పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో 49మందిని అరెస్ట్ చేసి నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ కె.చౌడేశ్వరి తెలిపారు. సోమవారం మదనపల్లె వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మదనపల్లె పట్టణం నీరుగట్టువారిపల్లెకు చెందిన డి.కృష్ణయ్య, బి.వెంకట్రమణ, టి.రవికుమార్, కె.నాగార్జున, ఎమ్.రామాంజులు, ఎమ్.బాలసుబ్రహ్మణ్యం అనే ఆరుగురు కొద్దిరోజులు గా ఒడిశా చెందిన కపిల్ సత్తా మట్కా కంపెనీ నుంచి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని, అందుకు సంబంధించి తమ వద్ద ప్రత్యేక యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ ఉన్నాయంటూ జనాలను నమ్మించారు. మావద్ద ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకుని డబ్బుకట్టి ఆన్ లైన్ మాట్కా ఆడితే తక్కువ రోజుల్లోనే ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని ఆశ పుట్టించారు. గెలిచిన డబ్బులో తాము పదిశాతం కమీషన్ తీసుకుని మిగిలిన డబ్బును గెలిచి న వారికి ఇస్తామని నమ్మించారు ఇలా చాలామంది వీరి మాటలు నమ్మి వేలాది రుపాయలు పోగొట్టుకుని, చివరికి అప్పులపాలయ్యారు. మోసపోయిన ఒకరిద్దరు వన్ టౌన్ , టూటౌన్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పట్టణ సీఐ నిరంజన్ కుమార్ రెండు రోజుల కిందట తమ సిబ్బందితో కలసి నీరుగట్టువారిపల్లెలోని ఆన్ లైన్ మట్కా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నిర్వాహకులతో సహా 49మందిని అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. వారిని అరెస్ట్ చేసి వారినుంచి 17సెల్‌ఫోన్లు, రూ.17వేలు నగదు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరిచినట్లు డీఎస్పీ చెప్పారు. ఈ ఆన్ లైన్ మట్కా జూదం దేశవ్యాప్తంగా మొత్తం 14రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఒక్క మదనపల్లెలోనే 86మంది ఉన్నట్లు వివరించారు. కాగా వన్ టౌన్ పరిధిలో 19మంది, టూటౌన్ పరిధిలో 30మందిని అరెస్ట్ చేశామని, మిగిలిన వారు పరారీలో ఉన్నట్లు పోలీసులు చెప్పారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో ఎక్కువగా చేనేత కార్మికులు, పీజీ విద్యార్థులు, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారు.



అరెస్ట్ చేసిన నిందితులతో డీఎస్పీ చౌడేశ్వరి

సంక్రాంతికి చంద్రన్న కానుక

నెరవేరనున్న తిరుపతివాసుల సొంతింటి కల

కొత్తూరులో మరో 20 ఎకరాల కేటాయింపు

తిరుపతి నగరం: తిరుపతి ప్రజల సొంతింటి కలను ప్రభుత్వం సాకారం చేయనుంది. పదివేలకు పైగా గృహాలను నిర్మించడమే లక్ష్యంగా నిర్దేశించుకున్న సర్కార్.. సంక్రాంతికి అందులో సగమైనా కానుకగా ఇచ్చేందుకు ప్రణాళికలను సిద్ధం చేసింది. దామినేడు, అవిలాల ప్రాంతాల్లో అసంపూర్తిగా ఉన్న ఆరువేల గృహాలను డిసెంబర్ నాటికి పూర్తి చేయనుంది. తాజాగా అందరికీ ఇల్లు పథకం కింద మరో ఆరువేల గృహాలను నిర్మించడానికి తిరుచానూరు సమీపంలోని కొత్తూరు వద్ద 20 ఎకరాలను కేటాయించింది. ఇక దరఖాస్తు చేయడమే ఆలస్యమంటోంది యంత్రాంగం.

2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహాలకు శ్రీకారం చుట్టింది. తిరుపతిని జవహర్‌లాల్ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ కింద ఎంపిక చేయడంతో దామినీడు, అవిలాల, తనపల్లెలో 160 కోట్ల రూపాయల అంచనాలతో 7,416 గృహ సముదాయాలను నిర్మించేందుకు నాటి ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి. ఆరంభంలో పనులు వేగవంతంగా, సజావుగానే జరిగాయి. రెండు విడతలగా 528 గృహాలను లబ్ధిదారులకు కేటాయించారు. క్రమేణా నిధుల కొరత తలెత్తింది. సక్రమంగా బిల్లులు చెల్లించక చేతులెత్తేయడంతో కాంట్రాక్టర్లు మరో మార్గం లేక కాంట్రాక్ట్ పనుల నుంచి వైదొలిగాల్సి వచ్చింది. దీని ఫలితంగా 2007లో ఎక్కడి పనులు అక్కడే అర్ధాంతరంగా ఆగిపోయాయి.

◆ చంద్రబాబు దృష్టిలో పడ్డాకేపురోగతి...

ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలను చేపట్టడంతో ఇందిరమ్మ గృహాలకు పురోగతి లభించింది. నూతయాభై అడుగుల ప్రధాన బైపాస్ రోడ్డును ఆనుకుని సుమారు ఏడు వేల గృహనిర్మాణ పనులు ఆగిపోవడాన్ని గుర్తించిన చంద్రబాబు అపరిష్కృత నిర్మాణాలను పూర్తి చేయాలని నిర్ణయించారు. పదేళ్లతో పోల్చితే నిర్మాణ వ్యయం పెరగడంతో గృహ నిర్మాణ పనులకు మరో వంద కోట్ల రూపాయలు కేటాయించాల్సి వచ్చింది. కార్పొరేట్ సంస్థకు ఈ పనులను పూర్తి చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఈ క్రమంలో పనులు వేగం పుంజుకున్నాయి. గతనెల్లో 504 గృహాలను పూర్తి చేసింది. వచ్చేనెల్లో మరో 1,700 గృహాలను, అక్టోబర్‌లో 1,800, నవంబర్‌లో 1,700 డిసెంబర్ నెలాఖరుకు మిగిలిన గృహాలను దశలవారీగా పూర్తి చేసేలా యంత్రాంగం లక్ష్యం నిర్దేశించింది. సంక్రాంతిలోపు లబ్ధిదారులకు కానుకగా ఇవ్వాలని నిర్ణయించింది.



అవిలాలలోని గృహనిర్మాణ సముదాయం

ఇక ఆన్‌లైన్ చేస్తాం...

అందరికీ ఇళ్ల పథకం కింద ఆన్‌లైన్‌లోనే దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని కమిషనర్ హరికిరణ్ తెలిపారు. దామినీడు, అవిలాల, తనపల్లె ప్రాంతాల్లో నిర్మితమవుతున్న గృహాల వివరాలను కూడా ఆన్‌లైన్ చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. నగరపాలక సంస్థ వెబ్‌సైట్‌లో ఇందుకు సంబంధించిన వివరాలను అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపడతామని కమిషనర్ పేర్కొన్నారు.

◆ ఐదు వేల మంది అర్హుల గుర్తింపు

ఐదు వేల మంది అర్హులను గుర్తించేందుకు ప్రస్తుత యంత్రాంగం భారీ కసరత్తు చేసింది. 2009లో అనర్హులు సైతం గృహ పథకాల కింద దరఖాస్తులు ఇచ్చినట్టు గుర్తించడంతో అనర్హులను ఏరివేసింది. ప్రభుత్వ రెవెన్యూ, సర్వే విభాగం, నగరపాలక సంస్థ సిబ్బంది, గృహ నిర్మాణ సంస్థలతో కూడిన బృందం ఈ సర్వే నిర్వహించింది. జన్మభూమి కార్యక్రమం ద్వారా మరో ఎనిమిది వేల వరకు దరఖాస్తులు అందడంతో వీటిపై దృష్టి పెట్టింది.

◆ గృహాల కేటాయింపు ఇలా....

లబ్ధిదారులకు గృహాలను లాటరీ విధానంలో యంత్రాంగం కేటాయిస్తోంది. అర్హులుగా గుర్తించిన ఐదు వేల మందిలో వెయ్యి మంది గృహ ప్రవేశం చేయడంతో మిగిలిన గృహాల కేటాయింపుపై కసరత్తు చేస్తోంది. లబ్ధిదారుల కనీస వాటా కింద అప్పట్లో 14 వేల రూపాయలు లేదా ఆపై చెల్లించి, ఇందిరమ్మ గృహాలు పొందడానికి అర్హులుగా నమోదు చేయించుకున్నారు. బ్యాంక్ ఖాతాల్లో లబ్ధిదారులు జమ చేయడంతో ఆ సొమ్మును గృహ నిర్మాణ పనులకు యంత్రాంగం వినియోగించింది. అప్పట్లో చాలామంది దరఖాస్తు చేసుకున్నా... కనీస వాటా కింద 14 వేల రూపాయలు చెల్లించలేదని యంత్రాంగం చెబుతోంది. ఈ కారణం చేత ముందుగా 14 వేల రూపాయల వాటాను చెల్లించిన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో కేటాయిస్తున్నట్టు స్పష్టం చేస్తోంది. వాటా సొమ్మును చెల్లించిన వారి సెల్‌ఫోన్ నెంబర్ల ఆధారంగా నగర కార్యాలయానికి ముందస్తు సమాచారంతో రప్పించి, లాటరీ విధానంలో కేటాయిస్తున్నట్టు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరికిరణ్ స్పష్టం చేస్తున్నారు. ఉదాహరణకు వంద గృహాల నిర్మాణం పూర్తయిందనుకుంటే...ముందస్తు వాటా చెల్లించిన లబ్ధిదారులందరికీ ఆహ్వానం లభిస్తుంది. మిగిలిన వారికి తదుపరి దశలో గృహాలను కేటాయించే విధానాన్ని అనుసరిస్తున్నారు.

◆ కొత్తూరులో 20 ఎకరాల స్థలం

అందరికీ ఇళ్ల పథకం కింద సామాన్యులకూ సొంత ఇళ్లను నిర్మించి ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అపార్ట్‌మెంట్ తరహా సింగిల్ బెడ్ రూమ్ ఫ్లాట్లను నిర్మించడానికి వీలుగా తిరుచానూరు సమీపంలోని కొత్తూరు వద్ద 20 ఎకరాల భూములను ప్రభుత్వం కేటాయించింది. అందరికీ ఇళ్ల పథకం కింద ఇదివరకే చాలామంది ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకున్నారు. సింగిల్ బెడ్ రూమ్ ఫ్లాట్ ఒక్కొక్క యూనిట్‌కి ఆరు లక్షల రూపాయల అంచనా వ్యయంగా అధికారులు నిర్ణయించారు. ఇందులో మూడు లక్షల రూపాయల మేరకు ప్రభుత్వం చెల్లించనుండగా, మిగిలిన మూడు లక్షల రూపాయలను బ్యాంకులు ద్వారా రుణంగా మంజూరు చేస్తాయి.

ఆర్టీసీ పరిరక్షణకు అహర్నిశలు కృషి చేస్తాం

ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య

ఎన్ఎంయూ సమావేశంలో ప్రసంగిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య



తిరుపతి (యశోదనగర్): ఆర్టీసీ పరిరక్షణకు, కార్మికుల సంక్షేమానికి నేషనల్ మజ్దూర్ యూనియన్ అహర్నిశలు కృషి చేస్తుందని ఎన్ఎంయూ రాష్ట్ర అధ్యక్షుడు చల్లా చంద్రయ్య తెలిపారు. సోమవారం ఆర్టీసీ డిపో-1 ఆవరణలో అర్బన్ అధ్యక్షతన జరిగిన ఎన్ఎంయూ స్వర్ణోత్సవ వేడుకల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ 1967లో రామ్మోహన్‌రావు మజ్దూర్ యూనియన్‌ను స్థాపించారని 1974లో ఇది ఎన్ఎంయూగా మార్పు చెందిందన్నారు. ఎన్ఎంయూ 50 వసంతాలు పూర్తి చేసుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. బలమైన నాయకత్వం వల్లనే ఈ మైలురాయిని చేరుకోగలిగామని, ఇందుకు కార్మికుల అండదండలే ప్రధాన కారణమన్నారు. ఆర్టీసీ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉందని, సుమారు రూ.4 వేల కోట్ల వరకు అప్పులున్నాయని ఇటువంటి తరుణంలో సంస్థను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని, ఇది ఎన్ఎంయూతోనే సాధ్యమన్నారు. నెలకు రూ.10 చెల్లింపుతో రూ.10 లక్షల బీమా కార్మికులకు వర్తింపచేయడం ఎన్ఎంయూ ఘనత అని చెప్పుకొచ్చారు. ఎన్ఎంయూ సిద్ధాంతాలు, క్రమశిక్షణకు ఆకర్షితులై ఎంప్లాయీస్ యూనియన్ మాజీ నాయకులు కృష్ణమూర్తి, మురళీధర్, విజయకుమార్, జ్యోతియాదవ్, సురేంద్ర, మరో 200 మంది ఎన్ఎంయూలో చేరారు. వీరిని చంద్రయ్య సాదరంగా ఆహ్వానించారు. ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్ఎం కార్యాలయానికి ఎంతమంది వెళ్లారనేది ముఖ్యం కాదని, ఎన్ని పనులు పూర్తి చేశామనేదే ప్రధానమన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి బీఎస్ బాబు, జిల్లా రీజినల్ సెక్రటరీ రమణరావు, జిల్లా ఛైర్మన్ వెంకటముని, కోశాధికారి బాబురావు, ప్రచార కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, శేఖర్‌బాబు, డిపోల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

● ఆర్ఎంను కలిసిన నూతన కమిటీ

జిల్లా నూతన ప్రాంతీయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుని కార్యవర్గాన్ని ఆర్టీసీ ఆర్ఎం నాగశివుడుకు ఎన్ఎంయూ అధ్యక్షుడు చంద్రయ్య పరిచయం చేశారు. రీజినల్ ఛైర్మన్‌గా జీవీ ముని, రీజినల్ ప్రెసిడెంట్‌గా కె.అర్జున, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అల్లయ్య, చీఫ్ వైస్ ప్రెసిడెంట్లుగా పెరుమాళ్, సత్య, గోవిందు, ఉభాయతుల్లా, రీజినల్ చీఫ్ అడ్వయిజర్లుగా టీఆర్ రెడ్డి, కోటేశ్వరరావు, ఎన్ఎస్ రావు, సుందరరాజ్, జేవీ రెడ్డి, ఎన్వీ రత్నం, టి.కామరాజు, రీజినల్ రీజినల్ సెక్రటరీగా రమణరావు, కోశాధికారిగా వైసీ బాబులను ఎన్నుకున్నారు.

కందులవారిపల్లెలో లడ్డూ రూ.లక్ష

చంద్రగిరి: వినాయక చవితి సందర్భంగా చంద్రగిరి మండలం కందులవారిపల్లెలో ఏర్పాటు చేసిన 32 కిలోల లడ్డూ రూ.1.01 లక్షలు పలికింది. వినాయక విగ్రహం వద్ద స్వామికి నైవేద్యంగా పెట్టిన ఈ లడ్డూకు సోమవారం సాయంత్రం వేలం పాట నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన కనుమూరి గోపాల్‌నాయుడు అత్యధిక మొత్తం పాడి లడ్డూను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్‌నాయుడు, హరిహరచౌదరి, దొరైరాజు, రాజేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

లడ్డూ సొంతం చేసుకున్న కనుమూరి గోపాల్‌నాయుడు



రాష్ట్రపతి పర్యటనకు ఏర్పాట్ల పరిశీలన

తిరుపతి (జీవకోన): రాష్ట్రపతి రామనాథ్‌కోవింద్ పర్యటన సందర్భంగా సోమవారం సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్, కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీదేవి ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్వీ ఆడిటోరియం, పద్మావతి మహిళా వైద్య కళాశాల తదితర ప్రాంతాలను చూశారు. తనపల్లె రోడ్డులోని రామానాయుడు కల్యాణమండపంలో రాష్ట్రపతికి విందు ఏర్పాట్లకు సంబంధించి స్థలాన్ని పరిశీలించారు. తొలిసారిగా తిరుమల, తిరుపతి పర్యటనకు కోవింద్ వస్తున్న నేపథ్యంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేయనున్నట్లు ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీదేవి తెలిపారు. ఆ ప్రాంతంలో పారిశుద్ధ్యం, రోడ్ల మరమ్మతులు త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు.



టీచర్ల వర్క్ అడ్జస్ట్‌మెంట్ వేకన్సీస్ కౌన్సెలింగ్ ఎప్పుడో?

చిత్తూరు సిటీ: రేషనలైజేషన్ ఎఫెక్టుతో జిల్లాలో పోస్టులు రద్దయిన టీచర్లకు వర్క్ అడ్జస్ట్‌మెంట్ వేకన్సీ కింద చేపట్టాల్సిన కౌన్సెలింగ్‌ను ఎప్పుడు నిర్వహిస్తారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మామూలుగా అయితే 29, 30 తేదీల్లో నిర్వహించాలని విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి ఆదేశించారు.ఎక్కడెక్కడ టీచరు పోస్టులు ఖాళీగా ఉన్నాయో, వాటిని కోరుకునేందుకు వెయిటింగ్‌లో ఉన్న టీచర్ల సీనియారిటీ జాబితాను అధికారులు తయారు చేసి కౌన్సెలింగ్‌ను చేపట్టాల్సివుంది.25మంది పీఈటీలు, ఐదుగురు భాషాపండితులు, కౌన్సెలింగ్‌కు గైర్హాజరైన మరో ఐదుగురు వివిధ సబ్జెక్టులకు చెందిన టీచర్లు పోస్టింగుల కోసం ఎదురు చూస్తున్నారు.కాగా మంగళవారం అమరావతిలో అడిషనల్ డీపీసీ (అదనపు శాఖా పదోన్నతుల కమిటీ) సమావేశం జరగనుంది. రాష్ట్ర స్థాయిలో విద్యాశాఖకుచెందిన మరో ఏడుగురు సీనియర్ అధికారులకు పదోన్నతిని కల్పించేందుకు ఈ కమిటీ నిర్ణయించి ప్రభుత్వానికి సిఫారసు చేయనుంది. తొలి దఫా సిఫారసు చేసిన 16 మందిలో మిస్సయిన ఇన్‌చార్జి డీఈవో శామ్యూల్ ఈసారి తన పేరే మొదట వుండడంతో సోమవారం అమరావతికి బయలుదేరి వెళ్లారు.దీంతో మంగళవారం జిల్లాలో నిర్వహించాల్సిన టీచర్ల వర్క్ అడ్జస్ట్‌మెంట్ కౌన్సెలింగ్ వాయిదా పడినట్లు తెలిసింది.

మూషిక వాహనంపై మహా గణపతి

వరసిద్ధుడికి ముక్కంటి ఆలయ పట్టువస్త్రాలు



వరసిద్ధుడికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న శ్రీకాళహస్తి ఆలయ ఈవో, చైర్మన్



ఇరుముడులతో తరలి వస్తున్న భక్తులు

ఐరాల(కాణిపాకం): వరసిద్ధి వినాయక ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామిని మూషిక వాహనంపై వైభవంగా ఊరేగించారు. కార్యక్రమ ఉభయ దారులుగా కాణిపాకం, కాకర్లవారిపల్లె, అగ రంపల్లె, కాణిపాకపట్నం, వడ్రాంపల్లె, కొత్త పల్లె, చినకాంపల్లె, తిరువణంపల్లె విశ్వకర్మ వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. కాగా, ఉదయం ఆలయంలో మూలవిరాట్‌కు అర్చకులు అభిషేకం నిర్వహించారు. రాత్రి ఉభయదారులు ఉభయ వరస తీసుకురాగా, ఆలయ అలంకార మండలంలో వేద పండితులు ఉత్సవ విగ్రహాలకు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సిద్ధిబుద్ధి సమేత వరసిద్ధుడిని సుందరంగా ముస్తాబు చేసి మూషిక వాహనంపై కొలువుదీర్చారు. స్వామి పురవీధుల్లో విలాసంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

వరసిద్ధునికి ముక్కంటి పట్టువస్త్రాల సమర్పణ

శ్రీకాళహస్తి ఆలయం తరపున ఈవో భ్రమరాంబ, పాలకవర్గ చైర్మన్ గురవయ్య నాయుడు సోమవారం ఉదయం వరసిద్ధుడికి పట్టువస్త్రాలను సమర్పించారు. వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు ఏటా ముక్కంటి ఆలయంతరపు పట్టువస్త్రాలను అందించడం ఆనవాయితీ. కార్యక్రమంలో కార్యక్రమంలో ఈవో పూర్ణచంద్రరావు, ఏసీ వెంకటేష్, ఏఈవోలు కేశశరావు, రవీంద్రబాబు సూపరింటెండెంట్ స్వాములు, శ్రీకాళహస్తి ఆలయ ప్రధాన అర్చకుడు సంబంధం గురుకుల్, ఇన్‌స్పెక్టర్ రమేష్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సత్యహరిశ్చంద్ర నాటకం

వరసిద్ధుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఆలయం వద్ద నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులకు ఆకట్టుకున్నాయి. బాపట్లకు చెందిన ఎంఎస్ఎన్‌రెడ్డి బృందం నిర్వహించిన సత్యహరిశ్చంద్ర పౌరాణికం ఆహూతులను అలరించింది. ఉద యం 10 నుంచి మధ్యాహ్నం 12 వరకు కూర్మిపల్లెకు చెందిన రామకృష్ణ ధార్మికోపన్యాసం, 12 నుంచి 2 గంటల వరకు కర్నూల్‌కు చెందిన భాగవతార్ రవిరాజుప్రసాద్ హరికథ, 2 నుంచి 3 గంటల వరకు తిరువూరుకు చెందిన గోదా నరసింహారావు, 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పొం దూరి శ్రీహరిప్రసాద్ భక్తి గీతాలాపన,4 నుంచి సాయంత్రం 6 గంటల వరకు శాంతిలక్ష్మి కూచిపూడి, నృత్యం, 6 నుంచి రాత్రి 8 గంటల వరకు హైదరాబాద్‌కు చెందిన కె. పావనిప్రియాంక నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. 8 నుంచి 11 గంటల వరకు బాపట్లకు చెందిన ఎంఎస్ఎన్‌రెడ్డి బృందం, 11 నుంచి వేకువజామున 2 గంటల వరకు గారపాడుకు చెందిన జొన్నాదుల సాంబశివరావు బృందం పౌరాణిక నాటక ప్రదర్శన నిర్వహించారు.

నేడు కాణిపాకంలో...

కాణిపాక ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం వరసిద్ధుడికి శేష వాహనసేవ నిర్వహించనున్నారు. కార్యక్రమ ఉభయదారులుగా కాణిపాకం, కాకర్లవారిపల్లె, వడ్రాంపల్లె, మిట్టఇండ్లు, కొత్తపల్లె, అడపగుండ్లపల్లె, బొమ్మసముద్రం, తిమ్మోజిపల్లె, తిరువణంపల్లె, చిగరపల్లె, అగరంపల్లె కమ్మ వంశస్థులు వ్యవహరించనున్నారు.





భక్తుల కోలాట ప్రదర్శన - నృత్యం చేస్తున్న కళాకారులు

జాతీయస్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీలకు శారద



బైరెడ్డిపల్లె: జాతీయ స్థాయి టెన్నిస్ వాలీబాల్ పోటీలకు బైరెడ్డిపల్లె మండలంలోని కమ్మనపల్లె ఆదర్శ పాఠశాలలో ఇంటర్ చదువుతున్న శారద ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ వెంకటరమణ తెలిపారు. ఇటీవల ప్రకాశం జిల్లా ఉప్పుగుండులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచడంతో శారద జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా శారదకు ప్రిన్సిపాల్ ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందజేసి అభినందించారు.

వేడుకగా శివపార్వతుల కల్యాణం

పూర్ణాహుతితో ముగిసిన శతచండీయాగం



శతచండీ యాగం ముగింపు సందర్భంగా పూర్ణాహుతి సమర్పిస్తున్న శివానందలహరిస్వామి

తిరుచానూరు : నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిని కాంక్షిస్తూ శ్రీఅరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శివానందలహరిస్వామి ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా తిరుపతి శిల్పారామంలో జరుగుతున్న శత చండీయాగం సోమవారం పూర్ణాహుతితో ముగిసింది. ఉదయం ఉత్సవమూర్తులకు శివానందలహరిస్వామి అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీఅన్నపూర్ణేశ్వరి అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. నిత్యార్చన, రుద్రహవనం నిర్వహించారు. మేళతాళాల పూర్ణాహుతిని వేడుకగా నిర్వహించారు. 20 మంది రుత్వికులు వేదమంత్రోచ్ఛరణల మధ్య శతచండీయాగం ముగిసింది. అనంతరం శివపార్వతుల కల్యాణం అత్యంత కమనీయంగా నిర్వహించారు. కలశోద్వాసన, ఆశీర్వచనం జరిగింది. యాగం విజయవంతంగా ముగియడంతో పీఠాధిపతి శివానందలహరిస్వామి అందరినీ అభినందించి సన్మానించారు. పూర్ణాహుతి కార్యక్రమానికి పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో శిల్పారామంలో సందర్శకులతో కిటకిటలాడింది. భక్తులకు ఆశ్రమ నిర్వాహకులు అన్నదానం చేశారు. త్వరలో కర్నూలు జిల్లా కొలనుభారతి గ్రామంలో సరస్వతి ఆలయంలో శతచండీయాగం నిర్వహిస్తామని స్వామీజీ అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే సుగుణ, టీటీడీ మాజీ చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి, టీడీపీ ఆరోగ్య విభాగం కార్యదర్శి డాక్టర్ సుధారాణి, విజయకుమార్‌శర్మ, ప్రతాప్‌కుమార్‌శర్మ, మదనమోహన్‌నాయుడు, శిల్పారామం పరిపాలనాధికారి కృష్ణప్రసాద్, పాల్గొన్నారు.





తిరుమలేశుడి సేవలో జస్టిస్ రోహిణి





శ్రీవారి ఆలయం ముందు మాజీ మంత్రి భట్టి విక్రమార్క, మాజీ పార్లమెంటు సభ్యుడు లగడపాటి రాజగోపాల్ - ఆలయం ముందు జస్టిస్ రోహిణి

తిరుమల: ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రోహిణి సోమవారం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయంలోకి వెళ్లిన ఆమె ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకుని తరువాత శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అనంతరం హుండీలో కానుకలు సమర్పించారు. జస్టిస్ రోహిణికి ఆలయ అధికారులు, రిసెప్షన్ ఓఎస్డీ లక్ష్మీనారాయణ యాదవ్ దర్శనం ఏర్పాట్లు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. మాజీ మంత్రి బట్టి విక్రమార్క, మాజీ పార్లమెంటు సభ్యుడు లగడపాటి రాజగోపాల్, టాస్క్‌ఫోర్స్ ఐజీ కాంతారావు ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.





శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శన వేళలు

ఉదయం: 4.45 గంటలకు గోపూజ, 5.00కు సుప్రభాత సేవ, 6.00, 7.00, 10.30 గంటలకు అభిషేకాలు **సాయంత్రం:** 5.00 గంటలకు నాలుగవ కాలాభిషేకం

ఉదయం: 6నుంచిరాత్రి 8:30 గంటలవరకు రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు **సాయంత్రం:** 6.30 గంటలకు దీపారాధన **రాత్రి:** 9.30 గంటలకు ఏకాంత సేవ

ముక్కంటి సేవలో నటుడు దేవ్‌గిల్

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరుడిని సోమవారం ప్రముఖ నటుడు దేవ్‌గిల్ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.


ముక్కంటి దర్శనానికి విచ్చేసిన దేవ్‌గిల్

నంద్యాలలో విజయంపై టీడీపీ సంబరాలు




శ్రీకాళహస్తిలో సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు

శ్రీకాళహస్తి: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో శ్రీకాళహస్తిలో ఆ పార్టీ నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణసంచా పేల్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ చేసిన వ్యాఖ్యలకు ప్రజలే తగిన బుద్ధి చెప్పారన్నారు. సీఎం చంద్రబాబును జగన్ విమర్శించిన తీరు బాధాకరమన్నారు. నంద్యాల విజయంతో వచ్చే ఎన్నికల్లో కూడా తమ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాల పార్థసారథి, చెలికం పాపిరెడ్డి, మునిరాజా నాయుడు, చెంచయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు. కాగా, టీడీపీ బీసీసెల్ నేతలు ఉమేష్, నివేదిత, లీలావతి, చక్రాల ఉష, శాప్ మాజీ చైర్మన్ పీఆర్ మోహన్ , పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు రేణుకాదేవి, క్రిస్టియన్ సెల్ కోశాధికారి సుహాసిని, తదితరులు టీడీపీ గెలుపై హర్షం వ్యక్తం చేశారు.

శ్రీకాళహస్తి రూరల్: నంద్యాల ఎన్నికల్లో టీడీపీ విజయం పట్ల ఆ పార్టీ మండల అధ్యక్షుడు కామేష్‌యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.పార్టీ నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. జడ్పీటీసీ చెంగయ్య, వైస్‌ఎంపీపీ దొర్రైరాజ్‌రెడ్డి, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చవితి వేడుకల్లో అలరించిన మిమిక్రీ

శ్రీకాళహస్తి అర్బన్: పట్టణంలోని కొత్తపేట కైకాలవీధిలో వినాయక చవితి వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన మిమిక్రీ అలరించింది. ప్రభుత్వ ఉపాధ్యాయుడు బాలసుబ్రహ్మణ్యం సినీ, రాజకీయ ప్రముఖుల స్వరాలను అనుకరించి అలరించారు. అదే విధంగా ఆయన ప్రదర్శించిన వెంట్రిలాక్విజం ఆకట్టుకుంది. అనంతరం వినాయక కమిటీ నిర్వాహకులు బాలసుబ్రహ్మణ్యంను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుబ్బరామయ్య, వినోద్, తదితరులు పాల్గొన్నారు. కాగా, శ్రీకాళహస్తి మండలంలోని అమ్మపాళెంలో వినాయకుడికి నైవేద్యంగా పెట్టిన లడ్డూను సోమవారం వేలం వేశారు. దీనిని రూ.31 వేలకు పోలంరెడ్డి రామిరెడ్డి అనే భక్తుడు దక్కించుకున్నాడు. కార్యక్రమంలో విష్ణు, మాధవ్, మధు, చందు, పాల్గొన్నారు.

వరసిద్ధి వినాయకుడికి ముక్కంటి పట్టువస్త్రాలు

శ్రీకాళహస్తి: కాణిపాక వరసిద్ధి వినాయక బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున స్వామివారికి సోమవారం ముక్కంటి పట్టువస్త్రాలు సమర్పించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి కాణిపాకం వినాయకస్వామి ఆలయానికి ఈ పట్టువస్త్రాలు తీసుకెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి చైర్మన్ గురవయ్యనాయుడు, ఈవో భ్రమరాంబ మాట్లాడుతూ గత యేడాది నుంచి ముక్కంటి ఆలయం తరఫున వరసిద్ధిడికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే ఈ యేడాది కూడా పట్టువస్త్రాలు సమర్పించినట్లు చెప్పారు. కాగా,పట్టువస్త్రాలు తీసుకెళ్లిన ముక్కంటి ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ అధికారులకు కాణిపాకం ఆలయ ఈవో పూర్ణచంద్రరావు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు జయగోపాల్, కె.రమేష్, లోకనాధనాయుడు, నారాయణ యాదవ్, గుర్రప్పశెట్టి, పీఎం చంద్ర, ప్రమీలమ్మ, కె.ఉమ, బాలాజీ, సంబంధం గురుకుల్, తదితరులు పాల్గొన్నారు.


పట్టువస్త్రాలు తీసుకెళుతున్న ముక్కంటీశ్వరాలయ ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు

అగ్రిగోల్డ్ బాధితుల

బస్సుయాత్రను జయప్రదం చేయండి

శ్రీకాళహస్తి: అగ్రిగోల్డ్ బాధితుల బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ఉమాశంకర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో సోమవారం అగ్రిగోల్డ్ బాధితుల చైతన్యయాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులు ఈ నెల 16న చైతన్య యాత్ర ప్రారంభించారన్నారు. ఆ యాత్ర సెప్టెంబర్ 6వ తేదీ నాటికి శ్రీకాళహస్తికి చేరుతుందని తెలిపారు. ఈ యాత్రకు అగ్రిగోల్డ్ బాధితులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకుడు రెడ్డిపల్లె సురేష్, సీపీఐ నాయకుడు గురవయ్య, సదాశివయ్య, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అగ్రిగోల్డ్ బాధితులు

నీటిని సంరక్షించుకుందాం

శ్రీకాళహస్తి: నీటిని సంరక్షించుకోవలని భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ శివశంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని భాష్యం విద్యార్థులు సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నీటి వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్ ఛార్జి లక్ష్మణ్, దివ్య, తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

గిరిజనుల గోడు పట్టించుకోండి

శ్రీకాళహస్తి అర్బన్: ప్రభుత్వం గిరిజనుల గోడు పట్టించుకోవాలని ఏపీ యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చందమామల కోటయ్య కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ తరాలు మారినా, ప్రభుత్వాలు మారినా గిరిజనుల బతుకుల్లో మార్పులు రాలేదన్నారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దారు సుబ్రహ్మణ్యంకు వినతిపత్రం అందజేశారు.


వినతిపత్రం అందిస్తున్న నేతలు

మానవ సేవే... మాధవసేవ


సమావేశంలో మాట్లాడుతున్న దుర్గాప్రసాద్

తొట్టంబేడు: మానవసేవే, మాధవ సేవ అని పిళ్ళారి ఫౌండేషన్ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని తొట్టంబేడు బాలికల బీసీ వసతిగృహం విద్యార్థినులకు సోమవారం ఆయన పాదరక్షలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి చంద్రశేఖర్, విశ్రాంత న్యాయమూర్తి రామకృష్ణ, వార్డెన్లు కిరణ్‌కుమారి, హేమావతి, గౌరి, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గ్రేడ్

శ్రీకాళహస్తి

సాయిరాం : వివేకం
బలరాం : అహో బ్రహ్మ
శ్రీనివాస : నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి : అర్జున్ రెడ్డి
ఆర్.ఆర్ : వీఐపీ
రామచంద్ర : జయ జానకీ నాయక

ఉచిత పశువైద్య శిబిరానికి స్పందన

శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని పోలి గ్రామంలో క్రీమ్‌లైన్ డెయిరీ ప్రొడక్ట్స్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినట్టు సంస్థ జోనల్ మేనేజర్ మల్లిఖార్జున నాయుడు తెలిపారు. పశు వైద్యాధికారిణి వరలక్ష్మి ఆధ్వర్యంలో దూడలకు పిడుదల మందు, ఏలిక పాముల మందు అందించామన్నారు. పశువులకు సూడి పరీక్షలు చేశామన్నారు. కార్యక్రమంలో గోపాల మిత్ర శంకరయ్య, డెయిరీ ఇన్ ఛార్జి చెంగయ్య, రూట్ సూపర్‌వైజర్ చెంచుకృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.


పశువుకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు

బాధితులకు న్యాయం చేస్తాం

గ్రీవెన్స్ సెల్‌లో తిరుపతి సబ్ కలెక్టర్ హామీ

తిరుపతి(జీవకోన): క్షేత్ర స్థాయిలో సమస్యలను పరిశీలించి, బాధితులకు న్యాయం చేస్తామని సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్ తెలిపారు. సోమవారం తిరుపతి సబ్ కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌కు అర్జీలు వెల్లువెత్తాయి. ● శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామానికి చెందిన చింతా రామతులసి తన పేరుపై ఉన్న భూమిని రెవెన్యూ అధికారుల సాయంతో అనాధీనంగా మార్చివేసి తనను మోసం చేశారని వాపోయారు. ● వరదయ్యపాళెం మండలం చిన్నపాండూరు నక్కల మిట్ట (పాదిరికుప్పం) గ్రామానికి చెందిన శికారీలు తమ గుడిసెలను తొలగించడానికి అక్కడి భూస్వాములు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు చేశారు. సంబంధిత తహసీల్దార్లను సమస్యలను పరిష్కరించాలని సబ్‌కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏవో అబ్దుల్ మునాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.


సబ్ కలెక్టరేట్ వద్దకు వచ్చిన శికారీలు

ఉపాధి పనులను వేగవంతం చేయండి

కల్లూరు: పులిచెర్ల మండలంలో ఉపాధి పనులను వేగవంతం చేయాలని ఉపాధి ఏపీడీ శ్రీనివాసప్రసాద్ అన్నారు. సోమవారం పులిచెర్ల మండల ఉపాధి కార్యాలయంలో ఈజీఎస్ సిబ్బంది, అధికారులతో పనుల ప్రగతిపై సమీక్షించారు. ఉపాధిలో చేపట్టిన పనులకు రికార్డులను నిబంధనల మేరకు నిర్వహించాలని క్షేత్రస్థాయిలో సిబ్బంది పనుల నాణ్యతలో నిర్లక్ష్యం చూపరాదన్నారు. సమావేశంలో ఎంపీడీవో సౌభాగ్యం, క్లస్టర్ ఏపీడీ నందకుమార్‌రెడ్డి, ఏపీవో సుజాత, ఈసీ రెడ్డెప్ప, టీఏలు మహేంద్ర, మోహన్‌బాబు, పాపయ్య పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు సమర్థతకు పట్టం కట్టారు

మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి



పీలేరు: నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి బ్రహ్మరథంపట్టి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమర్థ నాయకత్వానికి, పరిపాలన దక్షతకు పట్టంకట్టారని మాజీ ఎమ్మెల్యే జీవీ శ్రీనాథరెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు దిగజారుడు రాజకీయాలకు పాల్పడే వైసీపీకి చెంపపెట్టు లాంటిదని అన్నారు. రాజకీయ నేతలకు హుందాతనం, సంస్కారం అవసరమన్నారు. అధికార దుర్వినియోగం కంటే నోటి దుర్వినియోగం చాలా ప్రమాదకరమని, నేతలు మాట్లాడే ప్రతిమాటా ప్రజల్ని ప్రభావితం చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఉద్దేశించి వైసీపీ నేత జగన్ చేసిన వ్యాఖ్యలు, మంత్రి అఖిలప్రియ వస్త్రధారణ గురించి ఎమ్మెల్యే రోజా చేసిన విమర్శలు నంద్యాల ప్రజలపై తీవ్ర ప్రభావం చూపాయన్నారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్ని ఆలోచింప చేశాయన్నారు.

ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన కలిగిఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న శిక్షకుడు సుధాకరనాయుడు

పీలేరు: ప్రకృతి వైపరీత్యాల సహాయక చర్యలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని శిక్షకుడు సుధాకరనాయుడు అన్నారు. సోమవారం పీలేరులోని సంజయ్‌గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా యువ జన సర్వీసులశాఖ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో ప్రకృతి వైపరీత్యాలు- ప్రథమ చికిత్స అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సుధాకరనాయుడు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా వుండాలని, సహాయకచర్యలు చేపట్టేలోపు స్వయంగా రక్షితమార్గాలు చూసుకోవాలని సూచించారు. ఇలాంటి సమయాల్లో వైద్యసేవలు చాలా అవసరమని, క్షతగాత్రులు, బాధితులకు సహాయపడడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా క్యాదర్శి రంగనాథం, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అంజలీదేవి, ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించండి

కలికిరి: దళితుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా కార్యదర్శి నాగరాజు అన్నారు. సోమవారం దళితవాడలకు శ్మశాన వాటికలకు స్థలం కేటాయించాలన్న డిమాండ్‌తో స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద వివిధ సంఘాలతో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూములులేక కూలీలుగా వున్న దళితులకు భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దారు నటరాజకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి గంగరాజు సంఘాల నాయకులు రమణయాదవ్, మల్లికార్జున, సీతాపతి, అక్కమ్మ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.





పీలేరులో జరిగిన సంబరాలలో టీడీపీ ఇన్‌చార్జి ఇక్బాల్ తదితరులు, చిన్నగొట్టిగల్లు, రొంపిచెర్లలో విజయోత్సవాన్ని జరుపుకుంటున్న టీడీపీ నాయకులు

నంద్యాల గెలుపు రాబోవు ఎన్నికల్లో టీడీపీ విజయానికి నాంది

పీలేరు/భాకరాపేట/రొంపిచెర్ల/కలికిరి/కలకడ/కేవీపల్లె: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ గెలుపు రాబోవు శాసనసభ సాధారణ ఎన్నికల్లో విజయానికి నాంది పలికిందని పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కె.ఇక్బాల్ అన్నారు. సోమవారం పీలేరులో టీడీపీ నాయకులు నంద్యాల ఫలితాల పట్ల విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. పీలేరు క్రాస్‌రోడ్‌లో బాణసంచా పేల్చి, విజయనినాదాలు చేశారు. పార్టీ కార్యాలయంలో కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. ఈసందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం, పరిపాలనాదక్షత, అభివృద్ధికి నంద్యాల ప్రజలు పట్టం కట్టారని, రాబోవు అన్ని ఎన్నికల్లోనూ ఫలితాలు ఇలాగే వుంటాయని పేర్కొన్నారు. ప్రతిపక్షనేత జగన్ దిగజారుడు రాజకీయాలు, ముఖ్యమంత్రి స్థాయి నాయకున్ని నడిరోడ్డులో కాల్చిచంపాలని, ఉరితీయాలని పరుష పదజాలంతో మాట్లాడడాన్ని ప్రజలు ఓటు అనే ఆయుధంతో బుద్ధిచెప్పారని అన్నారు. మంత్రి అఖిలప్రియ గురించి ఎమ్మెల్యే రోజా చేసిన వ్యాఖ్యలు కూడా టీడీపీ విజయానికి కొంత మేరకు కలిసివచ్చిందన్నారు. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లోనూ టీడీపీ విజయభేరి మోగించడం ఖాయమన్నారు. నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త కోటపల్లె బాబురెడ్డి, మండల అధ్యక్షుడు కేశవర్ధన్, నాయకులు లడ్డూజాఫర్, రమాదేవి, స్పోర్ట్ మల్లి, సోనాబాయి, శ్రీనివాసులు నాయుడు, మసూద్, సుబ్రమణ్యం, జిలానీసాహెబ్, షౌకత్అలీ, జాండ్ల సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ● చిన్నగొట్టిగల్లులో టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు బెల్లంకొండ రమణ, గంగయ్య, రాజేంద్రప్రసాద్, సేనాధిపతి, లోకనాథం తదితరులు పాల్గొన్నారు. ● పులిచెర్ల మండలం కల్లూరులో టీడీపీ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి నాయుడు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. కల్లూరునుంచి పులిచెర్ల వరకు మోటర్ సైకిల్‌ర్యాలీ నిర్వహించారు. టీడీపీ కార్యదర్శి లోకేష్, సింగిల్‌విండో అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ నారాయణ స్వామి నాయుడు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు ధనుంజయ నాయుడు, ఆనందనాయుడు, సుబ్బారెడ్డి, కుమార్‌రెడ్డి, అన్వర్‌బాషా, గోపీనాయుడు, నాగరాజ నాయుడు, అష్రఫ్ అన్సర్‌బాషా, ఖాదర్‌వల్లీ, తదితరులు పాల్గొన్నారు. ● రొంపిచెర్లలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా రామ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు ఉయ్యాల రమణ, సర్పంచు రవికుమార్ నాయుడు, నాయకులు ఓబులేశ్వరరెడ్డి, రఘునాథరెడ్డి, అమరనాథరెడ్డి, బషీర్, బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.● కలికిరిలో జరిగిన సంబరాల్లో టీడీపీ నాయకులు కళాధర్, ఏసురాజు, రెడ్డిశేఖర్, శ్రీవర్ధన్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. ● కలకడలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఇక్బాల్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ శిక్షణా కేంద్రం డైరెక్టర్ సూర్యప్రకాష్, ఎంపీపీ శ్యామల, జడ్పీటీసీ తిరుపతి నాయుడు, మండల అధ్యక్ష, కార్యదర్శులు మద్దిపట్ల వెంకట్రమణ నాయుడు, బీవీస్వామి, ప్రత్యేకాహ్వానితుడు కాంతారావ్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆనందగౌడ్, రాష్ట్ర అధికారప్రతినిధి శివ ప్రసాదనాయుడు, ఎంపీటీసీ ఈశ్వరయ్య, చంద్రబాబు నాయుడు, మధుసూదనరెడ్డి, శేఖర్‌నాయుడు, శ్రీనివాసులు నాయుడు, సయ్యద్‌సాబ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకుని కేక్‌కట్ చేశారు.● కేవీపల్లెలో ఎంపీపీ కుసుమకుమారి, ప్రత్యేకాహ్వానితుడు రమణ, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.




కలకడలో కేక్‌కట్‌చేస్తున్న టీడీపీ నాయకులు, కల్లూరులో విజయోత్సవ సంబరాలు

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించండి

కేవీపల్లె/భాకరాపేట: అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు అన్నారు. సోమవారం కేవీపల్లె మండలంలో ఆయన పర్యటించి డంపింగ్‌యార్డుల నిర్మాణాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులపై అధికారులతో సమీక్షించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్‌సౌకర్యం, తాగునీటి వసతి తక్షణమే ఏర్పాటు చేయాలని, డంపింగ్ యార్డుల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. సీఈవో వెంట ఎంపీడీవో రామచంద్ర, సూపరిండెంట్ సురేంద్రబాబు, కార్యదర్శులు ఉన్నారు.● చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాల పంచాయతీరాజ్ అధికారులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించి అధివృద్ధి పనులపై సమీక్షించారు. మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో ఎంపీడీవో మురళి, ఈవో పిఆర్‌ఆర్‌డీ రమణయ్య, మురళీమోహన్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ పాల్గొన్నారు.



డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న సీఈవో రవికుమార్‌నాయుడు

నాగలాపురం తహసీల్దారుపై కేసు రద్దు చేయాలి

పీలేరు/రొంపిచెర్ల/భాకరాపేట: నాగలాపురంలో తహసీల్దారు రేణుకపై నమోదు చేసిన కేసును తక్షణం ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ పీలేరు, రొంపిచెర్ల, చిన్నగొట్టిగల్లు రెవెన్యూ కార్యాలయాల ఎదుట సోమవారం రెవెన్యూ అధికార్లు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఉద్యోగుల సంఘ నాయకులు మాట్లాడుతూ తహసీల్దారుపై తప్పుడు కేసు బనాయించిన నాగలాపురం ఎస్ఐ మునస్వామిని విధులనుంచి తొలగించి చర్యలు తీసుకోవాలని కోరారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో పీలేరు తహసీల్దారు మునిప్రకాశం, రొంపిచెర్ల తహసీల్దారు వెంకటకృష్ణుడు, చిన్నగొట్టిగల్లు తహసీల్దారు భాగ్యలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

భూసార పరీక్షలతో అధిక దిగుబడి

కేవీపల్లె: భూసార పరీక్షలతో అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయ శిక్షణాకేంద్ర అధికారులు పుష్పాంజలి, శశికళ అన్నారు. సోమవారం కేవీపల్లె మండలం గ్యారంపల్లెలో ఆధునిక వ్యవసాయ పద్ధతులపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్షలు, సేంద్రియ, పచ్చిరొట్ట ఎరువుల వాడకం, వరినాట్ల యంత్రం, ప్రత్యమ్నాయ పంటలు, వేపగింజల కషాయం తదితర వాటిలపై సమగ్రంగా వివరించారు. కార్యక్రమంలో ఏవో శ్రావణి, సర్పంచు వెంకట్రమణారెడ్డి, ఎంపీఈవో బిందు, రైతులు పాల్గొన్నారు.

అంతరపంటల సాగు లాభదాయకం

భాకరాపేట: అంతర పంటల సాగు లాభదాయకమని ఏవో సంజీవరెడ్డి అన్నారు. సోమవారం చిన్నగొట్టిగల్లులో రైతులకు ఉలవలు ఉచితంగా పంపిణీచేశారు. ఈసంద్భంగా ఉలవల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులందరికీ ఉలవలను ఉచితంగా అందజేస్తున్నామని వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సినిమా గైడ్

షకూర్	అర్జున్‌రెడ్డి
ఎస్వీ మహల్	విఐపి 2
ఎస్వీ డీలక్స్	వివేకం
అజంతా	జయ జానకి నాయక

బీజేపీ చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



నింౘ్ర: కేంద్రం ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత బీజేపీ నాయకులు, కార్యకర్తలపై ఉందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బాలకృష్ణ అన్నారు. సోమవారం నింౘ్రలో జరిగిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17నుంచి బైక్ ర్యాలీ నిర్వహిస్తాన్నారు. సమావేశంలో జయరాం నాయుడు, రాంప్రసాద్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

సొంత భవనం ప్రారంభం ఎప్పటికో...?



పిచ్చాటూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద నూతనంగా నిర్మించిన మండల మహిళా సమాఖ్య కార్యాలయం, అంగన్ వాడీ ప్రాజెక్టు కార్యాలయ భవనాల నిర్మాణాలు పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు. సమాఖ్య భవనాన్ని రూ.26 లక్షలు ప్రాజెక్టు కార్యాలయాన్ని రూ.54 లక్షలతో నిర్మించారు. భవన నిర్మాణం పూర్తయి ఆరు మాసాలు కావస్తున్నా ప్రారంభానికి నోచుకోకపోవడంతో సంబంధిత కార్యాలయాలు అద్దె భవనాల్లో కాలం వెల్లదీస్తున్నారు. సొంత భవనాలున్నా అద్దె భవనాల్లో కొనసాగడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సత్వరం చర్యలు చేపట్టాల్సి ఉంది.

గణపతి ఆలయ నిర్మాణానికి భూమిపూజ



విజయపురం: మండలంలోని వరదరాజుకండ్రిగలో సోమవారం కేఆర్‌పాళెం గీతాశ్రమ పీఠాధిపతి పురండరీక వరదానందస్వామి ఆధ్వర్యంలో గణపతి ఆలయ నిర్మాణానికి భూమి పూజ జరిగింది. ఆలయ నిర్మాణానికి బెంగుళూరులో ఇంజనీరు పనిచేస్తున్న భాస్కర్‌రాజు ముందుకు వచ్చారు. కార్యక్రమంలో ప్రసాద్‌రాజు, ప్రతాప్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ!

నాగలాపురం: మండల కేంద్రం నాగలాపురంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ సూర్యనారాయణ ఓ కేసు విషయమై రహస్య విచారణ చేపట్టినట్టు తెలిసింది. ఈ సందర్భంగా కార్యాలయంలో ఆయన తహసీల్దార్ రేణుకమ్మ, రెవెన్యూ సిబ్బందితో విచారణ జరిపినట్లు సమాచారం. కార్యాలయంలోకి ఎవరినీ అనుమతించకపోవడంతో వివరాలు తెలియరాలేదు. మొత్తానికి ఓ ఎస్సీ,ఎస్టీ కేసుకు సంబంధించి ఆయనతో పాటూ సత్యవేడు సిఐ నరసింహులు పాల్గొన్నారు.

ఒక టీకాతో రెండు వ్యాధులు దూరం

పుత్తూరు: తట్టు, పొంగు వ్యాధుల నివారణ నిమిత్తం ప్రభుత్వం అందిస్తున్న రుబెల్లా టీకాలను వైద్య ఆరోగ్య సిబ్బంది సోమవారం పుత్తూరు పట్టణంలో ఇంటింటికి తిరిగి ఐదేళ్ల లోపు పిల్లలకు టీకాలు వేశారు. అంగన్ వాడీ కార్యకర్తలు వారి వెంట ఉన్నారు.

నంద్యాలలో విజయంపై టీడీపీ శ్రేణుల సంబరాలు









పిచ్చాటూరు, నగరి, నాగలాపురం, విజయపురం మండల కేంద్రాల్లో జరిగిన వేడుకలు

నగరి: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానంద రెడ్డి విజయం సాధించడంపై సోమవారం నగరి పట్టణంలో టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. టవర్‌క్లాక్ సెంటర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వెంకటరత్నం, పార్టీ కార్యదర్శి గుణశేఖర్, మునికృష్ణారెడ్డి, బాబురెడ్డి, కృష్ణారెడ్డి, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరు: మండల కేంద్రం పిచ్చాటూరులో టీడీపీ మండల అధ్యక్షుడు ఇళంగోవన్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షుడు జగన్ ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలని కోరారు. పద్మనాభరాజు, రామచంద్రరాజు, వాసు, దొరవేలు, భక్తారెడ్డి పాల్గొన్నారు.

నింౘ్ర: టీడీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులే నంద్యాలలో పార్టీ అభ్యర్థి గెలుపునకు నాంది అని నింౘ్ర మండల టీడీపీ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు దశరథవాసు, ఎంపీపీ వసంతమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు మాలతి, సహకార సంఘ అధ్య క్షుడు వెంకటేశులునాయుడు, శరత్ నాయుడు, రవినాయుడు, వడివేలురెడ్డి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయపురం: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘన విజయం సాధించడంపై సోమవారం విజయపురంలో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. 2019 ఎన్నికల్లో విజయానికి ఇది సంకేతమన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు దశరథరాజు, కార్యదర్శి నాగభూషణంయాదవ్, సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు నారపరాజు, రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యదర్శి ధనుంజయయాదవ్, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ శివలింగం, నాయకులు వేణుగోపాల్‌నాయుడు, సుధాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నాగలాపురం: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అత్యధిక మెజారిటీతో గెలుపొం దడంతో నాగలాపురంలో టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద భారీ ఎత్తున బాణసంచాలు పేల్చి కేకు కట్‌చేసి పంచారు. ఇకనైనా ప్రతిపక్ష నాయకుడు జగన్, రోజా మాటతీరు మార్చుకోవాలన్నారు. నాయకులు విజయకుమార్, శ్రీనివాస యాదవ్, మనోహర్, పార్తిబన్, రవియాదవ్, ఆటో బాలాజీ, తానేష్‌నాయుడు, రాజవేలు, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో స్థానికులు అభివృద్ధికే పట్టం కట్టారని టీఎన్ ఎస్వీ జిల్లా మాజీ అధ్యక్షుడు, నాగలాపురం సింగిల్‌విండో డైరెక్టర్ యాచేంద్ర నాయుడు అన్నారు. ఈ ఎన్నిక ధర్మానికి, అధర్మానికి మధ్య జరిగే యుద్ధమని వైసీపీ అధ్యక్షుడు జగన్ చెప్పిన మాట నిజమే అన్నారు. దీన్ని బట్టి ధర్మమే గెలిచిందన్నారు.





సత్యవేడులో బాణసంచా పేలుస్తున్న నాయకులు - నింౘ్రలో విజయోత్సవం

సత్యవేడు: నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం భారీ మెజార్టీతో గెలుపొందడంపై ఆ పార్టీ నేతలు సత్యవేడు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద టపాకాయలు పేల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మస్తాన్ మాట్లాడుతూ ప్రజలు అమాయకులు కాదని ఏపార్టీ అభివృద్ధి చేస్తుందో దానికే పట్టం కడుతారన్నారు. 2019 ఎన్నికల్లో ముందస్తుగానే తెలుగుదేశం పార్టీ విజయాన్ని ఈ ఉప ఎన్నిక ఖారారు చేసిందని పార్టీ మండల అధ్యక్షుడు పరమశివం అన్నారు. సత్యమూర్తి, శివయ్య, రాధయ్య, భూపాల్‌నాయుడు, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

2019 ఎన్నికల్లోను తెలుగుదేశం పార్టీ పూర్తి స్థాయి మెజార్టీ సాధిస్తుందని జడ్పీ వైస్ చైర్మన్ సుందరరామిరెడ్డి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. నంద్యాల ఉప ఎన్నికలో ప్రతిపక్షనాయకుడు జగన్ సీఎం చంద్రబాబుపై అవాకులు చెవాకులుపేలారని అయితే నంద్యాల ప్రజలు ఆయన అహంకారాన్ని గుర్తించే బ్రహ్మానందరెడ్డిని గెలిపించారన్నారు. భవిష్యత్‌లోను ఆయన తీరు ఇలాగే ఉంటే రాష్ట్ర ప్రజలే తగిన బుద్ధి చెప్పడం ఖయామని ఆయన స్పష్టం చేశారు.

ఎస్ఐపై చర్యలు తీసుకోవాలంటూ రెవెన్యూ సిబ్బంది నిరసన







నాగలాపురం, నింౘ్ర, నగరి తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన తెలపుతున్న తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది

నాగలాపురం: తనపై కేసు నమోదు చేసిన ఎస్ఐ మునిస్వామిపై చర్యలు తీసుకోవాలంటూ నాగలాపురం తహసీల్దార్ రేణుకమ్మ రెవెన్యూ సిబ్బందితో కలిసి నిరసన వ్యక్తం చేశారు. 50 సంత్సరాలుగా కౌలు చేసుకుంటున్న భూమిని ఎటువంటి ఆధారాలు లేకుండా మరొకరిపై భూ మార్పిడి చేయండంతో తహసీల్దార్ రేణుకమ్మపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. వారం రోజులు క్రితం ద్వారకానగర్‌కు చెందిన ఆవుల శ్రీనివాసులు తహసీల్దార్, బాలాజీరెడ్డి, బాబుపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ మునిస్వామి తహసీల్దార్, బాలాజీరెడ్డి, బాబుపై కేసు నమోదు చేశారు. దీనిపై తహసీల్దార్ రేణుకమ్మ మాట్లాడుతూ... తహసీల్దార్‌పై కేసు నమోదు చేసే స్థాయి ఎస్ఐకి లేదన్నారు. ఒక వేళ కేసు నమోదు చేయాల్సి వస్తే జిల్లా ఉన్నతాధికారులకు మొదట సమాచారం అందించాలన్నారు. అంతకు ముందు తహసీల్దార్‌పై కేసు నమోదు చేసిన ఎస్ఐను సస్పెండ్ చేయాలంటూ రెవెన్యూ సిబ్బంది నాగలాపురం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. దీనిపై సీఐ నరసింహులు మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులేనని చెప్పారు. భూ వివాదంలో జరిగిన వాస్తవాలను పరిశీలించి, ఉన్నాతాధికారులకు సమాచారం అందించే ఎస్ఐ మునిస్వామి తహసీల్దార్‌పై కేసు నమోదు చేశారన్నారు.

నింౘ్ర: నాగలాపురం తహసిల్దార్ రేణుకమ్మపై అదే మండలానికి చెందిన ఎస్ఐ కేసు నమోదు చేయడం చట్ట విరుద్ధమని వెంటనే కేసును ఉపసంహరించుకోవాలని నింౘ్ర తహసీల్దార్ బాబు అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ ఉద్యోగులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అదే మండలంలో పనిచేసిన తహసీల్దార్‌పై కేసు నమోదు చేశారని, మండల మేజిస్ట్రిట్‌పై కేసు నమోదును ఉపసంహరించుకోకపోతే జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం కలసి కట్టుగా ఉద్యమిస్తామన్నారు. ఈ నిరసనలో డీటీ భాగవతి, ఆర్ఐ మాధవీలత, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

నగరి: నగరి రెవెన్యూ కార్యాలయం వద్ద సోమవారం తహసీల్దార్ వెంకటరమణతో పాటు సిబ్బంది నిరసన తెలిపారు. నాగలాపురం తహ సీల్దార్ రేణుకపై అక్కడి పోలీసులు కేసు నమోదు చేసినందుకు నిరసనగా ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల మేజిస్ట్రేట్ అయిన తహసీల్దార్‌పైనే పోలీసు కేసులు నమోదు చేయడం తగదన్నారు. డీటీ పళణి, ఆర్ఐలు ధనంజయలు, మునికృష్ణ, వీఆర్‌వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి

నింౘ్ర: మండలంలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత సాక్షర భారత్ గ్రామ కో-ఆర్డినేటర్లదేనని ఈవో పీఆర్‌డీ బాలకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని సాక్షరభారత్ కో-ఆర్డినేటర్లతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ కోఆర్డినేటర్ సాక్షరభారత్ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలన్నారు. సమావేశంలో మండల కోఆర్డినేటర్ అరుణాచలం పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు హెల్మెట్ తప్పని సరి

నింౘ్ర: రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్రవాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని నింౘ్ర ఎస్ఐ నరేంద్ర కోరారు. సోమవారం షుగర్ ఫ్యాక్టరీ కూడలి వద్ద ద్విచక్రవాహనదారులకు అవగాహన కల్పించారు. పోలీసులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చూపించి వాహనాలను అతివేగంగా నడపరాదని, హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. పోలీసులకు ప్రజలు సహకరించాలని అప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించడానికి వీలవుతుందన్నారు. అనంతరం ద్విచక్రవాహనదారులకు అవగాహన కల్పించారు.

నేటి కలెక్టరేట్ ముట్టడికి తరలిరండి: ఎస్టీయూ

రామసముద్రం: ఈ నెల 29న ఎస్టీయూ ఆధ్వర్యంలో సీపీఎస్ విధానంపై కలెక్టరేట్ వద్ద జరిగే నిరసనదీక్ష కార్యక్రమానికి ఉపాధ్యాయులు తరలిరావాలని ఎస్టీయూ మండలాధ్యక్షుడు అయూబ్‌ఖాన్ పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మార్సీ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో చలో కలెక్టరేట్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పింఛన్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని అమలు పరిచే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో మురళి, చక్రపాణి, ఉదయ్‌కుమార్, శంకర్ పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ గెలుపు పట్ల సంబరాలు





పుంగనూరు ఎన్టీఆర్ సర్కిల్లో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు, రామసముద్రం, చౌడేపల్లెలో సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు

పుంగనూరు/రామసముద్రం/సోమల/సదుం/చౌడేపల్లె: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ ఆధిక్యతతో గెలుపు సాధించడంతో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. సోమవారం పుంగనూరు పట్టణంలోని దివంగత ఎన్టీఆర్, మాజీ ఎంపీ రామకృష్ణారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాణసంచా పేల్చి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల్లో వైసీపీ నాయకుల దౌర్జన్యాలకు అక్కడి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని, ఇప్పటికైనా వైసీపీ నాయకులు అసత్య ఆరోపణలు మాని అభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్, టీడీపీ నాయకులు రామకృష్ణమరాజు, ఖలీల్, నాగరాజయాదవ్, వెంకటరెడ్డి, రమణ, మధుసూదన్‌రాయల్, సుబ్బరాయప్ప, శంకరశర్మ, మోహనరెడ్డి, కట్టెలమండి బాబు, మధుసూదన్‌గుప్త, ఎంపీటీసీ సభ్యులు వెంకటస్వామి, కేశవరెడ్డి, సర్పంచ్ చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● రామసముద్రం చెక్‌పోస్టులో టీడీపీ నాయకులు బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు ఎంఎస్.రమణ, కాపుసంఘ మండలాధ్యక్షుడు సీతప్ప మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడం ఊహించిందేనన్నారు. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న సేవ, అభివృద్ధిని గుర్తించి నంద్యాల ప్రజలు టీడీపీకి పట్టం కట్టారని వివరించారు. కొండూరు నారాయణరెడ్డి, బద్రీనాథ్, తెలుగురైతు అధ్యక్షుడు గోపాలరెడ్డి, బీసీసెల్ అధ్యక్షుడు ఎంఎస్.రమణ, ప్రశాంత్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, టేకుపల్లె రామమూర్తి, కమ్మవారిపల్లె వెంకటేష్, రెడ్డెప్ప, రమేష్, నాగరాజ, రామమూర్తిరాజు, టీఎన్ఎస్ఎఫ్ రెడ్డిప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.● సోమల బస్టాండ్‌లోని గాంధీ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు బాణసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు సుబ్రహ్మణ్యంనాయుడు, ఎంపీపీ కళావతమ్మ, వైస్ ఎంపీపీ ఉమాపతినాయుడు, సర్పంచ్‌లు హరిప్రసాద్, శ్రీనివాసులునాయుడు, రెడ్డెమ్మ, తెలుగుయువత అధ్యక్షుడు చినబాబు, తదితరులు పాల్గొన్నారు.● సదుంలోని వీఆర్ఆర్ సర్కిల్ వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో రెడ్డిప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ కాలేషా, అమర్‌నాథ్, శ్రీనివాసులురెడ్డి, పట్టాభి, విశ్వనాథరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, గంగాధర, రత్న, వసంతకుమార్, ఇర్షాద్, రెడ్డికుమార్, మునిరెడ్డి, రఘునాథరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు. ● చౌడేపల్లె బస్టాండ్‌లో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, నాయకులు చంద్రమౌళి, నాగభూషణాచారి, రాజన్న, రామచంద్ర, సింగిరిగుంట సీన, గిరి తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్



నిందితుల అరెస్ట్ చూపుతున్న డీఎస్పీ శంకర్

చౌడేపల్లె: సదుం మండలంలో జూన్ 29వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తి హత్య కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు పలమనేరు డీఎస్పీ శంకర్ తెలిపారు. సోమవారం చౌడేపల్లె సీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కడపకు చెందిన బి.ప్రసాద్ కుమారుడు శ్రావణ్‌కుమార్ అలియాస్ డెల్సన్(26) ఎర్రచందనం వ్యాపారం చేసేవాడు. ఈ క్రమంలో స్నేహితులు శ్రీకాళహస్తికి చెందిన పి.వరుణ్, రైల్వే కోడూరుకు చెందిన డి.నాగేశ్వరరాజు అలియాస్ నాగేశ్ అలియాస్ నాగతో కలిసి తిరుపతికి ఇన్నోవా కారులో వెళ్లి తిరిగి వస్తూ మార్గమధ్యంలో మద్యం తాగారు. కాగా ఆర్థిక లావాదేవీలపై కారులో గొడవ పడ్డారు. పులిచెర్ల మండలం పోశంవారిపల్లె హంద్రీ-నీవా బ్రిడ్జి వద్ద రెండోసారి అర్ధరాత్రి వేళ మద్యం తాగుతూ గొడవ పడ్డారు. శ్రావణ్ తలపై వరుణ్ బండరాయితో మోదాడు. కేకలు విని స్థానికులు దగ్గరకు రాగా శ్రావణ్‌కుమార్‌ను కార్లో ఎక్కించుకుని సదుం మండలం గుండారువారిపల్లె వరకు తీసుకెళ్లి కారుతో తొక్కించి హత్య చేసి కూరపర్తి బస్టాప్ వద్ద ముళ్ల కంపల్లో పడేశారు. సోమవారం సోమల మండలం మేటి మంద క్రాస్ వద్ద బస్ కోసం వేచి ఉన్న వరుణ్, నాగేశ్‌ను సీఐ రవీంద్ర అరెస్ట్ చేసి పుంగనూరు కోర్టుకు తరలించినట్లు తెలిపారు. కాగా హత్య కేసు ఛేదించిన కానిస్టేబుళ్లు నీలామోహన్, యల్లప్ప, రాజేంద్రప్రసాద్‌కు డీఎస్పీ శంకర్ రివార్డులను అందజేశారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కమిషనర్ వర్మ

పుంగనూరు: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు పాఠశాలకు పేరుప్రతిష్ఠలు వస్తాయని మున్సిపల్ కమిషనర్ కెఎల్.వర్మ అన్నారు. సోమవారం పుంగనూరు పట్టణంలోని లినార్డు మున్సిపల్ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న ప్రతిభావంతులను గుర్తించి 30మందిని ఎంపిక చేసి వారికి పాఠ్యపుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోనే పుంగనూరు మున్సిపల్ పాఠశాలలకు గుర్తింపు తీసుకురావడానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు. పాఠశాల హెచ్ఎం మాధురి మాట్లాడుతూ త్రైమాసిక పరీక్షల్లో మంచి ఫలితాలు పొందిన విద్యార్థులకు తన సొంత నగదుతో ప్రత్యేక శిక్షణ, పాఠ్యపుస్తకాలు అందజేస్తామన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు లీలావతమ్మ, ప్రకాశ్, ఫౌండేషన్ కోర్సు కోఆర్డినేటర్ కృష్ణమరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన క్వారీలకు అనుమతులివ్వొద్దంటూ ధర్నా



తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బండ కార్మికులు

రామసముద్రం: మండలంలోని ఎలవానెల్లూరు పంచాయతీలో గజ్జగంగన్నపల్లె పరిసరాల్లో నూతన క్వారీలకు అనుమతులివ్వొద్దంటూ బండ కార్మికులు సోమవారం తహసీల్దారు కార్యాయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరాలుగా బండను నమ్ముకుని 400కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. సర్వేనెంబర్లు 152, 153, 154 చుట్టూ సాగు చేసుకుంటున్న భూములున్నాయని, అక్కడ క్వారీలకు ఏర్పాటు చేస్తే పొలాలు సాగుకు పనికిరావని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల నెల రోజులుగా తమిళనాడుకు చెందిన వ్యక్తులు క్వారీ, కంకర మిషన్ల అనుమతులకు ప్రయత్నిస్తున్నారని వాపోయారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా అధ్యక్షుడు అంబరీష్, కృష్ణమూర్తి, బండ కార్మికులు నాగరాజ, రామలింగన్న, సరస్వతి, రమేష్, రామప్ప, నారాయణస్వామి, రాజగోపాల్, వెంకటరమణ, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ లడ్డూల వేలం



సోమలలో లడ్డూను కైవసం చేసుకున్న యువకులు

సోమల: మండలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాల్లోని బంగారు, వెండి, రూపాయి నాణేలను యువకులు పోటీలుపడి దక్కించుకున్నారు. సోమవారం కమ్మపల్లె శ్రీవారిబొడ్డులోని బంగారు నాణేన్ని రూ.1,21,116కు తోకల నవీన్ చౌదరి దక్కించుకున్నారు. లడ్డూను రామకృష్ణమ నాయుడు రూ.52,116లకు, హండీలోని కానులను కుమార్ రూ.26,800కు చేజిక్కించుకున్నారు. సోమల, శెట్టివారివీధిలో లడ్డూను రూ.10వేలకు చంద్రశేఖర్, వెండి నాణేన్ని రూ.7,777కు వేణుగోపాల్, పెద్దఉప్పరపల్లెలోని స్వామివారి లడ్డూను కృష్ణమనాయుడు రూ.4300కు, రామకృష్ణాపురంలోని వెండి నాణేన్ని రూ. 29వేలకు వరదామనాయుడు దక్కించుకున్నారు.

నాగలాపురం తహసీల్దార్‌పై పెట్టిన కేసు రద్దు చేయాలి



నిరసన తెలుపుతున్న తహసీల్దార్ భాగ్యలత, సిబ్బంది

పుంగనూరు రూరల్/చౌడేపల్లె/రామసముద్రం: నాగలాపురం తహసీల్దార్ రేణుకపై పోలీసులు నమోదు చేసిన కేసును వెంటనే రద్దు చేయాలని పుంగనూరు తహసీల్దార్ మునిరాజ డిమాండ్ చేశారు. సోమవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో రెవెన్యూ అధికారులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు రెడ్డెప్ప, రాంప్రసాద్, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు. ● చౌడేపల్లె రెవెన్యూ కార్యాలయం ఎదుట అధికారులు నిరసన తెలిపారు. తహసీల్దార్ భాగ్యలత మాట్లాడుతూ మండల మెజిస్ట్రేట్ హోదా ఉన్న తహసీల్దార్‌పై కేసు నమోదు చేయడం తగదన్నారు. డీటీ వెంకటరెడ్డి, ఆర్ఐలు ఇసాక్, శ్రీనివాసులు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు. ● రామసముద్రం రెవెన్యూ అధికారులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దారు రామచంద్రయ్య మాట్లాడుతూ నాగలాపురం ఎస్ఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. డీటీ ప్రభావతమ్మ, ఏఎస్‌వో జగన్నాధం, వీఆర్వోలు శ్రీనివాసులు, చంద్రశేఖర్, సాంబశివ, రామకృష్ణ, జగదీశ్, ఆయేషా, సలామ్, పురుషోత్తం, వీఆర్ఏలు పాల్గొన్నారు.

జవాబుదారీ కోసమే సామాజిక తనిఖీ

సదుం: ఉపాధి హామీ పనులు, బిల్లుల చెల్లింపుల్లో జవాబుదారీ కోసమే సామాజిక తనిఖీ చేపడుతున్నట్లు ఉపాధిహామీ ఏపీడీ శ్రీనివాసులు అన్నారు. సోమవారం సదుంలోని ఉపాధిహామీ భవనంలో 2016 - 17 సంవత్సరంలో మండలంలో చేపట్టిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సమీక్షా సమావేశం జరిగింది. విధి నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన సిబ్బంది నుంచి రూ.5వేల అపరాధ రుసుం వసూలు చేయాలని ఏపీడీ ఆదేశించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించని నలుగురు మేట్లను తొలగించి వారి నుంచి రూ.5400 రికవరీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రోషన్‌జమీర్, ఏపీవో అనురాధ, జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి, ఎంపీటీసీ కాలేషా, ఎస్సార్పీ చంద్రమోహన్, డీఆర్పీలు, వెలుగు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు సబ్‌ప్లాన్ నిధులు కేటాయించండి

పుంగనూరు రూరల్: ముస్లింల అభివృద్ధి కోసం సబ్‌ప్లాన్ నిధులను కేటాయించాలని చేయాలని రాష్ట్ర ముస్లిం వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షుడు రఫీ డిమాండ్ చేశారు. సోమవారం పుంగనూరులో జరిగిన ముస్లిం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లింల పరిస్థితి దయనీయ స్థితిలో ఉందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. మైనారిటీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేసినా బ్యాంక్ అధికారులు సహకరించడం లేదన్నారు. సమావేశంలో మైనారిటీ మోర్చా కార్యదర్శి అయూబ్‌ఖాన్, నాయకులు ఆముదం షఫీ, అక్బర్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర్	అర్జున్‌రెడ్డి
తాజ్‌మహల్	జయ జానకి నాయక
గోకుల్	వివేకం
ఎంఎస్ఆర్	వివిపి 2


భూమి పూజలో ఎంపీపీ తదితరులు

గ్రామ పంచాయతీలకు మహర్దశ

పుత్తూరు రూరల్: మండలంలోని రామకృష్ణాపురం పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి రూ.15 లక్షలతో శాశ్వత భవనం గొల్లపల్లెలో నిర్మించనున్నారు. సోమవారం ఉదయం ఎంపీపీ మాధవయ్య తదితరులు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ శ్రీనివాసులు, సర్పంచ్ మునస్వామిరెడ్డి, వార్డు సభ్యులు భాస్కర్‌రెడ్డి, విజయరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధికే పట్టం కట్టిన నంద్యాల ఓటరు


గాండ్లమిట్ట సర్కిల్, పుత్తూరులో నాయకుల సంబరాలు



కార్వేటినగరం: టీడీపీ హయాంలో నంద్యాలలో చేసిన అభివృద్ధికే ఓటరు మొగ్గు చూపారని, ఇదే 2019 ఎన్నికలకు నాంది అని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ తిరుమలనాథ్, ఎంపీపీ జనార్దనరాజు అన్నారు. సోమవారం కార్వేటినగరం మండల కేంద్రం గాండ్లమిట్ట కూడలిలో నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానంద రెడ్డి విజయంపై బాణసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. 14 రోజులు ప్రతిపక్ష నాయకుడు జగన్ ప్రచారం చేసినా ఓటర్లు నమ్మలేదని తేలిపోయిందన్నారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ నాగేశ్వరరాజు, బీగాల రమేష్, రవియాదవ్, వేలాయుధం, సుబ్బారెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానంద రెడ్డి విజయం సాధించడం పట్ల టీడీపీ నాయకులు పంచాయతీరాజ్ అతిథి గృహం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ యుగంధర్, ఎంపీపీ మాధవయ్య మాట్లాడుతూ ప్రతిపక్ష నేత జగన్, ఎమ్మెల్యే రోజా ఎన్ని ఆరోపణలు చేసినా నంద్యాల ప్రజలు టీడీపీకే పట్టం కట్టారని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్లు ప్రతాపరాజు, రాజశేఖర్‌వర్మ, వెంకటేష్, గోవర్ధన్, గోపి ఆచారి, ప్రసాద్‌నాయుడు, నాయకులు మాధవనాయుడు, గణేష్, కరుణ, హరి, శివ, బాబునాయుడు, సుబ్రహ్మణ్యం, పార్తిబన్, ఏకుమలైరెడ్డి, షణ్ముగరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం: 2019 ఎన్నికలకు నంద్యాలలో టీడీపీ అభ్యర్థి గెలుపే నాంది అని ఎస్‌ఆర్‌పురం మండల టీడీపీ అధ్యక్షుడు రుద్రప్పనాయుడు అన్నారు. ఎస్‌ఆర్‌పురం మండల కేంద్రం పుల్లూరు క్రాస్ వద్ద టపాకాయలు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్యామ్‌మోహన్, జయశంకర్‌నాయుడు, రాజశేఖర్‌నాయుడు, సిద్ధయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.

వడమాలపేట: బ్రహ్మానంద రెడ్డి గెలుపుపై వడమాలపేట మండల కేంద్రంలో టీడీపీ నాయకులు టపాకాయలు పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. మండల టీడీపీ అధ్యక్షుడు అబ్బరాజు, కార్యదర్శి దాముయాదవ్, ధనంజయలునాయుడు, జనార్దన్ ఉమాపతిరావ్, చలపతియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణవనం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా టీడీపీ నాయకులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గిరిబాబు, ఉపాధ్యక్షుడు బాబు, శివకుమార్, చంద్రశేఖర్, మణి, కుమార్, శేఖర్, పొన్నుస్వామి, అములు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: బ్రహ్మానందరెడ్డి గెలుపు పై వెదురుకుప్పం కూడలి రోడ్డులో టపాకాయలు పేల్చారు. స్వీట్లు పంపిణీ చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్. నాగరాజా రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎం.రామయ్య, ఎంపీటీసీల సంఘం జిల్లా కార్యదర్శి పి.మోహన మురళి తదితరులు పాల్గొన్నారు.




వడమాలపేట, నారాయణవనంలల్లో టీడీపీ నాయకుల సంబరాలు

వినాయక ఆలయంలో సీఐ ప్రత్యేక పూజలు

కార్వేటినగరం: కార్వేటినగరంలోని డైట్‌కు వెళ్లే రాజవీధిలో ఉన్న శ్రీ వినాయక ఆలయంలో సోమవారం సీఐ మోహన్ ఆధ్వర్యంలో అర్చకులు రవి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌పై కేసును ఎత్తి వేయాలంటూ నిరసన




కార్వేటినగరం, ఎస్‌ఆర్‌పురం, పుత్తూరు తహసీల్దార్ కార్యాలయాల వద్ద రెవెన్యూ సిబ్బంది నిరసన

కార్వేటినగరం: నాగలాపురం తహసీల్దార్ రేణుకమ్మపై పోలీసు కేసు నమోదు చేయడంపై కార్వేటినగరం రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ సంఘం ఉపాధ్యక్షుడు విజయభాస్కర్ మాట్లాడుతూ రేణుకమ్మపై పెట్టిన కేసును ఎత్తి వేయాలన్నారు. తహసీల్దార్ జరీనా, ఆర్ఐ ఆర్ముగం, సర్వేయర్ సురేష్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగరాజపురం: నాగలాపురం తహసీల్దార్ రేణుకమ్మపై కేసు నమోదు చేయడం తగదని ఎస్‌ఆర్‌పురం తహసీల్దార్ వెంకటలక్ష్మమ్మ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం సిబ్బందితో కలిసి నిరసన వ్యక్తం చేశారు. డీటీ మధుబాబు, సర్వేయర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు రూరల్: తహసీల్దార్ రేణుకమ్మపై కేసు నమోదు చేయడం తగదని పుత్తూరు తహసీల్దార్ రంగస్వామి అన్నారు. డీటీ లావణ్య, ఆర్ఐ, సర్వేయర్, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

వడమాలపేట: తహసీల్దార్ రేణుకమ్మ అరెస్టుపై జిల్లా రెవెన్యూ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు వడమాలపేటలో సోమవారం రెవెన్యూ సిబ్బంది గంట పాటు విధులను బహిష్కరించారు. తహసీల్దార్ కులశేఖర్, డీటీ రామకృష్ణయ్య, ఆర్‌ఐలు, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

పచ్చికాపల్లం వీఆర్వోపై ఫిర్యాదు

వెదురుకుప్పం: పచ్చికాపల్లం వీఆర్వో మురళిపై డీసీసీబీ డైరెక్టర్, టీడీపీ మండల అధ్యక్షుడు ఎస్.నాగరాజారెడ్డి ఉప తహసీల్దార్ విజయ్‌కి ఫిర్యాదు చేశారు. వీఆర్వో మురళి పచ్చికాపల్లం రెవెన్యూ పరిధిలోని సక్రమంగా విధులు నిర్వహించడం లేదని, ఆయనకు మరో నాలుగు రెవెన్యూ గ్రామాలను అదనంగా అప్పగించడం తగదన్నారు. విధులు సక్రమంగా నిర్వహించకపోగా రైతులను వేధిస్తున్నట్టు వారు తన దృష్టికి తీసుకువచ్చారని నాగరాజారెడ్డి చెప్పారు. వీఆర్వోపై చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఆయన వెంట టీడీపీ నాయకులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సుల్లో రద్దీ
ఇబ్బంది పడ్డ ప్రయాణికులు

పుత్తూరు: అసలే బస్సు సర్వీసులు రద్దు... ఆపై మూడు రోజులు వరుస సెలవులు రావడం... సోమవారం కార్యాలయాలు, విద్యా సంస్థలకు చేరుకోవడానికి ఉద్యోగులు, విద్యార్థులతోపాటూ ఇతర పనుల మీద వెళ్లే ప్రయాణికుల పాట్లు వర్ణనాతీతం. వినాయక చవితిని పురస్కరించుకుని ఈనెల 25నుంచి 27వ తేదీ వరకు మూడు రోజులు సెలవులు ఇచ్చారు. అనంతరం సోమవారం కార్యాలయాలు, విద్యా సంస్థలకు వెళ్లాల్సిన వారితో ఆర్టీసీ బస్టాండ్ కిటకిటలాడింది. ఉదయం 9నుంచి 10 గంటల వరకు ఒక్క ఆర్టీసీ సర్వీసు రాకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

చెత్త రహిత గ్రామంగా
కార్వేటినగరాన్ని తీర్చిదిద్దుతాం

కార్వేటినగరం: కార్వేటినగరం గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా తీర్చి దిద్దుతామని సర్పంచ్ అమరావతి, ఈవో నాగత్నమ్మ చెప్పారు. ఈనెల 27, 28 తేదీల్లో పంచాయతీ సిబ్బంది, ఉపాధి కూలీలు కార్వేటినగరంలోని శివాలయం వీధి, చిన్ననగర్ వీధిలోని పరిసరాల్లోని ప్లాస్టిక్, చెత్త, పిచ్చి మొక్కలనుతొలగించారు. డంపింగ్‌యార్డు కార్మికులు ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చెత్తను ప్రతి ఇంటికి వచ్చి చెత్తను సేకరిస్తారని చెప్పారు.

ఇషా వర్క్ పుస్తకాల పంపిణీ



వడమాలపేట: వడమాలపేట మండలం గండపు హరిజనవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఇషా వర్క్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకమరాజు మాట్లాడుతూ 3, 4, 5 తరగతుల విద్యార్థులకు తెలుగు, గణితం, ఆంగ్లభాషకు సంబంధించిన వర్క్ పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఇవి ఉపయోగకరంగా రూపొందించారని, ప్రతిరోజు విద్యార్థుల చేత వర్క్ పుస్తకాలు రాయించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ హరికృష్ణ తదితరులుపాల్గొన్నారు.

ఎస్బీఐ ఉద్యోగుల నిరసన

వడమాలపేట: ఎస్బీఐ ఆధ్వర్యంలో రుణాలు తీసుకున్న బడా పారిశ్రామికవేత్తలు వాటి ఎగవేతపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వడమాలపేటలో సిబ్బంది విధులు బహిష్కరించి బ్యాంకు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. బ్యాంకుల ప్రైవేటీకరణపై ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండు చేశారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	వివిపి2
విష్ణుమహల్	లై
శ్రీనివాస	వివేకం(తమిళం)

ప్రభుత్వ ఆస్పత్రిలో
వేధిస్తున్న సిబ్బంది కొరత


మందుల కోసం వేచి ఉన్న రోగులు

పుత్తూరు: పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందాన పుత్తూరు ప్రభుత్వాస్పత్రి తయారైంది. సిబ్బంది కొరతతో రోగులకు సరైన వైద్యం అందడం లేదు. నగరి, జీడీ నెల్లూరు, సత్యవేడు నియోజకవర్గాలకు కేంద్ర బిందువుగా పుత్తూరు ప్రభుత్వాస్పత్రి సేవలందిస్తోంది. 50 పడకల ఆస్పత్రిగా కొనసాగుతున్నా రోజుకు 600 నుంచి 700 వరకు రోగులు వైద్యం కోసం వస్తుంటారు. దీనికి తోడు తిరుపతి-చెన్నై జాతీయ రహదారిపై ఎక్కడ ప్రమాదం జరిగినా క్షతగాత్రులను ప్రథమ చికిత్స కోసం పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకు వస్తుంటారు. ఇక్కడే కుటుంబ నియంత్రణ కేంద్రం ఉండడంతో వైద్యుల సమయం శస్త్రచికిత్సలకే సరిపో తోంది. ఇంత పెద్ద ఆస్పత్రిలో మందుల పంపిణీ చేయడానికి సరిపడా ఫార్మసీ సిబ్బంది లేకపోవడంతో రోగులు క్యూలో నిలుచుకోలేక ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పుత్తూరు ప్రభుత్వాస్పత్రికి తగినంత సిబ్బందిని కేటాయించాల్సి ఉంది.

కలుషిత నీరు తాగి
నాలుగు ఆవుల మృతి



నారాయణవనం: మండలంలోని సముదాయం గ్రామానికి చెందిన రాజారెడ్డి, మునిలక్ష్మిలకు చెందిన రెండు ఆవులు, రెండు దూడలు కలుషిత నీటిని తాగి మృత్యువాత పడ్డాయి. రోజు లాగే ఆదివారం ఆవులను మేత కోసం తోలుకెళ్లగా అరుణా నదిలోని కలుషిత రంగునీటిని తాగాయి. సాయంత్రం ఇంటికి తోలుకెళ్లి కట్టిపెట్టగా ఒక ఆవు రెండు పేయ దూడలు మృత్యువాత పడ్డాయి. అదే విధంగా సోమవారం కూడా రాజారెడ్డికి చెందిన ఒక ఆవు చనిపోయింది. ఇంట్లోని ఆవులన్నీ మృత్యువాత పడడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరైంది. డ్వాక్రా సంఘంలో రుణం తీసుకుని ఈ ఆవులను కొనుగోలు చేశామని, అవి మృతి చెందడంతో ఆ అప్పును ఎలా తీర్చగలమని మునిలక్ష్మి వాపోయింది. ప్రభుత్వమే తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరింది.

షిర్డీసాయిబాబా ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం

బి.కొత్తకోట: పట్టణంలో వెలసిన షిర్డీ సాయిబాబా ఆలయ అభివృద్ధికి బెంగళూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సందీప్, రమ్య దంపతులు రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఆ దంపతుల కుమారుడు దీయాన్స్ నామకరణం కార్యక్రమం సందర్భంగా ఈ నగదును ఆలయ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో మురళీకృష్ణ, భాగ్యలక్ష్మీ, ఆలయ కమిటీ సభ్యులు దేసు సుదర్శన్ , గోరంట్ల చంద్రమోహన్ , తదితరులు పాల్గొన్నారు.


ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం ఇస్తున్న సందీప్, రమ్యలు

రెవెన్యూ అధికారుల తీరును నిరసిస్తూ ధర్నా


ధర్నా చేస్తున్న రేణుమాకులపల్లె దళితవాడ ప్రజలు

మదనపల్లెటౌన్: తంబళ్లపల్లె తహసీల్దార్, వీఆర్వోల తీరును నిరసిస్తూ మండలంలోని రేణిమాకులపల్లె గ్రామస్థులు సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. గ్రామస్థుల ఆందోళనకు సీపీఐ, భారతీయ అంబేద్కర్ సేన నాయకులు మద్దతుగా నిలిచారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు క్రిష్టప్ప మాట్లాడుతూ రేణిమాకులపల్లె హరిజనవాడ ప్రజలకు ఐదు సర్వేనంబర్లలో 23 ఎకరాల భూమిని ఎక్కువ మందికి పంపిణీ చేయకుండా భూ యజమానులతో కుమ్మక్కై ఎక్కువ మందికి పంపిణీ చేశారని ఆరోపించారు. రాస్తారోకో చేపట్టడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

వేలిముద్రలు వేస్తేనే సబ్సిడీ ఎరువులు

బి.కొత్తకోట: వేలిముద్రలు వేస్తేనే ఇకపై సబ్సిడీ ఎరువులు రైతులకు అందనున్నాయని మదనపల్లె ఏడీఏ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఎరువుల దుకాణ డీలర్లకు అవగాహన సదస్సు జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సబ్సిడీ ఎరువులు, సబ్సిడీ మందులు కొనుగోలు చేయాలంటే ఆధార్‌నెంబర్‌తో పాటు వేలిముద్రలు వేయాల్సిందే అన్నారు. 16మంది డీలర్లకు బయోమెట్రిక్ యంత్రాలను పంపిణీ చేశామన్నారు. ఈ విధానంతో అక్రమాలకు అడ్డుకట్టు వేసే అవకాశం ఉంటుందన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారిణి ప్రేమలత ఉన్నారు.

ఆత్మీయతకు ఆరు వినతులు

మదనపల్లె అర్బన్: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఆత్మీయత కార్యక్రమానికి ప్రజల నుంచి ఆరు వినతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులోభాగంగా మయూరి కళ్యాణ మండపం ఏరియాలో పాముల బెడద ఉందని, బీకేపల్లె వై.ఎ్‌స.ఆర్.కాలనీలో వీధిలైట్లు ఏర్పాటు చేయుట, పాయిరామన్నవీధిలో సీసీరోడ్లు, మురికినీటి కాలువలు నిర్మించుట, సాయిరాంవీధిలో కాలువలు శుభ్రం చేయడం లేదని, కురవంకలోని రాఘవేంద్రనగర్‌లో వీధిలైట్లు వెలగడం లేదని తదితర సమస్యలు వచ్చాయి. వీటిపై తక్షణమే స్పందించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలంటూ కమిషనర్ మహేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

తంబళ్ళపల్లెలో టీడీపీ నేతల సంబరాలు


సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ నేతలు

తంబళ్లపల్లె: నంద్యాలలో టీడీపీ విజయం సాధించడంతో తంబళ్ళపల్లె మండల కేంద్రంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ మండలాధ్యక్షుడు భాస్కర్‌నాయుడు మాట్లాడుతూ అనుభవం గల సీఎం చంద్రబాబు సమర్థపాలనపై నమ్మకంతోనే టీడీపీకి ఓట్లు వేసి గెలిపించారని పేర్కొన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీకి భారీ విజయం సాధిస్తుందని వారుపేర్కొన్నారు. అనంతరం బాణాసంచా పేల్చి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి ఉత్తమరెడ్డి, మల్లయ్యకొండ చైర్మన్ గంగుల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, సోమశేఖర్, శ్రీరాములు, శంకర్, సర్పంచ్ లు కృష్ణమూర్తినాయుడు, మోహన్ రెడ్డి, లక్ష్మీనారాయణనాయుడు, నాయకులు రఘుపతి, రామలక్ష్మమ్మ, వెంకటస్వామి, నరసింహులు, పీజే శివారెడ్డి, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో మళ్లీ టీడీపీదే అధికారం


ములకలచెరువులో...


అంగళ్లులో టీడీపీ నేతల సంబరాలు


గుర్రంకొండలో...

ములకలచెరువు/కురబలకోట/వాల్మీకిపురం/నిమ్మనపల్లె/బి.కొత్తకోట: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించి భారీ మెజార్టీ రావడంతో టీడీపీ కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నేతలు వచ్చే ఎన్నికల్లో టీడీపీ మరోసారి విజయం సాధించి అధికారం కైవసం చేసుకుంటుందని ప్రకటించారు. ములకలచెరువు, కురబలకోట,వాల్మీకిపురం, నిమ్మనపల్లె, బి.కొత్తకోట మండలాల్లో నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేలుస్తూ.. మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. ములకలచెరువు మండలంలో జడ్పీటీసీ శంకర్, మండల టీడీపీ అధ్యక్షుడు త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

❖ కురబలకోట మండలంలోని అంగళ్లు బస్టాండ్ కూడలిలో టీడీపీ మండలాధ్యక్షుడు పి.సురేంద్రయాదవ్, ప్రధాన కార్యదర్శి కొమ్మద్ది ఖలీల్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. 2019లో టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. యువత ఆధ్వర్యంలో అంగళ్లు నుంచి కురబలకోట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ భూమిరెడ్డి, టీడీపీ నాయకులు నార్లపల్లె చంద్రారెడ్డి, కామకోటి ప్రసాద్‌రావు, తిమ్మరాయుడు, వైజీ రమణ, తూట్ల రవీంద్రయాదవ్, అయూబ్‌బాషా, యల్లారెడ్డి, తోట అశోక్, మల్లికార్జున, వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. వాల్మీకిపురం గాంధీబస్టాండ్ సర్కిల్‌లో టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈసందర్భంగా టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ ఖదీం, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మాజీ ఎంపీపీ సురేంద్రవర్మలు ధర్మానికి, అధర్మానికి జరిగిన నంద్యాల పోరులో విజ్ఞులైన ప్రజలు ధర్మానికే పట్టం కట్టారన్నారు. ఈకార్యక్రమంలో డిష్‌షఫీ, రామస్వామి, కువైట్ ఆది, బాలకృష్ణయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

❖నిమ్మనపల్లె మండల టీడీపీ నాయకులు స్థానిక బస్టాండ్‌లో బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సుజాత, గ్రామ అధ్యక్షులు చంద్ర, రామచంద్ర, వడ్డెర సంఘం అధ్యక్షుడు సుధాకర్, నాయకులు చెన్నరాయుడు, రాజన్న, శ్రీనివాసులు, విజయకుమార్, రమణ, జగదీష్, గోపి, వెంకటరమణ, రెడ్డెప్ప, తదితరులు పాల్గొన్నారు.

❖బి.కొత్తకోట జ్యోతిబస్టాండ్‌లో సోమవారం టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పర్వీన్ తాజ్, ఎంపీటీసీ కుడుం శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు నారాయణస్వామిరెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజు, కుప్పుస్వామి, నారాయణ, నాగ, ఎండీ మస్తాన్ , దుర్గారెడ్డి, అయూబ్, సుకుమార్, నాసీర్, తదితరులు పాల్గొన్నారు.

❖గుర్రంకొండ ఎంపీడీవో కార్యాలయం వరకు జిల్లా కార్యదర్శి హరిప్రసాద్‌నాయుడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్‌లో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సాకే చిన్నప్ప, నాయకులు విజయకుమార్, గయాజ్‌అహ్మద్, ఎండీ జమీర్‌ఖాన్ , పర్వేజ్, మునిప్రసాద్, ప్రదీప్‌చంద్, సైదుల్లా, సుంకరశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

❖ పెద్దమండ్యం మండల కేంద్రంలోని నాలుగురోడ్ల కూడలిలో మండల టీడీపీ అధ్యక్షుడు నానబాల ప్రసాద్ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు మైసూరి శ్రీనివాసులుయాదవ్, మండల ఉపాధ్యక్షుడు హాసీంసాహెబ్, గుడి నాగరాజ, చంద్రారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, బిక్కా మధూకర్, ఎరుకులప్ప, రఘునాథ్, సుబ్బరామిరెడ్డి, సాంబ, ప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లోకి చేరిన సీడీపీవో

తంబళ్లపల్లె: తంబళ్లపల్లె సీడీపీవోగా పనిచేస్తున్న సుజాత మళ్లీ విధుల్లోకి చేరారు. పీటీఎం మండలం కాట్నగల్లు పంచాయతీ ఉయ్యాలవారిపల్లె అంగన్ వాడీ కేంద్రంలో ఈ ఏడాది జూలై 4వతేదీన ఓ చిన్నారి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈక్రమంలో ఉన్నతాధికారులు ఆ మరుసటి రోజే సీడీపీవోను సస్పెండ్ చేశారు. ఇందులోభాగంగా విచారణలో సుజాత తప్పులేదని తేలడంతో ఆమెకు డ్యూటీ ఆర్డర్స్ పాస్ చేస్తూ రెండురోజుల కిందట ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

తహసీల్దార్‌పై కేసును నిరసిస్తూ

రెవెన్యూ సిబ్బంది ధర్నా


పెద్దమండ్యంలో రెవెన్యూ సిబ్బంది నిరసన

ములకలచెరువు/వాల్మీకిపురం/కురబలకోట/మదనపల్లె రూరల్ / గుర్రంకొండ/ తంబళ్ళపల్లె: స్థానిక కార్యాలయం ఎదుట సోమవారం రెవెన్యూ సిబ్బంది ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ అమరేంద్రబాబుతో కలసి సిబ్బంది నిరసన చేపట్టారు. నాగలాపురం తహసీల్దార్ రేణుకాపై పోలీసులు నమోదు చేసిన కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసులు, సర్వేయర్ వాణి, వీఆర్వోలు చిన్నపరెడ్డి, స్వామి, వెంకటేష్‌లతో పాటు వీఆర్‌ఏలు పాల్గొన్నారు. ❖కురబలకోట మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ సిబ్బంది నిరసన సోమవారం తెలిపారు. తహసీల్దార్‌పై కేసును ఉపసంహరించుకోవాలని తహసీల్దార్ మునిప్రతాప్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ గోపేష్కర్‌రెడ్డి, వీఆర్వోలు ఉంగరాల సుబ్బారావు, ప్రసాద్, జయరామిరెడ్డి, కోటిరెడ్డి, మోహన్ , తదితరులు పాల్గొన్నారు. ❖నాగలాపురం తహసీల్దార్ పై పోలీసులు కేసు పెట్టడాన్ని నిరసిస్తూ వాల్మీకిపురం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది సోమవారం పెన్ డౌన్ చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రమీల, సివిల్‌సప్లయిస్ డీటీ ఏఎస్‌వో రమాదేవి, ఆర్ఐ ఫిరోజ్‌ఖాన్ , శశికళ, వీఆర్వోలు, వీఆర్‌ఏలు పాల్గొన్నారు. ❖నాగలాపురం ఎస్ఐపై చర్యలు తీసుకోవాలని మదనపల్లె తహసీల్దార్ కార్యాలయ ఉద్యోగులు డిమాండ్‌చేశారు. సోమవారం నిరసన తెలిపిన ఉద్యోగులు మాట్లాడుతూ మండల మెజిస్ట్రేట్ అయిన తహసీల్దార్‌పై కేసు నమోదు చేయాలంటే సీఆర్‌పీసీపై క్షున్నంగా అవగాహన కలిగి వుండాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఉద్యోగుల అసోసియేసన్ జిల్లా అసోసియేట్ కార్యదర్శి అమరనాథ్, వీఆర్‌వో ల సంఘ నాయకులు, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.❖ నాగలాపురం తహసీల్దార్‌పై పోలీసులు కేసు నమోదు చేయడంతో మండల రెవెన్యూ ఉద్యోగులు ధర్నా చేశారు. విధి నిర్వహణలో మండల మెజిస్టేట్‌పై కేసు నమోదు చేయడం తగదని వారు వాపోయారు. ఈకార్యక్రమంలో డీటీ సుధాకర్‌నాయుడు, మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, వీఆర్వోలు మాధవరెడ్డి, వెంకటనారాయణ, మంజుల, వీఆర్‌ఏలు, తదితరులు పాల్గొన్నారు. ❖నాగలాపురం త హసీల్దార్‌పై నమోదు చేసిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని గుర్రంకొండ తహసీల్దార్ రవిచంద్రన్ కోరారు. జిల్లా రెవెన్యూ అసోసియేషన్ పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. తక్షణమే కేసును వెనక్కి తీసుకోవాలన్నారు. లేని యెడల పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ ప్రవీణ్, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.


బి.కొత్తకోటలో నిరసన తెలుపుతున్న రెవెన్యూ సిబ్బంది

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
శ్రీకాళహస్తి జోన్

మంగళవారం 29 ఆగస్టు 2017

తిరుచణంబేడులో లోపించిన పారిశుధ్యం

ఏర్పేడు: మండలంలోని రావిళ్లవారికండ్రిగ పంచాయతీ తిరుచణంబేడు గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. గ్రామంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు వీధుల్లో నిల్వ చేరి దుర్వాసన వెలువడుతోంది.దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి పారిశుధ్యమెరుగుకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



బురదమయంగా ఉన్న తిరుచణంబేడు వీధి

రాబోయే ఎన్నికల్లోనూ టీడీపీదే విజయం







బీఎన్‌కండ్రిగ, ఏర్పేడు, వరదయ్యపాళెంలో విజయోత్సవాలు జరుపుకుంటున్న నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగ: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుపై ఆ పార్టీ మండల నాయకులు బీఎన్ కండ్రిగలోని ప్రధాన రహదారిలో సోమవారం బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర నాయుడు మాట్లాడుతూ నంద్యాల ఎన్నికల్లో ప్రజలు టీడీపీకి మంచి మెజారిటీ ఇచ్చి, వైసీపీ అధినేత జగన్ కు తగిన గుణపాఠం చెప్పారన్నారు. వైసీపీకి 2019 ఎన్నికల్లోనూ ఇదే పరిస్థితి ఉంటుందని చెప్పారు. రాష్ట్ర మేదర ఫెడరేషన్ ఛైర్మన్ సుందరయ్య, సింగల్ విండో ఛైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి, వైస్ ఎంపీపీ రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడు: నంద్యాల ఎన్నికల్లో టీడీపీ విజయంపట్ల ఎంపీపీ నాగరాణి హర్షం వ్యక్తం చేసి, సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా పేల్చి, ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మురుగన్ , టీడీపీ నేతలు గురవారెడ్డి, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం పట్ల పార్టీ మండల అధ్యక్షుడు మునస్వామి యాదవ్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు.

వరదయ్యపాళెం: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడంపై వరదయ్యపాళెం బస్టాండ్ ఆవరణలో ఆ పార్టీ నాయకులు విజయోత్సవాలను జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలపతినాయుడు, ఎంపీపీ జీవమ్మ బాలసుందరం, కరుణాకర్‌నాయుడు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

'పంచరత్నాల'కోసం అంగన్‌వాడీల డిమాండ్



ధర్నాలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పంచరత్నాల పథకం అమలు చేయాలని కోరుతూ మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు మండల పరిషత్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు రాజకుమారి, మణె మ్మ మాట్లాడుతూ... ప్రభుత్వం ఇటీవల అంగన్‌వాడీ కేంద్రాలలో పంచరత్నాలు పథకం కింద కేంద్రంలో కరెంటు, తాగునీరు, ఫ్యాన్ , లైట్లు, మరుగుదొడ్లు పంచాయతీ వారే ఏర్పాటు చేయాలని ఆదేశించిందన్నారు. అయితే ఇప్పటి వరకు ఏ ఒక్క సర్పంచ్ కూడా ఆమేరకు చర్యలు తీసుకులేదన్నారు. కేంద్రంలో కనీస వసతులు లేక పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

సంబంధిత సర్పంచ్ లు తక్షణం స్పందించి అన్ని కేంద్రాలలో తగిన వసతులు కల్పించాలని ఈవోపీర్డీ విజయకుమారికి విన్నవించారు.

విజృంభిస్తున్న జ్వరాలు



రోగులతో కిటకిటలాడుతున్న పీహెచ్ సీ

కేవీబీపురం: మండలంలో పలు గ్రామాలలో జ్వరాలు విజృంభిస్తున్నాయి. దీంతో కేవీబీపురంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సోమవారం రోగులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా వైద్యాధికారి సురేష్ బాబు మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల కారణంగా వైరల్ జ్వరాలు వస్తున్నాయన్నారు. జ్వరంతో బాధపడేవారు ఆసుపత్రికి వచ్చి చికిత్సలు పొందాలన్నారు. అలాగే ఇళ్ళ వద్ద దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ఈ-పాస్‌తోనే ఎరువుల అమ్మకం

ఏర్పేడు: మండలంలోని ఎరువుల డీలర్లు సోమవారం నుంచి ఈ-పాస్ యంత్రం ద్వారానే ఎరువులను విక్రయించాలని మండల వ్యవసాయాధికారిణి సుహార్‌లత సూచించారు. మండలంలోని ఎరువుల డీలర్లకు ఆమె ఈ-పాస్ యంత్రంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎరువుల సబ్సిడీ చెల్లింపునకు, ప్రత్యేక నగదు బదిలీ అమలు సక్రమంగా జరిగేందుకు ఎరువుల డీలర్లు రైతులకు ఈ-పాస్ యంత్రం ద్వారానే అమ్మకాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో విజయలక్ష్మి, టీడీపీ నేత పొన్నారావు, తదితరులు పాల్గొన్నారు.



ఈ-పాస్ ద్వారా ఎరువులు విక్రయిస్తున్న అధికారులు

నాగలాపురం ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలి





బీఎన్ కండ్రిగ, ఏర్పేడులో ధర్నా నిర్వహిస్తున్న రెవెన్యూ సిబ్బంది

బుచ్చినాయుడుకండ్రిగ: నాగలాపురం ఎస్‌ఐ మునస్వామిపై చర్యలు తీసుకోవాలని బీఎన్ కండ్రిగ మండల రెవెన్యూ అధికారులు సోమవారం మధ్యాహ్నం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జయచంద్ర మాట్లాడుతూ నాగలాపురం ఎస్‌ఐపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోనందుకు ఈ నిరసన చేపట్టినట్లు చెప్పారు. చట్టాన్ని అతిక్రమించిన ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీటీ విజయసింహారెడ్డి, ఆర్ఐ అశోక్, సర్వేయర్ సుబ్రహ్మణ్యం రెడ్డి, వీర్వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఏర్పేడు: నాగలాపురం తహసీల్దారు రేణుకమ్మపై అక్రమంగా పోలీసులు కేసు నమోదు చేయడం బాధాకరమని ఏర్పేడు తహసీల్దారు శేషగిరిరావు అన్నారు. ఆమేరకు ఏర్పేడు తహసీల్దారు కార్యాలయం ముందు రెవెన్యూ ఉద్యోగస్తులతో కలిసి ధర్నా చేశారు. రేణుకమ్మపై పెట్టిన కేసును ఉపసంహరించుకోవాలని, లేదంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఐలు నారయ్య, జానీబాషా, వీఆర్వోలు, వీఆర్ఏలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: నాగలాపురం తహసీల్దార్‌పై పోలీసులు పెట్టిన అక్రమ కేసు ఎత్తివేయాలంటూ వరదయ్యపాళెం తహసీల్దారు కార్యాలయం వద్ద రెవెన్యూ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు.

నేడు సీపీఎస్ దీక్ష



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

బుచ్చినాయుడుకండ్రిగ: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం చిత్తూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం చిత్తూరులోని కలెక్టరేట్ ఎదుట జరిగే సీపీఎస్ దీక్షను విజయవంతం చేయాలని బీఎన్ కండ్రిగ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామచంద్రయ్య,మునిశేఖర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మండల కేంద్రంలో సీపీఎస్‌కు సంబంధించి కరపత్రాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా నాయకులు యువశ్రీ మురళి, దేవేంద్ర మాట్లాడుతూ ఎస్టీయూ దశలవారీ పోరాటాల్లో భాగంగా సీపీఎస్‌ను అంతమొందించడానికి ఎస్టీయూ కృషి చేసిందన్నారు. 2014 నుంచి ఉద్యోగాలలో నియామకం పొందినవారు నూతన పింఛను పరిధిలోకి వస్తారు కనుక ఇది ఆర్థిక భరోసా లేనిదని చెప్పారు. కావును సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బరామయ్య,కస్తూరయ్య, సురేంద్రమూర్తి, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కళత్తూరులో పశువైద్య శిబిరం

కేవీబీపురం: మండలంలోని కళత్తూరు గ్రామంలో మంగళవారం తొట్టంబేడు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సంస్థ చైర్మన్ రామాంజుల నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రామాల్లో పశువులు, మేకలు, గొర్రెలకు రోగాలు సోకినట్లు రైతులు తన దృష్టికి తెచ్చారన్నారు. ఈ నేపథ్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

నేడు తెలుగుభాషా దినోత్సవం

బుచ్చినాయుడుకండ్రిగ: వ్యవహారిక భాష పితామహుడు, తెలుగు భాషోద్యమ కర్త గిడుగు వెంకటరామమూర్తి జయంతిని పురస్కరించుకుని మంగళవారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహించనున్నారు. ఆ మేరకు కరపత్రాలను అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి యువశ్రీ మురళి ఆధ్వర్యంలో బీఎన్ కండ్రిగ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి మాట్లాడుతూ పిల్లల్లో తెలుగు భాషపై పరిజ్ఞానాన్ని పెంపుందించడానికి అందరూ కృషి చేయాలన్నారు. గిడుగు జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకుని మెలగాలన్నారు. మంగళవారం నిర్వహించే తెలుగుభాష దినోత్సవంలో అందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కస్తూరయ్య, శిరోమణి, సంజీవ, మోహన్ బాబు, సుబ్బరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా తనిఖీలు చేయండి

తొట్టంబేడు: మండలంలో 2016-17 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులను నిష్పక్షపాతంగా తనిఖీ చేయాలని ఎస్సార్పీ దుర్గమ్మ సిబ్బందికి సూచించారు. స్థానిక ఏపీవో కార్యాలయంలో సోమవారం ఆమె ఉపాధి హామీ పనుల తనిఖీకి వచ్చిన సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ రెండు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. వివాదాలకు తావివ్వకుండా పనుల తనిఖీ చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దుర్గమ్మ

అర్హులైన అందరికీ కార్పొరేషన్ రుణాలు

మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్



లబ్ధిదారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ శివప్రసాద్

మదనపల్లెటౌన్: స్వయం ఉపాధి మెరుగుపరచేందుకు అవసరమైన అర్థిక సహాయం కోసం కార్పొరేషన్‌ల ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల్లో అర్హులైన వారికి రుణాలు అందేలా చూస్తామని మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక మిషన్‌కాంపౌండులో సోమవారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పోరేషన్ రుణాలకు మున్సిపల్, బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇందులో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 112 యూనిట్లు ద్వారా రూ. 3.23కోట్లు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 372 యూనిట్లకు గాను రూ.9.39కోట్లు, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 8 యూనిట్లకు గాను రూ.9లక్షలు, బీసీ కార్పొరేషన్ ద్వారా 77 యూనిట్లకు గాను 1.54కోట్లు, కాపు కార్పొరేషన్ ద్వారా 54 యూనిట్ల గాను రూ.1.08కోట్లు, క్రిష్టియన్ మైనార్టీ 1.15కోట్లు రుణాలను పంపిణీ చేయనున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్ మాట్లాడుతూ యువతలో మంచి నైపుణ్యం ఉన్నా ఆర్థిక స్తోమత లేక సొంతంగా ఎదగలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అటువంటి సమస్యలను గుర్తించిన ప్రభుత్వం కార్పొరేషన్ల ద్వారా వారికి ఆర్థిక సహాయం చేసి వారిని ప్రోత్సహించేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇన్ చార్జి కమిషనర్ మహేష్, కౌన్సిలర్లు బాబునాయుడు, జయమ్మ, సుమంత్ కళ్యాణ్, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, సీవోలు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వినతుల వెల్లువ



అర్జీలు స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవో శేషయ్య

మదనపల్లెటౌన్: పలు సమస్యలతో గ్రామాల్లో ఇబ్బందులు పడుతున్నాం..అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ప్రజావాణిలో ప్రజలు వినతులు అందజేశారు. ప్రతి సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి డివిజన్ నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో అర్జీదారులు హాజరై తమ సమస్యలను పరిష్కరించాలని ఏవో శేషయ్యకు వినతిపత్రాలు సమర్పించారు.

మదనపల్లె మండలం వలసపల్లె పంచాయతీ పుంగనూరు రోడ్డులోని ఇందిరమ్మ కాలనీలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని పునాదులు వేసి అమ్మేస్తున్నారని, ఈవిషయమై అధికారులు స్పందించి ఆక్రమణలు ఆరికట్టి అర్హులైన పేదలకు పట్టాలు మంజూరు చేయాలని బీసీ ఐక్య వేదిక సభ్యులు ఏవోకు వినతిపత్రం అందజేశారు.

మదనపల్లె పట్టణం పుంగనూరు రోడ్డు బసినికొండలో ఐరన్‌గోడౌన్ గత ఐదేళ్లుగా నిర్వహిస్తున్నామని, ప్రజల నుంచి ఎటువంటి ఫిర్యాదులు లేవని, అయితే రహంతుల్లా, బషీర్‌లు తమకు ఇవ్వాల్సిన డబ్బు గురించి కోర్టును ఆశ్రయించడంతో కక్షపెట్టుకుని అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారని విచారించి న్యాయం చేయాలని ఐరన్ గోడౌన్ నిర్వాహకులు శ్రీహరి ఏవోకు ఫిర్యాదు చేశారు. అలాగే రెవెన్యూ, హౌసింగ్, భూ సమస్యలపై పెద్దసంఖ్యలో ప్రజలు వినతిపత్రాలు అందజేశారు.

టీడీపీ నేతల సంబరాలు



చిత్తూరు బస్టాండు సర్కిల్‌లో టీడీపీ నేతల సంబరాలు

మదనపల్లెటౌన్: ఉప ఎన్నికల్లో భాగంగా నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి ఘన విజయం సాధించడంతో మదనపల్లెలో టీడీపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ శివప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు రామ్‌దాస్‌చౌదరి, శ్రీనివాస్, విద్యాసాగర్, మల్లికార్జుననాయుడులతో పాటు పెద్దసంఖ్యలో టీడీపీ నాయకులు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీగా మున్సిపల్ కార్యాలయం నుంచి చిత్తూరు బస్టాండుకు చేరుకున్న టీడీపీ నాయకులు వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. టపాసులు పేల్చారు. టీడీపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్ విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమేష్, మున్సిపల్ చైర్మన్ శివప్రసాద్, గుర్రప్పనాయుడు, విజయ్‌కుమార్, మస్తాన్ ఎన్టీఆర్ విగ్రహానికి పూజల నిర్వహించిన అనంతరం విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు మోహన్, కార్యదర్శి సిద్దప్ప నాయకులు మధుబాబు, దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

పూజలందుకుంటున్న బొజ్జగణపయ్యలు





పట్టణంలో వివిధ రూపాల్లో కొలువుదీరిన వినాయక విగ్రహాలు

మదనపల్లె అర్బన్: వినాయక చవితి పండుగ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు వివిధ రూపాల్లో కొలువుదీరి భక్తులను అలరింపజేస్తున్నాయి. స్థానిక రెడ్డెప్పనాయుడుకాలనీ, ఆర్యవైశ్య కల్యాణ మండపం, కమ్మగడ్డవీధి, ప్రశాంత్ నగర్, ఎస్బీఐ కాలనీ, రామారావుకాలనీ, నీరుగట్టువారిపల్లె తదితర ఏరియాల్లో భారీ ఎత్తున విగ్రహాలు ఏర్పాటు చేశారు. కాగా నెమలి, హనుమంత, ఎలుక వాహనాల్లో పయనిస్తున్నట్లు, అదేవిధంగా బాహుబలి, తదితర రూపాల్లో కొలువుదీరిన గణపతి విగ్రహాలు భక్తుల పూజలు అందుకుంటున్నాయి. కొన్నిచోట్ల ప్రసాదాల పంపిణీ, అన్నదానం తదితర కార్యక్రమాలు చేస్తున్నారు. పట్టణంలో సుమారు 200వందలకు పైగా విగ్రహాలు ఏర్పాటు కాగా, మూడోరోజు వందకు పైగా నిమజ్జనానికి వెళ్లాయి. నాలుగైదురోజుల్లో మరో 50 నిమజ్జనానికి తరలించనున్నారు. మరికొందరు 9, 11రోజుల్లో నిమజ్జనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.దీంతో పట్టణంలో 11రోజుల వరకు వినాయక చవితి పండుగ వాతావరణమే కనిపిస్తోంది.

ఆర్టీసీ కార్మికులకు ఉచితవైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న అర్టీసీ అధికారులు, కార్మికులు

మదనపల్లెటౌన్: ఆర్టీసీ కార్మికుల సౌకర్యార్థం స్థానిక టుడిపో ఆవరణలో ఉచిత డయాబెటీస్ నిర్ధారణ పరీక్షల ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ, అధికారులు, కార్మికులు, సిబ్బంది ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా టుడిపో మేనేజర్ పెద్దన్న శెట్టి మాట్లాడుతూ నిత్యం మానసిక, శారీరక ఒత్తిడితో కార్మికులు విధులు నిర్వహిస్తుంటారని, అటువంటి వారు తరుచూ ఆసుపత్రులకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోలేరన్నారు. ముందుస్తుగా పరీక్షలు చేయించుకుని వ్యాధిని గుర్తించడం ద్వారా అందుకు తగ్గ వైద్య సేవలు పొంది ఆరోగ్యం పాడుకుండా కాపోడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వన్‌డిపో మేనేజర్ రాజా గజలక్ష్మి, యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

వైద్యాధికారిగా చందనప్రియ



కురబలకోట: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిగా డాక్టర్ చందనప్రియ బాధ్యతలు సోమవారం చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న వైద్యాధికారి బదిలీపై కడపకు ఇటీవల వెళ్లారు. ఆయన స్థానంలో చందనప్రియను నియమిస్తూ జిల్లా వైద్యాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందిస్తామన్నారు. రోగాల నియంత్రణకు కృషి చేస్తామన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

వాల్మీకిపురం: పట్టణంలోని చౌడేశ్వరి దేవి వృద్ధాశ్రమంలో చింత పర్తికి చెందిన రెడ్డెప్ప, స్వరూప దంపతులు సోమవారం అన్నదానం చేశారు. తమ కవల పిల్లలు శాన్విక, షణ్ముఖల పుట్టిన రోజును వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి జరుపుకున్నారు. అనంతరం వృద్ధులకు మిఠాయిలు పంచిపెట్టి అన్నదానం చేశారు.

ఆర్టీసీ కార్గో సర్వీసు కేంద్రం తనిఖీ



కార్గో సర్వీసు కేంద్రంలో సిబ్బందికి సూచనలు ఇస్తున్నశేషయ్య

మదనపల్లెటౌన్: మదనపల్లె టుడిపో ఆవరణలో నూతనంగా ప్రారంభించిన కార్గో సర్వీసు కేంద్రాన్ని ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం శేషయ్య సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా కార్గోసర్వీసు ద్వారా (సరుకుల రవాణ) 24 గంటల్లో చేరవేస్తామని చెప్పారు. ఆర్టీసీలో పార్శిల్ బుక్ చేస్తే ఎటువంటి డ్యామేజ్ లేకుండా చేరవేయడం, అదనపు ఖర్చులు లేకుండా నామమాత్రపు చార్జీలతో సేవలు అందించనున్నట్లు చెప్పారు. అలాగే ఆర్టీసీలో బుక్‌చేసే వస్తువులకు నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీతో టైఆఫ్ పెట్టుకోవడం ద్వారా ప్రతి వస్తువుకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. వస్తువులు పార్శిల్ కేంద్రం నుంచి సంబంధిత ప్రాంతానికి చేరవేసే వరకు ఆ పార్శిల్ ఎక్కడ ఉందో తెలుసుకునేలా ట్రాకింగ్ సిస్టం, బార్‌కోడ్ వంటి సౌకర్యాలను ఆర్టీసీ కల్పిస్తున్నట్లు చెప్పారు. మదనపల్లె వన్, టుడిపోల ద్వారా రోజుకు రూ.లక్ష వ్యాపారం జరుగుతుందని అంచనా వేస్తున్నట్లు చె ప్పారు. ప్రజలు ఆర్టీసీ అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్గో సర్వీస్ జోనల్ సీఐ సురేష్‌బాబు, డీఎంలు రాజా గజలక్ష్మి, కె.పెద్దన్నశెట్టి, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

హోరాహోరీగా ఫుట్‌బాల్ లీగ్ మ్యాచ్ లు

మదనపల్లె రూరల్: మండలంలోని ఆరోగ్యవరంలో జరుగుతున్న అలెగ్జాండర్ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో సోమవారం హోరాహోరీగా లీగ్‌మ్యాచ్ లు జరిగాయి. గద్వాల్ జట్టుపై నాయుడుపేట విజయం సాధించగా మదనపల్లె జట్టుపై ఏలూరు జట్టు గెలిచింది. అదే విధంగా సాయంత్రం జరిగిన లీగ్‌మ్యాచ్ లో పరిగి జట్టుపై తమిళనాడులోని వేలూరు జట్టు విజయం సాధించగా కడప జట్టుపై ఆరోగ్యవరం జట్టు గెలిచింది.

సినిమా గైడ్

మదనపల్లె

ఏఎస్ఆర్	:	ఆనందో బ్రహ్మ
ఎంఎస్ఆర్	:	జెంటిల్‌మాన్ (హిందీ)
సిద్ధార్థ	:	అర్జున్ రెడ్డి
మినీసిద్ధార్థ	:	వీఐపీ-2
శ్రీకృష్ణ	:	వివేకం
సాయిచిత్ర	:	నేనే రాజు నేనే మంత్రి
రవి	:	జయ జానకి నాయక
సునిల్	:	ఫిదా

